జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 22 మార్చి 2025 | సంపుటి : 15 | సంచిక : 198 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఏపీలో ఆపరేషన్ గరుడ

- ఖంగుతిన్న మెడికల్‌షాప్ యజమానులు
- ఐజీ ఈగల్ టీమ్, విజిలెన్స్ ఎండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, లోకల్ పోలీస్, డ్రగ్స్ కంట్రోల్ టీమ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దాడులు
- విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు మెడికల్ షాప్‌లపై దాడులు
- మెడికల్ షాపుల్లో అక్రమ మత్తుపదార్థాలు ఉన్నాయా అనే దానిపై అధికారులు తనిఖీలు



**ప్రజాజ్యోతి అమరావతి**

ఏపీలో ఆపరేషన్ గరుడ కొనసాగుతోంది. ఆపరేషన్ గరుడ లో భాగంగా డీజీపీ ఆదేశాల మేరకు ఐజీ ఈగల్ టీమ్, విజిలెన్స్ ఎండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, లోకల్ పోలీస్, డ్రగ్స్ కంట్రోల్ టీమ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దాడులు జరుగుతున్నాయి. డ్రగ్స్ దుర్వినియోగంపై రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాప్స్, ఏజెన్సీస్‌పై అధికారులు దాడులు చేస్తున్నారు. - మిగతా3లో



## వచ్చే ఏడాది ఇదేరోజుకి నక్సల్స్‌ని ఏరేస్తాం

- అంతర్గత భద్రత పటిష్టతకు కట్టుదిట్టమైన చర్యలు
- 2026 మార్చి 21వ తేదీ నాటికి దేశంలో పూర్తిగా నక్సలిజాన్ని నిర్మూలిస్తాం
- బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వ హయాంలో నక్సల్స్ సమస్య నుంచి దేశానికి విముక్తి లభించనుంది
- దాదాపు నాలుగు దశాబ్దాలుగా దేశంలో అభివృద్ధి ముదుకు సాగలేదు.
- కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా

## ఎవరూ అపచారం చేయొద్దు



- ప్రాణదానం ట్రస్టుని నేనే ప్రారంభించా..
- అప్పుడే వెంకటేశ్వర స్వామి మహిమ ఏంటో అందరికీ తెలిసింది..
- ప్రతి ఏటా అన్నదానంకు విరాళం అందిస్తున్నా
- ఎన్టీఆర్ ప్రారంభించిన అన్నదానం ట్రస్టుకు ఇప్పటి వరకు రూ. 2,200 కోట్ల విరాళాలు అందాయి
- భక్తులకు అన్నప్రసాద వితరణ చెయ్యడం ద్వారా చాలా తృప్తి కలుగుతుంది

**ప్రజాజ్యోతి తిరుమల**

ముఖ్యమంత్రి చంద్రబాబు తన మనుమడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఉదయం ఆయన కుటుంబం తో కలిసి తిరుమల శ్రీవారి సేవలో పాల్గొన్నారు. తర్వాత వెంగమాంబ అన్నదాన వితరణ కేంద్రంలో కుటుంబసభ్యులతో కలిసి ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం సీఎం మీడియాతో మాట్లాడుతూ తన జీవితంలో వెంకటేశ్వర స్వామి పవిత్రతను తలుచుకుని ముందుకు వస్తానని.. తన మనువడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా కులదైవమైన స్వామి వారీ ఆశీస్సులు పొందడానికి వచ్చామన్నారు. ప్రతి ఏటా అన్నదానంకు - మిగతా3లో

## స్పీడందుకున్న విశాఖ మెట్రో పనులు




- మంత్రి నారాయణ కీలక ఆదేశాలు
- ఎయిర్ పోర్ట్ రోడ్ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయి
- రోడ్ల విస్తరణ చేయాల్సి ఉంది
- ఈ ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా ఎక్కువగా ఉంది
- గతంలో స్వార్థం కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించారు

**ప్రజాజ్యోతి విశాఖపట్నం**

భోగాపురం ఎయిర్ పోర్ట్ రోడ్ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయని మంత్రి నారాయణ అన్నారు. ఇందుకోసం రోడ్ల విస్తరణ చేయాల్సి ఉందని అన్నారు. ఈ ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా ఎక్కువగా ఉందని తెలిపారు. విశాఖ జిల్లా ఎమ్మెల్యేలతో శుక్రవారం మంత్రి నారాయణ సమావేశం నిర్వహించారు. నగర అభివృద్ధి, మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ, ఇతర ట్రాఫిక్ సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా - మిగతా3లో


## ప్రజలకు కూల్ న్యూస్

- ఆంధ్రప్రదేశ్‌లో పలు ప్రాంతాల్లో తేలకపాటి వర్షాలు కురుస్తాయని వెల్లడి
- కోస్తా తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు
- మూడు రోజుల అనంతరం రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి
- వర్షాలు పడిన తర్వాత ఎండల మరింత తీవ్రం అవుతాయనే ఓ విధమైన ఆందోళన



**ప్రజాజ్యోతి విశాఖపట్నం**

వేసవి కాలం ఇంకా ప్రారంభం కాలేదు. అప్పుడు ఎండలు దంచి కొడుతోన్నాయి. అలాంటి వేళ.. ఏపీ ప్రజలకు విశాఖపట్నంలోని తుఫాన్ హెచ్చరికల కేంద్రం కూల్ న్యూస్ చెప్పింది. ఆంధ్రప్రదేశ్‌లో పలు ప్రాంతాల్లో తేలకపాటి వర్షాలు కురుస్తాయని శుక్రవారం వెల్లడించింది. రేపు అంటే.. శనివారం ఈ వర్షాలు కురుస్తాయని వివరించింది. అయితే కోస్తా తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. మూడు రోజుల అనంతరం రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరగనున్నాయని పేర్కొంది. ఇప్పడే ఎండలు మండిపోతున్నాయి. వర్షాలు పడిన తర్వాత - మిగతా3లో



## హనీట్రాప్ వ్యవహారంపై అట్టుడికిన అసెంబ్లీ

- సీడీలు ప్రదర్శించిన బీజేపీ ఎమ్మెల్యేలు
- అసెంబ్లీలో హనీట్రాప్ వ్యవహారంపై రగడ
- ముఖ్యమంత్రి సిద్దరామయ్య పసంగిస్తున్న సమయంలో బీజేపీ ఎమ్మెల్యేలు సభలో ఆందోళన
- మంత్రులే తమపై హనీట్రాప్ జరిగిందని ఆరోపిస్తున్నారని నినాదాలు
- సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలకు శాలరీ డబుల్!

## 'చంద్రబాబు శకుని పాత్ర వేస్తే బాగుండేది'



- “2025 బడ్జెట్ సమావేశాలు 16 రోజుల పాటు జరిగాయి
- ప్రతిపక్షం లేని శాసన సభ సమావేశాలు చప్పగా సాగాయి
- ప్రతిపక్ష హెూదా ఇవ్వకపోవడంతో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు సభకు వెళ్లలేదు.
- సమావేశాలు కూటమి నేతలు ఒకరినొకరు పొగుడుకోవడానికే సరిపోయింది
- ఒక్క క్వింటా మిర్చిని ఈ ప్రభుత్వం కొనుగోలు చేయలేదు
- బెల్ట్ షాపులు ఊరూరా ఉన్నాయి.

## పోసానికి బెయిల్ మంజూరు



### సీఐడీ కేసులో పోసానికి బెయిల్ మంజూరు

**గుంటూరు**


ప్రముఖ నటుడు, రచయిత పోసాని కృష్ణమురళికి గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. సీఐడీ కేసులో పోసానికి బెయిల్ మంజూరు చేసింది. ఈ మేరకు పోసాని బెయిల్ పిటిషన్ శుక్రవారం మరోసారి విచారణ చేపట్టిన గుంటూరు కోర్టు.. బెయిల్ ను మంజూరు చేసింది. బుధవారం నాడు పోసాని బెయిల్ పిటిషన్ పై తీర్పును వాయిదా వేసిన కోర్టు.. ఈరోజు(శుక్రవారం) బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. - మిగతా3లో



## అసమానత్వం, వివక్షపై నిజం నిగ్గుతేలాలి

- కులగణనపై మళ్లీ రాహుల్ వ్యాఖ్యలు
- మహద్ సత్యాగ్రహంపైన, అడ్మినిస్ట్రేషన్, విద్య, బ్యూరోక్రసీ, వనరుల విషయంలో దళితులు జరుపుతున్న పోరాటంపైన చర్చించడం జరిగింది
- ఇది సమానత్వం, గౌరవానికి సంబంధించిన పోరాటమని, 98 ఏళ్ల క్రితం మొదలైన ఈ పోరాటం ఇప్పటికీ కొనసాగుతోంది

# హనీట్రాప్ వ్యవహారంపై అట్టుడికిన అసెంబ్లీ



**బెంగళూరు:** కర్ణాటక అసెంబ్లీలో హనీట్రాప్ వ్యవహారంపై రగడ కొనసాగుతోంది. ముఖ్యమంత్రి సిద్దరామయ్య పసంగిస్తున్న సమయంలో బీజేపీ ఎమ్మెల్యేలు సభలో ఆందోళన చేపట్టారు. అసెంబ్లీలో సీడీలను ప్రదర్శించారు. నేతల హనీట్రాప్ వెనుక ఉన్నది ఎవరో తేల్చాలని డిమాండ్ చేశారు. మంత్రులే తమపై హనీట్రాప్ జరిగిందని ఆరోపిస్తున్నారని నినాదాలు చేశారు. నిజనిజాలు ప్రజలకు తెలియని పట్టుబట్టారు. మంత్రులు రాజన్న , సతీష్ జర్కిహోలి తమపై హనీట్రాప్ కుట్ర జరిగిందని అసెంబ్లీలో గురువారం(మార్చి 20) ప్రస్తావించారు. ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు చేయాలని బీజేపీ డిమాండ్ చేసింది. మరోవైపు కాంట్రాక్ట్‌ల్లో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ సభలో బీజేపీ ఎమ్మెల్యేలు తమ ఆందోళనను కొనసాగించారు. బిల్లు ప్రతులను అసెంబ్లీలో చింపేశారు. దీంతో పరిస్థితిని అదుపు చేయడానికి స్పీకర్ మార్షల్స్‌ను రప్పించారు. విపక్షాల నిరసనల మధ్యే ఈ బిల్లును అసెంబ్లీ ఆమోదించింది. అయితే బీజేపీ ఎమ్మెల్యేల తీరుపై సీఎం సిద్దరామయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హనీట్రాప్ బాధితుల్లో అన్ని పార్టీల నేతలు ఉన్నారని, ఈ వ్యవహారంపై ఉన్నతస్థాయి కమిటీతో దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చినప్పటికి సభలో ఆందోళన చేయడం దారుణమన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు ముఖ్యమంత్రి.

**సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలకు శాలరీ డబుల్!**

హనీ ట్రాప్ అంశం ఓవైపు కర్ణాటక అసెంబ్లీని కుదిపేస్తున్న వేళ.. ఆ రాష్ట్ర అసెంబ్లీ ఈరోజు(శుక్రవారం) ఓ కీలక బిల్లుకు ఆమోదం తెలిపింది. సీఎం, ఎమ్మెల్యేల శాలరీని వంద శాతం హైక్ చేసే బిల్లుకు ఆమోద ముద్ర వేసింది. ఇందుకోసం రూ. 10 కోట్లు అదనపు భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడనుంది. తాజా శాలరీ హైక్ బిల్లు ఆమోదంతో సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేల జీతం భారీగా పెరగనుంది.
ప్రస్తుతం కర్ణాటక సీఎం జీతం రూ. 75 వేలు ఉండగా, అది ఇప్పుడు రూ. 1 లక్షా యాభై వేలకు చేరనుంది. ఇక మంత్రుల జీతం 108 శాతం హైక్ తో రూ. 60 వేల నుంచి లక్షా పాతికవేలకు చేరింది.ఇక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల జీతం రూ. 40 వేల నుంచి రూ. 80 వేలకు చేరనుంది.ఇక వీరందరికీ వచ్చే పెన్షన్ కూడా పెరగనుంది. రూ. 50 వేల నుంచి రూ. 75 వేలకు వీరికి పెన్షన్ లభించనుంది. దీనిపై కర్ణాటక హెూంమంత్రి జీ పరమేశ్వరన్ మాట్లాడుతూ.. శాలరీ వంద శాతం హైక్ చేయడాన్ని సమర్థించారు. సామాన్యుడు ఎలా ఇబ్బందులు పడతాడో చట్ట సభల్లో ఉన్న తాము కూడా అలానే ఇబ్బందులు పడతామనే విషయం గ్రహించాలన్నారు. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీసుకున్న చొరవ అభినందనీయమన్నారు పరమేశ్వరన్.

**18 మంది బీజేపీ ఎమ్మెల్యేలు సస్పెండ్.. ఎత్తుకొని బయటకు తరలించిన మార్షల్స్**

కర్ణాటక అసెంబ్లీలో రచ్చ జరిగింది. ఈ నేపథ్యంలో సభకు అంతరాయం కలిగించిన 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలను ఆరు నెలల పాటు సస్పెండ్ చేశారు. వారు సభ నుంచి వెళ్లకపోవడంతో మార్షల్స్‌తో బలవంతంగా బయటకు పంపించారు. శుక్రవారం కర్ణాటక అసెంబ్లీని రెండు అంశాలు కుదిపేశాయి. కాంట్రాక్టు పనుల్లో ముస్లింలతో పాటు మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును సభలో ప్రవేశపెట్టారు. బీజేపీ ఎమ్మెల్యేలు వ్యతిరేకించడంతో సభలో గందరగోళం చెలరేగింది. కాగా, తనపై హనీ ట్రాప్ జరిగిందని సహకార శాఖ మంత్రి కెఎన్ రాజన్న అసెంబ్లీలో ఆరోపించారు. కేంద్ర ప్రముఖులతో సహా 48 మంది వరకు రాజకీయ నేతలు హనీ ట్రాప్ బాధితులుగా ఉన్నారని అన్నారు. అయితే బ్లాక్‌మెయిల్, బలవంతపు వసూళ్లు జరుగుతున్నాయని బీజేపీ ఎమ్మెల్యేలు ప్రతిగా ఆరోపించారు. ఆధారాలు సూచించే సీడీలను చూపుతూ వెల్‌లోకి దూసుకెళ్లారు. వీటిపై దర్యాప్తు జరుపాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఈ గందరగోళం మధ్యే ఆర్థిక బిల్లును అసెంబ్లీలో ఆమోదించారు. అయితే నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును ఆమోదించినట్లుగా బీజేపీ ఎమ్మెల్యేలు పొరపాటుపడ్డారు. వెల్ వద్ద నిరసన చేస్తున్న వారు ఆ బిల్లు ప్రతులను చించివేశారు. స్పీకర్ యూటీ ఖాదర్ కుర్చీపైకి కాగితాలు విసిరేయడంతో సభలో గందరగోళం తలెత్తింది. కాగా, సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగించడంతో 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలను ఆరు నెలల పాటు అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారు. న్యాయ శాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ ప్రవేశపెట్టిన ఈ బిల్లును సభ ఆమోదించింది. అయితే సస్పెండైన 18 మంది బీజేపీ సభ్యులు సభ నుంచి వెళ్లేందుకు నిరాకరించారు. ఈ నేపథ్యంలో మార్షల్స్ సహాయంతో వారిని బలవతంగా ఎత్తుకొని బయటకు తరలించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# వచ్చే ఏడాది ఇదేరోజుకి నక్సల్స్‌ని ఏరేస్తాం



**న్యూఢిల్లీ:** అంతర్గత భద్రత పటిష్టతకు బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని, 2026 మార్చి 21వ తేదీ నాటికి దేశంలో పూర్తిగా నక్సలిజాన్ని నిర్మూలిస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా అన్నారు. జమ్మూకశ్మీర్‌లో తీవ్రవాదం, దేశంలో నక్సలిజంతో ఎదురవుతున్న సవాళ్లు, మాదకద్రవ్యాల బెడద, ఈశాన్య ప్రాంతంలోని సమస్యలపై కేంద్రం తీసుకుంటున్న చర్యలపై రాజ్యసభలో శుక్రవారంనాడు జరిగిన చర్చకు అమిత్‌షా సమాధానమిచ్చారు. బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వ హయాంలో నక్సల్స్ సమస్య నుంచి దేశానికి విముక్తి లభించనుందని చెప్పారు. 2026 మార్చి 21వ తేదీ నాటికి దేశాన్ని నక్సల్స్ బెడద నుంచి విముక్తి కల్పించడాన్ని తాము ఒక బాధ్యతగా తీసుకున్నామని చెప్పారు. నక్సలిజం ఒక రాజకీయ సమస్య మాత్రమేనని భావించే వారిని చూస్తే తనకు జాలి కలుగుతుందన్నారు.
"2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు గత ప్రభుత్వం నుంచి సంక్రమించిన అనేక సమస్యలు దేశాభివృద్ధికి అవరోధాలుగా నిలిచాయి. దాదాపు నాలుగు దశాబ్దాలుగా దేశంలో అభివృద్ధి ముదుకు సాగలేదు. వీటిలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం, లెఫ్టిస్ట్ ఇన్‌సర్జెన్సీ, ఈశాన్య ప్రాంతంలో చొరబాట్లు వంటివి ఉన్నాయి. ఈ మూడు అంశాలతో 92,000 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మోదీ అధికారంలోకి వచ్చాక ఈ మూడింటి బెడద నిర్మూలించేందుకు చర్యలు చేపట్టింది" అని అమిత్‌షా అన్నారు. సరిహద్దులతో పాటు దేశ అంతర్గత భద్రతను పరిరక్షించేందుకు వేలాది మంది రాష్ట్ర పోలీసులు, కేంద్ర పారామిలటరీ జవాన్లు ఆత్మబలిదానాలు చేశారని, వారి సేవలు మరువలేనివని చెప్పారు.

**370 అధికరణ రద్దు తర్వాత..**

జమ్మూకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను కేంద్రం రద్దు చేసిన తర్వాత ఉగ్రవాదంతో యువకుల ప్రమేయం దాదాపు కనుమరుగైందని చెప్పారు. పదేళ్ల క్రితం టెర్రరిస్టులు మరణిస్తే వారిని కీర్తిస్తూ అంత్యక్రియల ఊరేగింపులు జరిగేవని, ఇప్పుడు టెర్రరిస్టులు హతమైతే వారిని అక్కడికక్కడే పూడ్చిపెడుతున్నారని వివరించారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలు అనుభవిస్తూ వచ్చిన టెర్రరిస్టుల బంధువులను ఉద్యోగాల నుంచి తొలగించి గట్టి సందేశం ఇచ్చామని చెప్పారు. ఇప్పుడు కశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని, థియేటర్లు తెరిచి ఉంటున్నాయని, పెట్టుబడులు, స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య పెరిగిందని చెప్పారు. ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతానికి పైగా తగ్గాయని అమిత్‌షా చెప్పారు. జి-20 సదస్సు, ముహర్రం ఊరేగింపు జరిగినట్టు వివరించారు. 2019 నుంచి 2024 వరకూ జమ్మూకశ్మీర్‌లో 40,000 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయని, 1.51 లక్షల మందికి స్వయం ఉపాధి కల్పించామని, ప్రోత్సాహకరమైన పారిశ్రామిక విధానంతో రూ.12,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయని, రూ.1.1 లక్షల కోట్లు విలువచేసే ఎంఓయూలపై సంతాకలు జరిగాయని అమిత్‌షా వివరించారు.

# అసమానత్వం, వివక్షపై నిజం నిగ్గుతేలాలి



**న్యూఢిల్లీ:** కులగణన డిమాండ్‌ను లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి లేవనెత్తారు. అసమానత్వం, విపక్షపై నిజం నిగ్గుతేలాలంటే కులగణన కీలకమైన ముందడుగు అవుతుందని చెప్పారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మాజీ ఛైర్మన్, విద్యావేత్త సుఖ్‌దేవ్ థోరట్‌తో తాను ముఖాముఖీ జరిపిన ఒక వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పోస్ట్ చేశారు. "ప్రముఖ విద్యావేత్త, ఆర్థికవేత్త, దళిత అంశాలపై నిపుణుడు, తెలంగాణలో కులగణనపై అధ్యయన కమిటీ సభ్యుడు ప్రొఫెసర్ థోరట్‌తో సమగ్రమైన చర్చ జరిపాను. మహద్ సత్యాగహాపైన, అడ్మినిస్ట్రేషన్, విద్య, బ్యూరోక్రసీ, వనరుల విషయంలో దళితులు జరుపుతున్న పోరాటంపైన చర్చించడం జరిగింది" అని రాహుల్ తెలిపారు. ఇది సమానత్వం, గౌరవానికి సంబంధించిన పోరాటమని, 98 ఏళ్ల క్రితం మొదలైన ఈ పోరాటం ఇప్పటికీ కొనసాగుతోందని అన్నారు. అసమానత్వం, వివక్షపై నిజానిజాలు బయటపడాలంటే కులగణన అనేది కీలకమైన అడుగు అవుతుందని, దీనిని వ్యతిరేకిస్తున్నా వారు మాత్రం నిజాలు బయటపడరాదని కోరుకుంటున్నారని అన్నారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ కల ఇప్పటికీ అసంపూర్తిగానే మిలిగిపోయిందని, ఇది గతానికి చెందిన పోరాటం మాత్రమే కాదని, ఇప్పటికీ పోరాటం సాగుతోందని, పూర్తి శక్తియుక్తులతో అంతా కలిసి పోరాడాలని రాహుల్ అన్నారు.

**రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ మండిపాటు**

రాహుల్ వ్యాఖ్యలను బీజేపీ తప్పికొట్టింది. రాహుల్ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ ఆశ్రితపక్షపాతం, ఫ్యూడల్ మనస్తత్వాన్ని చాటుతోందని ఆ పార్టీ నేత సీఆర్ కేశవన్ అన్నారు. ప్రజాజీవితంలో కఠోర శ్రమతో ఎంతో పేరు తెచ్చుకున్న ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ నేతలను నిరంతరం అవమానపరచే చరిత్ర కాంగ్రెస్‌దని విమర్శించారు.

## 'ఇదేమీ చెత్త బుట్ట కాదు.. మాకెందుకు ఆ జడ్జి?'



**న్యూఢిల్లీ:** భారీ అవినీతి ఆరోపణలతో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేస్తూ సుప్రీం కోర్టు కొలిజీయం తీసుకున్న నిర్ణయంపై సదరు హైకోర్టు బార్ అసోసియేషన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఒక హైకోర్టులో అవినీతిని చేసిన జడ్జిని తమకెందుకు బదిలీ చేస్తున్నారంటూ ప్రశ్నించింది. అలహాబాద్ హైకోర్టుకు యశ్వంత్ వర్మను బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలిజీయం తీసుకున్న నిర్ణయంపై ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కు లేఖ రాసింది అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్. 'సుప్రీంకోర్టు కొలిజీయం తీసుకున్న నిర్ణయం చాలా సీరియస్ అంశం. అలహాబాద్ హైకోర్టు ఏమైనా చెత్త బుట్టా.. ప్రస్తుతం యశ్వంత్ వర్మ అంశం చాలా తీవ్రమైనది. ప్రస్తుత పరిస్థితిపై విచారణ జరగాలి. అసలే అలహాబాద్ హైకోర్టుకు జడ్జిలు తక్కువగా ఉన్నారు. చాలా ఏళ్ల నుంచి అలహాలబాద్ హైకోర్టులో జడ్జిల కొరత తీవ్రంగా ఉంది. ఆ తరుణంలో అవినీతి మరకలు అంటుకున్న యశ్వంత్ సిన్హా మాకెందుకు? అంటూ సీజేఐకి రాసిన లేఖలో పేర్కొంది.

**రూ. 15 కోట్లు పైమాటే..?**

అయితే అగ్ని ప్రమాదంతో బయటపడిన జస్టిస్ యశ్వంత్ వర్మ కరెన్సీ కట్ల వ్యవహారం ఇప్పుడు దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఆ నోట్ల కట్టలు విలువ ఎంత ఉంటుందని ఇప్పటివరకూ అధికారంగా ప్రకటించకపోయినా, వాటి విలువ రూ. 15 కోట్లకు పైగా ఉంటుందని తెలుస్తోంది. నిజంగా ఒకవేళ ఆ నోట్ల కట్టల విలువ భారీ స్థాయిలో ఉంటే జడ్జి యశ్వంత్ వర్మ చిక్కుల్లో పడినట్లే. ఈ అంశంపై సీజఫై సంజీవ్ ఖన్నా తీవ్రంగా దృష్టి సారించినట్లు సమాచారం. మార్చి 14వ తేదీన జస్టిస్ వర్మ ఇంట్లో లేని సమయంలో అగ్ని ప్రమాదం సంభవించింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో మంటలను ఆర్పడానికి వచ్చిన అగ్ని మాపక సిబ్బంది నోట్ల కట్టలు కనిపించాయి. ఈ సమాచారాన్ని పోలీసులకు తెలపడంతో సీజ్ చేసి ఉన్నతాధికారులకు అందించారు. ఈ వ్యహహారం కాస్తా ఇప్పుడు సుప్రీంకోర్టుకు చేరింది. గతంలో అలహాబాద్ హైకోర్టు జడ్జిగా పని చేసిన అనుభవం ఉన్న యశ్వంత్ వర్మ.. బదిలీపై ఢిల్లీ హైకోర్టుకు వచ్చారు. తాజాగా నోట్ల కట్టల వ్యవహారం బయటపడటంతో వర్మ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటివరకూ యశ్వంత్ వర్మ స్పందించకపోవడంతో ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణలకు మరింత బలం చేకూర్చున్నట్లే అవుతుందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

## త్రిపురలో భాషా వివాదం.. రోమన్ స్క్రిప్ట్ కోసం విద్యార్థులు డిమాండ్




**అగర్తలా:** ఈశాన్య రాష్ట్రమైన త్రిపురలో భాషా వివాదం చెలరేగింది. ఆ రాష్ట్ర అధికార భాషల్లో ఒకటైన కోక్‌బోరోక్‌కు రోమన్ లిపిని ఆమోదించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. శుక్రవారం అసెంబ్లీ ప్రారంభమైన తొలి రోజున రాజధాని అగర్తలాలో ట్విప్రా స్టూడెంట్స్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో భారీగా నిరసన చేపట్టారు. అసెంబ్లీ, హైకోర్టు, విమానాశ్రానికి వెళ్లే ముఖ్య రహదారులను బ్లాక్ చేశారు. దశాబ్దాల నాటి తమ డిమాండ్‌ను నెరవేర్చాలని గిరిజన విద్యార్థుల సంస్థ టీఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. కాగా, వందలాది మంది టీఎస్ఎఫ్, యూత్ టిప్రా ఫెడరేషన్ (వైటీఎఫ్) కార్యకర్తలు రహదారుల్లోని కీలక కూడళ్ల వద్ద గుమిగూడారు. కోక్‌బోరోక్‌కు రోమన్ స్క్రిప్ట్‌ను అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ మేరకు ప్లకార్డులు ప్రదర్శించారు. మరోవైపు అధికారిక రికార్డులు, విద్యలో ప్రస్తుతం వినియోగిస్తున్న బెంగాలీ లిపి స్థానంలో రోమన్ లిపిని అమలు చేయాలని గిరిజన విద్యార్థి సంఘం నేత డిమాండ్ చేశారు. స్థానికంగా పెద్దదైన గిరిజన వర్గానికి చెందిన ఈ లిపి ప్రాధాన్యతను గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కాగా, విద్యార్థుల నిరసన వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో అసెంబ్లీకి వెళ్లేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు నిరసన విరమించాలని పోలీసులు, భద్రతా సిబ్బంది సూచించారు. లేకపోతే చట్టపరంగా చర్యలు చేపడతామని హెచ్చరించారు. అయితే తమ డిమాండ్ కోసం నిరసనను ఉధృతం చేస్తామని గిరిజన విద్యార్థి సంఘాలు స్పష్టం చేశాయి.

## ఆ తీర్పు ముమ్మాటికీ తప్పే! సుప్రీం కోర్టుకు కేంద్ర మంత్రి విజ్ఞప్తి



**న్యూఢిల్లీ:** అలహాబాద్ హైకోర్టు జడ్జి రామ్ మనోహర్ మిశ్రా ఇచ్చిన తీర్పు ఇప్పుడు దేశవ్యాప్త చర్చకు దారి తీసింది. మహిళలను అభ్యంతకరంగా తాకడం లైంగిక దాడి కిందని రాదంటూ ఓ మైనర్ బాలిక కేసులో ఆయన తీర్పు ఇవ్వడం తెలిసిందే. అయితే తీర్పు సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా ఉన్నాయని అంటున్నారు కేంద్ర మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి అన్నపూర్ణ దేవి. అలహాబాద్ హైకోర్టు తీర్పు సమ్మతం కాదన్న మంత్రి అన్నపూర్ణ.. దానిని పరిశీలించాలని సుప్రీం కోర్టును కోరారు. అలాంటి తీర్పులతో సమాజంలోకి తప్పుడు సందేశం వెళ్లే అవకాశం ఉందని ఆమె వ్యాఖ్యానించారు.

**అసలేం జరిగిందంటే..?**

2021 నవంబరులో.. ఉత్తరప్రదేశ్‌లోని కసగంజ్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ, తన మైనర్ కుమార్తెతో కలిసి బంధువుల ఇంటి నుంచి తిరిగివస్తోంది. అదే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు లిఫ్ట్ పేరిట ఆ బాలికను తమతో బైక్‌లపై తీసుకొచ్చారు. మార్గమధ్యంలో ఆ యువకులు అమ్మాయిపై అత్యాచారానికి యత్నించారు. ఆమెను అసభ్యంగా తాకుతూ వేధింపులకు గురిచేశారు. బాలిక అరుపులు విని అటుగా వెళున్నవారు రావడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. విషయం తెలుసుకున్న బాధితురాలి కుటుంబసభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో నిందితులపై కేసు నమోదు చేశారు. అనంతరం ఈ కేసు అలహాబాద్ హైకోర్టుకు చేరింది. ఇటీవల దీనిపై విచారణ జరిపిన జస్టిస్ రామ్ మనోహర్ నారాయణ్ మిశ్రా సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళ ఛాతీని తాకినంత మాత్రాన.. పైజామా తాడు తెంపినంత మాత్రాన అత్యాచార యత్నం కిందకు రాదంటూ పేర్కొన్నారు. తద్వారా నిందితులు చేసిన నేరాలు పోక్సో చట్టంలోని సెక్షన్ 18, సెక్షన్ 376 కిందకు రావని చెబుతూనే.. అదే చట్టంలోని సెక్షన్ 9/10 (తీవ్రమైన లైంగిక వేధింపులు), సెక్షన్ 354-బి (మహిళల గౌరవాన్ని దెబ్బతీసే ఉద్దేశంతో దాడి) కింద కేసులు నమోదు చేసి విచారించాలని ఆదేశించారాయన.

# ఎవరూ అపచారం చేయొద్దు..

-మొదటిపేజీ తరువాయి

విరాళం అందిస్తున్నామని, ఎన్టీఆర్ ప్రారంభించిన అన్నదానం ట్రస్ట్‌కు ఇప్పటి వరకు రూ. 2,200 కోట్ల విరాళాలు అందాయని సీఎం చంద్రబాబు తెలిపారు.

**ప్రాణదానం ట్రస్టుని నేనే ప్రారంభించా..**

భక్తులకు అన్నప్రసాద వితరణ చెయ్యడం ద్వారా చాలా తృప్తి కలుగుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రాణదానం ట్రస్ట్‌ను తానే ప్రారంభించానని, తిరుపతిలోని అన్ని అస్పత్రుల ద్వారా రాయలసీమలో వుండే అందరికీ వైద్యం అందించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రపంచంలో వున్న వైద్యులు తిరుపతిలోని ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందించి.. స్వామి వారిని దర్శించుకోవాలని అన్నారు. తిరుమల ఉన్న ప్రాంతం ఏడుకొండలు.. గతంలో కొందరు ఐదు కొండలు అంటే.. తాను పోరాటం చేసి.. కాలినడకన తిరుమలకు వచ్చి మొక్కలు చెల్లించానన్నారు. ప్రజాహితం కోసం పని చేస్తే తనపై 27 క్లైమోర్ మైన్లతో దాడి చేశారని, శ్రీవారి ఆశీస్సులతో బయటపడ్డానని చెప్పారు. ఆ ప్రమాదం చూసిన తరువాత వెంకటేశ్వర స్వామి మహిమ ఏంటో అందరికీ తెలిసిందన్నారు.

**ఎవరూ అపచారం చేయొద్దు..**

తిరుమల్లో ఎవరు అపచారం చెయ్యొద్దని సీఎం చంద్రబాబు సూచించారు. తిరుమల నుంచి ప్రక్షాళన ప్రారంభిస్తానని చెప్పి.. ఇక్కడ నుంచే ప్రక్షాళన ప్రారంభించానన్నారు. అలిపిరి వద్ద గత ప్రభుత్వంలో ముంతాజ్,ఎమర్,దేవాలోక్ హెూటల్స్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని, వాటి అనుమతులను రద్దు చేస్తున్నామని తెలిపారు. ఏడుకొండలకు అనుకోని ఎలాంటి నిర్మాణాలకు అనుమతి ఇవ్వమని స్పష్టం చేశారు. టీటీడీ బోర్డు,అధికారులు అందరూ కలిసి తిరుమల పవిత్రను కాపాడాలన్నారు. దేశ వ్యాప్తంగా వున్న శ్రీవారి ఆస్తులను కాపాడుతామని, తిరుమల్లో అన్యమతస్థులు పని చెయ్యకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దేశంలో వున్న అన్ని రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు నిర్మిస్తామని చెప్పారు. విదేశాల్లో కూడా శ్రీవారి ఆలయాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

**ఆలయాల నిర్మాణానికి ప్రత్యేక ట్రస్టు..**

అమరావతిలో శ్రీవారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించామని, కల్యాణం నిర్వహణతో అమరావతి పనులను ప్రారంభించామని సీఎం చంద్రబాబు తెలిపారు.



రాష్ట్రంలో ఆలయాల నిర్మాణానికి ప్రత్యేక ట్రస్టు ప్రారంభిస్తున్నామని, ఈ ట్రస్టుకు వచ్చిన విరాళాలతో పాటు శ్రీవాణి ట్రస్టుకు వచ్చిన విరాళాలతో ఆలయాలను నిర్మిస్తామన్నారు. శ్రీవారి సేవను మరింత విస్తరిస్తామని, వెంకటేశ్వర స్వామి ఆలయాల నిధి పేరుతో నూతన ట్రస్టుని ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

తిరుమల వెంకన్నను దర్శించుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

తిరుమల

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు తన సతీమణి శ్రీమతి భువనేశ్వరి, కుమారుడు మరియు ఏపీ హెచ్ఆర్డీ మంత్రి లోకేష్, కోడలు శ్రీమతి బ్రహ్మిణి, మనవడు చి.దేవాన్ష్ తో కలిసి శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా వైకుంఠం క్యూకాంప్లెక్స్ ద్వారా ముఖ్యమంత్రివర్యులు ఆలయంలోకి ప్రవేశించారు. మహద్వారం వద్దకు చేరుకోగానే టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, అర్చకులు కలిసి ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. ధ్వజస్తంభం వద్ద నమస్కరించిన అనంతరం ఆలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ వకుళమాతను, ఆలయ ప్రదక్షణగా వచ్చి విమాన వేంకటేశ్వరస్వామి, సబేరా, భాష్యకార్ల సన్నిధి, యోగనరసింహస్వామివారిని దర్శించుకుని హుండిలో కానుకలు సమర్పించారు. శ్రీవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రివర్యులకు స్వామివారి శేష వస్త్రాన్ని అందించారు. తరువాత రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులకు శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటం, విశ్వావసు నామ సంవత్సర పంచాంగం, డైరీ, క్యాలెండర్, అగరబత్తులు, పంచగవ్య ఉత్పత్తులను చైర్మన్, ఈవోలు అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శ్రీమతి సుచిత్ర ఎల్లా, శ్రీమతి పనబాక లక్ష్మీ, ఎం.శాంతా రామ్, నన్నూరి.నర్సిరెడ్డి, జీ. భాను ప్రకాష్ రెడ్డి, ఎస్ .నరేష్ కుమార్, పి.రామమూర్తి, సౌరభ్ హెచ్.బోరా, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# స్పీడందుకున్న విశాఖ మెట్రో పనులు..

-మొదటిపేజీ తరువాయి

మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. ఇవాళ వీఎంఆర్డీఏ పరిధి మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష చేశామని అన్నారు. గతంలో స్వార్థం కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించారని చెప్పారు. ఫైనల్ చేసిన మాస్టర్ ప్లాన్‌ను ఆన్‌లైన్‌లో ఉంచుతామని మంత్రి నారాయణ అన్నారు.

ప్రజల నుంచి అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ నాలుగు నెలల్లో ఫైనల్ చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. మాస్టర్ ప్లాన్ అంటే రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని చేయాలని చెప్పారు. కొన్ని చోట్ల రోడ్ల పరిధిని పెంచడంపై అధికారులతో చర్చించినట్లు చెప్పారు. మెట్రో రైల్ కూడా మాస్టర్ ప్లాన్‌లో భాగమేనని తెలిపారు. 8 క్రాస్ రోడ్ల దగ్గర ఫ్లై ఓవర్లు ఉన్నాయని చెప్పారు. ఇక్కడ డబుల్ డెక్కర్ రోడ్లు ప్లాన్ చేసేలా ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలను చెప్పారని అన్నారు. టీడీఆర్ బాండ్ల విషయం అందరికీ తెలుసునని చెప్పారు. టీడీఆర్ బాండ్లపై అన్ని మున్సిపాలిటీల్లో స్పెషల్ డ్రైవ్ జరుగుతోందని తెలిపారు. త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

**టౌన్ ప్లానింగ్‌పై చర్చ..**

టౌన్ ప్లానింగ్‌లో తీసుకువచ్చిన సంస్కరణల అమలు, మరిన్ని మార్పులపై మంత్రి నారాయణ చర్చించారు. భవన నిర్మాణాలకు అనుమతులను మరింత సులభతరం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సమావేశానికి మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యులత, క్రెడాయ్, నరెడ్కో, ఎల్టీపీ అసోసియేషన్‌ల ప్రతినిధులు హాజరయ్యారు. భవన




నిర్మాణాలకు సెట్ బ్యాక్ నిబంధనలు సరళతరం చేసేలా చర్చించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఇటీవల తీసుకువచ్చిన సంస్కరణలను పగడ్బందీగా అమలు చేయడంపై మంత్రి నారాయణ పలు సూచనలు జారీ చేశారు.

**కీలక నిర్ణయాలు తీసుకున్నాం: కొణతాల రామకృష్ణ**

వైజాగ్ అభివృద్ధిపై ఇవాళ జరిగిన సమీక్షలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ తెలిపారు. గతంలో ఇష్టానుసారంగా మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేశారని అన్నారు. ప్రజల అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ మళ్లీ రూపొందించే ఆలోచన చేశామని చెప్పారు. నాలుగు నెలల్లో మాస్టర్ ప్లాన్ పక్కగా ఉండేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. 22ఏ భూములు, తాగు నీటి సమస్యలు, బీచ్ క్యారీడర్, ఇలా కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. చాలా కాలంగా అనకాపల్లి, గాజువాక భూ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వీటి పరిష్కారానికి మంత్రి నారాయణ ఆమోదం తెలిపారని కొణతాల రామకృష్ణ అన్నారు.

**పల్లా శ్రీనివాసరావు ఏమన్నారంటే..**

భోగాపురం ఎయిర్ పోర్ట్ మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష చేయడం మంచిదేనని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. కొన్ని రోడ్లకు పక్కన చిన్న చిన్న స్థలాలు ఉన్నవారు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. వీటికి సంబంధించి ఇబ్బందులు లేకుండా చూడమని మంత్రి నారాయణను కోరామని అన్నారు. అధికారులు మారడం వల్ల అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష విస్తృతంగా చేయాలని చెప్పామని పల్లా శ్రీనివాసరావు అన్నారు.

**వైజాగ్ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి: ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు**

విజన్ 2047పై ఫోకస్ పెట్టినట్లుగానే వైజాగ్ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెలిపారు. రాష్ట్రంలో మున్సిపల్ శాఖ చాలా కీలకమని అన్నారు. వైజాగ్ మాస్టర్ ప్లాన్‌లో కొన్ని లొసుగులు ఉన్నాయని చెప్పారు. ఇవన్నీ సెట్ రైట్ చేయాలని కోరామన్నారు. వీఎంఆర్డీఏ నుంచి కార్పొరేట్ ఆస్పత్రికి భూములు ఇచ్చి పదిశాతం వరకు ఉచిత వైద్యం చేయాలని చెప్పామని.. అది జరగడం లేదని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.

# ప్రజలకు కూల్ న్యూస్

-మొదటిపేజీ తరువాయి

ఎండల మరింత తీవ్రం అవుతాయనే ఓ విధమైన ఆందోళన ఏపీ ప్రజల్లో వ్యక్తమవుతోంది.

మరోవైపు ఒడిశా మధ్య ప్రాంతాల నుంచి దక్షిణ విదర్భ వరకు దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఏర్పడిన ద్రోణి బలహీన పడింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల్లో వాతావరణం మారనుంది. ఉత్తర కోస్తాలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది.ఇక దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. అలాగే రాయలసీమలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముందని తుఫాన్ హెచ్చరికల కేంద్రం వెల్లడించింది. ఇంకోవైపు తెలంగాణలో సైతం వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. మార్చి 21 నుంచి 23వ తేదీ వరకు మూడు



రోజుల పాటు హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాని సూచించింది. ఇక వర్షాల కారణంగా.. వేడి తీవ్రతే కాదు.. వడగాలులు సైతం తగ్గుతాయి. దీంతో రెండు రోజుల పాటు ప్రజలకు వడగాలుల నుంచి ఉపశమనం పొందనున్నారు.

## పోసానికి బెయిల్ మంజూరు

-మొదటిపేజీ తరువాయి

ప్రముఖ రచయిత,నటుడు పోసాని కృష్ణ మురళి బెయిల్ పిటిషన్‌పై గుంటూరు కోర్టులో బుధవారం వాదనలు జరిగాయి. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును ఈనెల 21కి వాయిదా వేసిన సంగతి తెలిసిందే. గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పోసాని తనకు బెయిల్ ఇవ్వాలంటూ ఆయన తరపు న్యాయవాదులు గుంటూరు సీఐడీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పోసాని బెయిల్ పిటిషన్‌పై రెండ్రోజుల క్రితం విచారణ జరగగా .. న్యాయస్థానం ఇవ్వాల్టికి వాయిదా వేసింది. కోర్టు ఉత్తర్వుల మేరకు.. గుంటూరు జిల్లా జైలులో ఉన్న ఆయన్ను మంగళవారం కస్టడీలోకి తీసుకున్న సీఐడీ పోలీసులు జీజీహెచ్‌లో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం సీఐడీ కార్యాలయంలో ఉ.11 గంటల నుంచి మ.2 గంటల వరకు విచారించారు. ఆ తర్వాత గుంటూరు జిల్లా కోర్టు ఆవరణలోని స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ ఫర్ ప్రొహిబిషన్/ఎక్సైజ్ కోర్డులో హాజరుపరిచారు. అక్కడ్నుంచి పోసానిని తిరిగి గుంటూరు జిల్లా జైలుకి తరలియిచారు. ఈ కేసులో బుధవారం కోర్టులో విచారణ జరిగింది. శుక్రవారం తిరిగి విచారించిన కోర్టు.. పోసానికి బెయిల్ మంజూరు చేసింది.

**ఫిబ్రవరి 26వ తేదీ అరెస్టు.. ఆపై వేధింపులు**

కాగా, ఫిబ్రవరి 26వ తేదీని పోసానిని హైదరాబాద్ లో అరెస్ట్ చేశారు. అనంతరం కూటమి సర్కార్ ఆదేశాలతో రోజుకో కేసు పెట్టి పోసానిని వేధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కేసులు నమోదు చేస్తూ తమ అహంకార పూరిత వైఖరిని ప్రదర్శిస్తోంది కూటమి ప్రభుత్వం. పోసానికి ఆరోగ్యం బాగోలేకపోయినా వరుస కేసులు పెట్టి మానవత్వం లేకుండా వ్యవహరిస్తోంది. ఇప్పటివరకూ 19 కేసులు పెట్టింది కూటమి ప్రభుత్వం.

## 'చంద్రబాబు శకుని పాత్ర వేస్తే బాగుండేది'

**గుంటూరు :** విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ఏపీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆ సాంస్కృతి కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు శకుని పాత్ర వేస్తే బాగుండేదని, ఆయన ఆ పాత్రకు బ్రహ్మాండంగా సరిపోతారని మాజీ మంత్రి అంబటి రాంబాబు సెటైర్లు వేశారు. ఏపీ బడ్జెట్ సమావేశాలపై అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడారు. "2025 బడ్జెట్ సమావేశాలు 16 రోజుల పాటు జరిగాయి. ప్రతిపక్షం లేని శాసన సభ సమావేశాలు చప్పగా సాగాయి. ప్రతిపక్ష హెూదా ఇవ్వకపోడంతో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు సభకు వెళ్ళలేదు. వైఎస్సార్‌సీపీ సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక భయంతో ప్రతిపక్ష హెూదా ఇవ్వలేదు. సమావేశాలు కూటమి నేతలు ఒకరినొకరు పొగుడుకోవడానికే సరిపోయింది. శాసన మండలిలో ప్రతిపక్షం ప్రశ్నలు సంధించింది. ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను మండలిలో మా సభ్యులు ఎండగట్టారు. ఒక్క క్వింటా మిర్చిని ఈ ప్రభుత్వం కొనుగోలు చేయలేదు. బెల్ట్ షాపులు ఊరూరా ఉన్నాయి. చంద్రబాబు ప్రభుత్వం ఎంతో దౌర్భాగ్యపు స్థితిలో పని చేస్తుందో స్వంత పార్టీ సభ్యులే శాసన సభలో చెప్పారు. ప్రతిపక్ష సభ్యులు దొంగచాటుగా సంతకం చేయాల్సిన అవసరం ఏముంది. ప్రతిపక్షం హెూదా ఇవ్వండి. స్పీకర్ అయన్నపాత్రుడు వైఎస్ జగన్ గురించి ఏవిధంగా మాట్లాడారో అందరూ చూశారు. అచ్చెన్నాయుడు ఏటువంటి వ్యాఖ్యలు చేశారో అందరికి తెలుసు. ప్రజా సమస్యలపై పోరాటం మాకు ముఖ్యం. స్పీకర్,డిప్యూటీ స్పీకర్ శాసన సభకు పవిత్రత లేకుండా చేశారు. వైఎస్సార్ జిల్లాను వైఎస్సార్ కడప జిల్లాగా మార్చి శునకానందం పొందుతున్నారు.మంచి మిత్రుడు అని వైఎస్ గురించి చంద్రబాబు చెబుతాడు. మరి ఆయన పేరుపై ఎందుకంత కోపం. శాసన సభ్యుల వేసిన స్కిట్స్‌లో కూడా జగన్ పేరు మర్చిపోలేకపోయారు. ఆ స్కిట్‌లో చంద్రబాబుకు శకుని పాత్ర ఇస్తే బాగుండేది. ఆయన శకుని పాత్రకు బ్రహ్మాండంగా సరిపోతారు' అని సెటైర్లు వేశారు.

## ఏపీలో ఆపరేషన్ గరుడ..

-మొదటిపేజీ తరువాయి

మెడికల్ షాపుల్లో అక్రమ మత్తుపదార్థాలు ఉన్నాయా అనే దానిపై అధికారులు తనిఖీలు చేపట్టారు. ప్రకాశం జిల్లాలో ఆపరేషన్ గరుడలో భాగంగా ఈగల్ టీమ్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ ఆధ్వర్యంలో జిల్లాలో మెడికల్ షాపులపై దాడులు నిర్వహిస్తున్నారు. మెడికల్ షాపుల్లో అధికారులు సోదాలు చేస్తున్నారు.

కడప: నగరంలో ఆపరేషన్ గరుడ జోరుగా సాగుతోంది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు మెడికల్ షాప్‌లపై దాడులు చేస్తున్నారు. డీజీపీ ఆదేశాల మేరకు ఏఎస్పీ శ్రీనివాసుల రావు ఆధ్వర్యంలో దాడులు జరుగుతున్నాయి. కడపలోని మెడికల్ షాపుల్లో అక్రమ మత్తుపదార్థాలు ఉన్నాయని సమాచారం మేరకు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కడప, ప్రొద్దుటూరు, అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, మదనపల్లెలో దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు. మెడికల్ దుకాణాల్లో సరైన రికార్డులు ఉన్నాయా లేదా అని తనిఖీలు నిర్వహించామన్నారు. మత్తును కలిగించే మందులు అమ్మడం నేరం కాకపోయినా వైద్యుల పర్యవేక్షణ, ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మడం నేరమని తెలిపారు. పలు మెడికల్ దుకాణాలపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు.

నెల్లూరు: నగరంలో కెమిస్ట్రీ అండ్ డ్రగ్ దుకాణాలపై విజిలెన్స్, డ్రగ్స్ కంట్రోల్ అధికారులు దాడులు నిర్వహించారు. యువకులకు మత్తు పదార్థాల అక్రమ అమ్మకాలను అడ్డుకోవాలంటూ ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ షాపులలో మత్తు మాత్రలు అక్రమంగా అమ్మిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విజిలెన్స్, డ్రగ్స్ కంట్రోలర్ శాఖ, పోలీసుశాఖ ఆకస్మిక తనిఖీలతో మందుల షాపు దుకాణాదారులు ఖంగుతిన్నారు.

అనంతపురం: విజిలెన్స్ అండ్ ఫోర్స్ మెంట్, డ్రగ్స్ అధికారులు మెడికల్ షాపుల్లో సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. నగరంలోని సప్తగిరి సర్కిల్, టవర్ క్లాక్, శ్రీ కంఠం సర్కిల్‌లలో ఒకే సమయంలో మెడికల్ షాపుల్లో అధికారులు తనిఖీలు చేపట్టారు. మెడికల్ షాపుల్లోని బిల్లులను, అనధికార మందులను వివరాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న తనిఖీల్లో భాగంగా మెడికల్ షాపుల్లో దాడులు జరుగుతున్నాయి. ఈ దాడులపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ ప్రసాద్ వివరాలను వెల్లడించారు. డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మితే కఠిన చర్యలు తప్పవన్నారు. శ్యాంపుల్ డ్రగ్స్ అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్ఆర్ఎక్స్ (%చీ=ఇ%) డ్రగ్స్‌ను డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మకూడదని.. వీటి వివరాలను ఆరా తీస్తున్నామని ప్రసాద్ వెల్లడించారు. రాజమండ్రి: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మెడికల్ ఏజెన్సీలు, మందుల షాపులపై విజిలెన్స్ , డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, ఈగల్ బృందాలు దాడులు నిర్వహించారు. రాజమండ్రి గణేష్ చౌక్ తిరుమల శ్రీనివాస్ మెడికల్ ఏజెన్సీలో విజిలెన్స్ ఎస్పీ ఎం.స్నేహిత, డ్రగ్స్ ఏడీ నాగమణి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. డీజీపీ ఆదేశాలతో మెడికల్ షాపులలో నాలుగు ప్రత్యేక బృందాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రాజమండ్రిలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా తిరుమల ఏజన్సీలో విక్రయిస్తున్న ట్రమడాలు, మత్తు మందు 255 ఇంజక్షన్లను విజిలెన్స్ ఎస్పీ స్నేహిత పట్టుకున్నారు. యువత కొంతమంది తప్పుడుగా వైద్యం కోసం వినియోగించే మత్తు కలిగించే మెడిసిన్స్‌ను విరివిగా వాడుతున్నట్టు సమాచారం అందిందని విజిలెన్స్ ఎస్పీ స్నేహిత తెలిపారు. అందుకే డీజీపీ ఆదేశాలతో జిల్లాలో 16 చోట్ల దాడులు చేస్తున్నామన్నారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ ఏజెన్సీలో, మెడికల్ షాపులలో ట్రమాడాల్ ఇంజక్షన్లు, మత్తు కలిగించే సిరఫ్‌లు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తూర్పుగోదావరి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ స్నేహిత హెచ్చరించారు.

విజయవాడ: నగర వ్యాప్తంగా మెడికల్ షాపులపై ఈగల్ టీమ్ దాడులు నిర్వహించారు. ఈగల్ టీమ్ ఐజీ రవికృష్ణ ఆధ్వర్యంలో దాడులు కొనసాగాయి. ఈ సందర్భంగా రవికృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా దాడులు నిర్వహిస్తున్నామని.. మొత్తం 100 టీమ్స్‌తో దాడులు చేస్తున్నామన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై ఈగల్ టీమ్ ఉక్కుపాదం మోపుతోందని తెలిపారు. యువత డ్రగ్స్, గంజాయి అందుబాటులో లేకపోవడంతో మత్తు టాబ్లెట్స్‌కు బానిసలుగా మారుతున్నారన్నారు. మెడికల్ షాపు నిర్వాహకులు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు టాబ్లెట్స్ అమ్ముతున్నారన్నారు. యువత మత్తు టాబ్లెట్స్ తీసుకొని మత్తులో జోగుతున్నారని, మత్తులో యువత నేరాలవైపు అడుగులు వేసే అవకాశం ఉందని తెలిపారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు టాబ్లెట్స్ మెడికల్ షాప్ నిర్వాహకులు అమ్మితే చట్టపరమైన చర్యలు చేపడుతామని.. క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని రవికృష్ణ హెచ్చరించారు.

శ్రీకాకుళం: జిల్లాలో పలు మెడికల్ షాపుల్లో ఆపరేషన్ గరుడ కొనసాగుతోంది. జిల్లా కేంద్రంలో నాలుగు చోట్ల డ్రగ్ కంట్రోల్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.

ఏలూరు జిల్లా : ద్వారకాతిరుమల మెడికల్ షాపులలో డ్రగ్, విజిలెన్స్, పోలీస్, ఈగల్ టీం ఆధ్వర్యంలో తనిఖీలు కొనసాగుతున్నాయి. కర్నూలు: జిల్లాలోని నంద్యాల ఆదోనిలో ఆపరేషన్ గరుడ కొనసాగుతోంది.

## సంపాదకీయం

# నీటి పరిరక్షణ సామాజిక బాధ్యత

నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారము. ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపరూపమైన పదార్థము. మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో నీరూ అంతే అవసరం. నీరే లేకపోతే పచ్చని చెట్లు, పారే నదులు, జీవులు, మహాసముద్రాలు ఏమీ ఉండవు. ఇవేమీ లేకుండా ఎండిపోయిన మట్టి గడ్డలా ఉంటుంది భూమి. భూమిమీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. అంతటి అమూల్యమైన నీటి విలువను తెలుసు కోడానికి, దానిని వృథా చేయకుండా అవగాహన కల్పించడానికి ఐక్యరాజ్యసమితి 1993 నుంచి ప్రతి సంవత్సరం మార్చి 22న అంతర్జాతీయ జల దినోత్సవంగా గుర్తించాలని నిర్ణయించింది. ఐక్య రాజ్య సమితి, ప్రపంచ జల దినోత్సవాన్ని 1992 యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ఎన్విరాన్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్, రియో డి జెనీరియో సమావేశంలో ప్రతిపాదించింది. దీన్ని 1993వ సంవత్సరం నుంచి నిర్వహించడం ప్రారంభించారు. మెరుగైన మంచి నీటి వనరుల నిర్వహణ, ప్రాముఖ్యత పట్ల అవగాహనా కల్పించడం కోసం ఐక్య రాజ్య తెలంగాణ ప్రతి సంవత్సరం మార్చి 22ను ప్రపంచ జల దినోత్సవంగా జరుపుతుంది. భారత్‌లో సింధు నాగరికత, ఈజిప్టులో నైలు నది నాగరికత ఇలా ప్రపంచ నాగరికతలు నదీ తీరాలు, నీటి వనరులకు సమీప ప్రాంతంలో విలసిల్లాయి. మన చరిత్రంతా జలవనరుల తోనే ముడిపడి ఉంది. నీటిని పరిరక్షించు కోవాలనే నినాదాన్ని ప్రాచీన నాగరికతలు వెల్లడించాయి. భారతీయులకు నీటి విలువ తెలుసు కనుకే నదులను పూజించే ఆచారం ఉంది. నీటిని పూజించి, నదులకు, చెరువులకు, జలాశయాలకు హారతులిస్తారు. నారం అంటే నీరు. నీటిలో ఉంటాడు కాబట్టి శ్రీమహావిష్ణువుకు నారాయణుడు అని పేరు. నీటినే రూపంగా స్వీకరించి విష్ణువు నీటి విలువను చెప్తున్నాడు. శివుడు ఏకంగా గంగను తన తలపై ధరించి గంగాధరుడయ్యాడు. నీటిని వృథా చేయడం సృష్టికి, భగవత్తత్వానికి, సమస్త ప్రాణకోటికి వ్యతిరేకమని పురాణాలు, ప్రాచీన గ్రంధాలు స్పష్టం చేస్తున్నాయి. నీరు మూడు రూపాలలో... ఘన రూపం అంటే మంచు గడ్డల రూపంలోను, ద్రవ రూపం, సముద్రాలు, నదులు, తటకములు మొదలగునవి, వాయు రూపంలో భూమండలం పై 71 శాతానికి పైగా ఆవరించి ఉంది. క్రొత్త క్రొత్త సమ్మేళన పదార్థముల తోను, విష పూరిత రసాయన పదార్థాల తోను నీరు కలుషిత మౌతున్నది. అలా కలుషితమైన జలము జల చక్రము ద్వారా తిరిగి ఆవిరి రూపం ధరిస్తుంది. ఈ క్రమంలో ఆ జలం తనలోని ఇతర కలుషిత పదార్థములను, అనగా రసాయన పదార్థములను కూడా కలుపుకొని వాయు రూపంలో మేఘాలుగా మారి అక్కడి వాతావరణం అనుకూలించ గానే ద్రవించి తిరిగి వర్ష రూపంలో తిరిగి భూమిని చేరుతున్నది. ఆ కలుషిత మేఘాలు వర్షించినపుడు రంగులలో వర్షము కురవడము, ఆమ్ల వర్షాలు కురవడము సర్వ సాధారణము. దాంతో ప్రకృతికి అపార నష్టము జగురుతున్నది. జీవ వ్యవస్థలో నీరు మంచి ద్రావణి, ఇందులో చాలా వరకు లవణాలు కరుగుతాయి. అందుకే దాన్ని విశ్వవ్యాప్త దావణి అంటారు. ఇంచుమించు అన్ని జీవ రసాయనాలు నీటిలో కరుగుతాయి. ఇందువల్ల నీరు జీవ పదార్థాల రవాణాకు తోడ్పడుతుంది. నీటి ఎద్దడిని ప్రపంచంలో 80 దేశాలు ఎదుర్కొంటున్నాయి. గొంతు తడుపుకునే చుక్క నీటికోసం మైళ్లకు మైళ్లు నడిచి పోవాల్సిన పరిస్థితిలో కూడా ప్రజలు ఉన్నారు. మంచి నీల్లు దొరకక కుంటల్లో, గుంటల్లో అడుగు బొడుగు మురికి నీటినే తాగాల్సిన దుస్థితిలో ఎంతో మంది ఉన్నారు. వేసవిలో చాలా చోట్ల నీటి కొరత మూలంగా, కనీసం తాగు నీరు దొరకక ఎంతో మంది బిందెలతో బహు దూరం కిలో మీటర్ల వరకు నడిచి వెళ్లి త్రాగు నీటిని తెచ్చుకునే అనివార్య పరిస్థితులను చూస్తూనే ఉన్నాం. మంచినీటి కంటే సముద్రపు నీరు చాలా ఎక్కువ పరిమాణంలో ఉంది. మనం నివసించే భూగోళంలో ఉన్న నీటి వనరులలో 99% ఉన్నది ఉప్పునీరే. ఇది 97% సముద్రాల్లోనే ఉంది. మిగతాది నదులు, చెరువుల్లో ఉంది త్రాగడానికి పనికొచ్చే నీరు 1% మాత్రమే. ఇందులో చెరువుల్లో 0.86%, నదుల్లో 0.02% ఉండగా మిగిలినవి భూగర్భ జలాలు. ప్రపంచ వ్యాప్తంగా త్రాగడానికి ఉపయోగపడే నీరు 0.3% మాత్రమే. నీటితో జీవం అంకురించింది. ప్రకృతి మనుగడ నీటితోనే కొనసాగుతోంది. జీవవైవిధ్య పరిరక్షణ. జీవం జలంతోనే సాధ్యమవుతుంది. ఇవన్నీ తెలిసినా..నీటిని వృధా చేస్తున్నాం..నీటి వనరుల్ని వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడి పోతుంటే..మనకు అందుబాటులో ఉన్న నీటిని వృథా చేస్తున్నాం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే..2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కల మైన నీరు ఉండనే ఉండదని. ప్రజలు స్నానాలు చేయడం మానేసి శరీరా నికి రసాయనిక లేపనాలు రాసుకుంటారనీ..(కెమికల్ బాత్) వాటితోనే స్నానాలు చేస్తారనీ..దేశ సరిహద్దుల్లో కాపలా కాయాల్సిన సైనికులు నీటి వనరుల చుట్టు కాపలా కాసా పరిస్థితి ఉంటుందని.. తలంటు కోవడానికి నీరు సరిపోక ప్రజలందరూ బోడి గుండుతో జీవిస్తారనీ, స్త్రీ పురుషులందరూ రోజు తల షేవ్ చేసుకునే పరిస్థితి వస్తుందని దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితిని ఎలా ఉంటుందో అంచనా వేయొచ్చు. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా.. ఉన్న నీటిని సద్వినియోగం చేసు కోవడం, వృథాను అరికట్టడం, పొదుపుగా వాడటం, పునర్వి నియోగం..తదితరాలన్నింటికీ ప్రాధాన్య మివ్వాలి.


# మంచి నీటి ఊటలు హిమానీనదాలు



జీవులకు ప్రాణాధారం జలం. భూగృహంపై జీవకోటి ఉనికికి కారణం ద్రవరూపంలో ఉన్న నీరు మాత్రమే. అతి ముఖ్య సార్వత్రిక ద్రావణిగా జలధారలు భూఉపరితలంపై నిరంతరం ప్రవహిస్తానే ఉన్నాయి. భూమిపై ఉన్న జల సంపదలో అత్యధిక మొత్తం సముద్ర జలం రూపంలో లేదా హిమానీనదాలు లేదా గ్లేసియర్స్ రూపంలో ఉండడంతో పాటు కేవలం 3 శాతం మాత్రమే మంచి నీటి జలంగా మానవాళికా అందుబాటులో ఉంటున్నది. ప్రపంచవ్యాప్తంగా మానవాళి తీవ్రమైన నీటి కొరత లేదా నీటి ఒత్తిడిని అనుభవిస్తున్నది. నేడు మార్కెట్‌లో నీటిని పాల వలె అధిక ధరలకు కొనుక్కోవలసిన అగత్యం ఏర్పడింది. రానున్న కొన్ని దశాబ్దాల్లో నీటి కొరత ఎక్కువై దేశాలు, ప్రాంతాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రపంచ జనాభాలో దాదాపు 2.2 బిలియన్ల ప్రజలకు సురక్షిత నీరు అందడం లేదు. రాను రాను నీటి కొరత పెరిగి గొంతులు ఎండిపోయే ప్రమాదం కూడా ఏర్పడనుందని అర్థం అవుతున్నది. మంచి నీటి వనరుల్లో నదులు, చెరువులు, సరస్సులు, వాగులు వంకలు, భూగర్భ జలాలు లాంటి నీటి నిల్వలు వస్తాయి. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-6 ప్రకారం "2030 నాటికి అందరికీ నీరు - పారిశుద్ధ్యం" అనే లక్ష్యం సుసాధ్యం అయ్యేట్లుగా కనిపించడం లేదు. పెరుగుతున్న జనాభా, వ్యవసాయ - పరిశ్రమలకు నీటి అవసరాలు పెరగడంతో రానున్న రోజుల్లో ప్రపంచ మానవాళి నీటి ఒత్తిడి సంక్షోభంలో పడే విధంగా కనిపిస్తున్నది.

తాగు నీరు, సాగు నీరు, పరిశ్రమలు, జన విద్యుత్ కేంద్రాలు, ఉత్పత్తి రంగాలు జల వనరులను అత్యధికంగా వినియోగించుకుంటున్నాయి. ప్రాణికోటి మనుగడకు కారణమైన నీటి కొరతను అధిగమించడానికి ప్రజలకు నీటి ఆవశ్యకత పట్ల తగు అవగాహన పెంచాల్సిన అవసరం ఏర్పడుతున్నదని గమనించిన ఐరాస ప్రతి ఏట 22 మార్చిన "ప్రపంచ నీటి దినోత్సవం లేదా వరల్డ్ వాటర్ డే"ను 1993 నుంచి పాటించుట ఆనవాయితీగా మారింది. నేటి పర్యావరణ కాలుష్యం, వాతావరణ ప్రతికూల మార్పులు, కార్బన్ ఉద్గారాల పెరగడం, హరిత గృహ వాయువులు అధికం కావడం, భూతాపం పెరగడం లాంటి కారణాలతో హిమానీనదాలు లేదా గ్లేసియర్లు వేగంగా కరుగుతూ తరుగుతూ రానున్న ప్రమాద హెచ్చరికగా మారనున్నాయి. గ్లేసియర్లు వేగంగా కరగడం వల్ల సముద్ర మట్టాలు పెరగడం జరిగి మానవాళికా మరో ప్రమాద ఘంటికలు మోగించే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. హిమానీనదాల పరిరక్షణ కేంద్రంగా నేటి మానవాళి తన దృష్టిని పెట్టవలసి ఉందనే విషయాన్ని పరిగణలోకి తీసుకొని 2025 ప్రపంచ నీటి దినం ఇతివృత్తంగా "హిమానీనదాల పరిరక్షణ లేదా గ్లేసియర్స్ ప్రిజర్వేషన్" అనబడే అంశం కేంద్రంగా అవగాహన కలిపించడం జరుగుతున్నది. హిమానీనదాల పరిరక్షణే ఏకైక లక్ష్యంగా చేసుకొని 2025 ఏడాదిని "అంతర్జాతీయ హిమానీనదాల సంవత్సరం"గా కూడా ప్రకటించు తగు ప్రచార కార్యక్రమాలను నిర్వహించుటకు భారీ ఏర్పాట్లు చేయడం జరిగింది. అదే విధంగా ప్రప్రథమంగా 2025, మార్చి 21న "ప్రపంచ గ్లేసియర్స్ దినం" కూడా నిర్వహించడం జరిగింది. క్రియోస్ఫియర్, వాతావరణ మార్పులు, నీటి చక్రం, ఆర్థికాభివృద్ధి, పర్యావరణం, పౌర సమాజాల మధ్య నెలకొని ఉన్న సంబంధాలను ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతున్నది. నీరు ద్రవ రూపంలో కాకుండా ఘన మంచు రూపంలో అధికంగా ఉన్నపుడు దాని ప్రతికూల ప్రభావం భూమిపై పడుతుంది. దీనితో పాటు 2025-34 దశాబ్దాన్ని కూడా "క్రియోస్ఫియరిక్ సైన్సెస్ చర్యల దశాబ్దం"గా ప్రకటించడం జరిగింది. ఇదే క్రమంలో నీరు - పారిశుద్ధ్యాలకు సంబంధించిన నివేదికను "వాటర్ టవర్స్ : మౌంటేన్స్ అండ్ గ్లేసియర్స్" అనబడే పేరుతో విడుదల చేయడం జరిగింది. భూతాపం పెరిగిన కొద్ది హిమానీనదాలు క్రమంగా, వేగంగా కరుగుతూ తరిగిపోతున్నాయి. అధిక మొత్తంలో హిమానీనదాలు కరిగితే వరదలు, కొండచరియలు విరిగి పడడం, సముద్ర మట్టాలు పెరగడం, కరువు కాటకాలు రావడం, జీవ వ్యవస్థల్లో లోపాలు జరగడం లాంటి ప్రతికూలాలు అనుభవంలోకి వస్తాయి. 2023లో గ్లేసియర్స్ కరగడం వల్ల 600 గీగాటన్నుల నీరు వ్యర్థంగా ప్రవహిస్తున్నది. భూగోళంపై ఉన్న మంచి నీటిలో 70 శాతం వరకు మంచు రూపంలోనే ఉంటున్నది. గ్లేసియర్స్ కరగడంతో 1900 నుంచి నేటి వరకు దాదాపు 20 సెమీ సముద్ర టట్టం పెరగడం గమనించారు. భూతాపాన్ని తగ్గిస్తేనే గ్లేసియర్స్ కరిగే వేగం అదుపు చేయబడి ఉంటుందని తెలుసుకోవాలి. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ 2025 నివేదిక "సహజ వనరుల కొరత" ఆధారంగా విడుదల చేయబడింది. రానున్న రోజుల్లో అతి ముఖ్యమైన కొరత ప్రమాదాల్లో 4వ స్థానం నీటి ఒత్తిడి స్వీకరించడం జరుగుతున్నది. నీరు తాగడానికి, పారిశుద్ధ్యానికి, వ్యవసాయానికి, పరిశ్రమలకు మాత్రమే కాకుండా పర్యావరణ సమతుల్యత కాపాడడంలో సఫలీకృతం అవుతున్నది. ప్రపంచ నీటి దినం వేదికగా నీటి వనరులను కాపాడడంతో పాటు హిమానీనదాల వేగవంతమైన కరగడాన్ని కూడా తగ్గించడానికి ప్రజలకు పలు మార్గాల్లో ప్రచారాలు పెద్ద ఎత్తున నిర్వహించాల్సింది ఉన్నది. సహజ వనరైన నీటిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ, నీటిని ఆదా చేస్తూ, హిమానీనదాలను రక్షించుకుంటూ రాబోయే తరాలకు సుజల వాతావరణం కల్పిద్దాం, నీటిని చుక్క చుక్క సద్వినియోగం చేసుకుందాం.

# జానపద సినీ కథానాయకుడు



తెలుగు సినీ రంగంలో నందమూరి, అక్కినేనిల హవా నడుస్తున్న రోజు ల్లో, సినిమాలు పరిమితంగా నిర్మిస్తున్న కాలంలో మరో హీరోకి అవసరం ఉందన్న ఆలోచన సినీ పరిశ్రమ చెయ్యని వేళ ఆ టాప్ హీరోల తర్వాత హీరోగా గుర్తింపు పొందిన అందాల నటుడు, జాన పద హీరో, నాటి యువతుల కలల రాకుమారుడు కాంతారావు.తాడేపల్లి లక్ష్మీ కాంతారావు అంటే వెంటనే స్ఫురణకు రాక పోవచ్చు. కానీ కత్తి కాంతారావంటే తెలుగు నాట తెలియని వారుండరు. వెండి తెరపై జానపద కథా నాయకుడిగా టి.ఎల్.కాంతారావు వేసిన ముద్ర అలాంటిది. కత్తి పట్టిన జానపద వీరుడు అంటే ఇప్పటికీ కూడా మొదటగా గుర్తుకు వచ్చేది కాంతా రావే. విఠలాచార్య, కాంతా రావుల కలయిక అపూర్వం. ప్రేక్షకులకు గుర్తుండి పోయినప్పటికీ ఆయన పౌరాణిక, సాంఘిక చిత్రాల్లో సైతం మంచి పాత్రల ద్వారా అరుదైన అభినయాన్ని చూపించారు. నార దుడిగా, కృష్ణుడిగా, అర్జునుడిగా కూడా నటించారు. ఎన్టీఆర్ రాముడిగా నటించిన 'లవకుశ' సినిమాలో లక్ష్మణుడిగా నటించిన కాంతా రావు, రాష్ట్రపతి అవార్డును కూడా అందుకున్నారు. ఆయన సినిమా రంగానికి చేసిన సేవలకు గాను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 2000లో రఘుపతి వెంకయ్య అవార్డు ప్రదానం చేసి సత్కరిం చింది. ఆయన స్వీయ చరిత్ర "అనగనగా ఒక రాకుమారుడు". తెలంగాణ లోని నల్గొండ జిల్లా కోదాడ ప్రాంతంలో గుడిబండ గ్రామములో 1923లో ఒక కరణీకపు కుటుంబంలో పుట్టి, వంశపారంపర్య పట్వారీ వృత్తిమీద కన్నా ముఖానికి రంగు వేసుకుని నటించటం మీద మక్కువ పెంచు కున్నాడు కాంతారావు. ఏడాది వయసులోనే తండ్రిని కోల్పో యారు. చదువుకునే రోజుల్లోనే నాటకాల పట్ల ఆకర్షితులయ్యారు. ఆపై వెండితెరపైకి వచ్చి నటుడిగా, నిర్మాతగా కూడా మరపురాని సినిమాలను అందించారు. తెలుగు సినిమా రంగములో అనేక సాంఘి క, జానపద, పౌరాణిక పాత్రలు ధరించిన కాంతారావు నిర్దోషి చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేశాడు. హెచ్.ఎం. రెడ్డి తీసిన 'నిర్దో షి' (1951), 'ప్రతిజ్ఞ' (1953) మొదలుకుని 450కి పైగా సినిమా ల్లో నటించారు. విఠలాచార్య దర్శకత్వంలో వచ్చిన జానపద చిత్రాల్లో కథానాయకుడిగా ధీరోదాత్తంగా నటించి పేరు సంపాదించారు. నిర్మాతగా 'సప్త స్వరాలు', 'గండర గండడు', 'ప్రేమ జీవులు', 'గుండెలు తీసిన మొన గాడు' సినిమాలు తీశారు. రామారావు, నాగేశ్వరరావు లకు సమకాలికులుగా కొన్ని సందర్భా లలో వారితో సమానమైన గుర్తింపు పొందారు. దాసరి నారాయణరావు మాటల్లో "తెలుగు చలనచిత్ర సీమకు రామారావు నాగేశ్వర రావులు రెండు కళ్ళైతే , వాటి మధ్య తిలకం వంటివారు కాంతారావు. ధరించిన కాంతారావు నిర్దోషి చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేశారు. ఈయన సినిమా రంగానికి చేసిన సేవలకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2000 లో రఘుపతి వెంకయ్య పురస్కారంతో సత్కరిం చింది. ఆయన మొత్తం 400 పైగా చిత్రాలలో నటించాడు. ఒక దశాబ్దంపాటు హీరోగా రెండవ హీరోగా ఎన్నెన్నో పాత్రలు పోషించారు. 'నారదుడి' పాత్రకు కాంతారావును తప్పించి మరెవరినీ ఊహించు కోలేనంతగా మెప్పిం చాడు. పౌరాణిక పాత్రలైన రాముడు, కృష్ణుడు పాత్ర ల్లోనూ ఎన్టీఆర్ తరువాత కాంతారావుగా గుర్తింపు జానపద హీరోగా కాంతారావుకు తిరుగులేదు. కాంతారావు కుమారుడు రాజా, సుడిగుండాలు సినిమాలో నటించాడు. ఆ చిత్రానికి ఉత్తమ బాల నటుడిగా నంది అవార్డు అందుకున్నాడు. యువ నటులు రావడం, జానపద చిత్రాలు తగ్గిన క్రమంలో, స్వయంగా సప్తస్వరాలు (1969)బీ గండర గండడు (1969)బీ ప్రేమ జీవులు (1971)బీ గుండెలు తీసిన మొనగాడు (1974)బీ స్వాతి చినుకులు (1989) తదితర చిత్రాలకు నిర్మాతగా వ్యవహ రించారు. సినీ ప్రొడక్షన్ లో ఏ మాత్రం అనుభవం లేని కాంతా రావు స్వయంగా సినిమాలు తీసిన సమయాన 1969 నాటికి తెలంగా ణ రాష్ట్ర సాధన తొలిదశ ఉద్యమం సాగుతోంది. సినిమాలు ఆడే పరిస్థితి లేదు. 'సప్త స్వరాలు' 'గండర గండడు' వంటి సినిమాలు బాగున్నా ఆయన్ని ఆర్థికంగా ఆదుకోలేక పోయాయి. 'ప్రేమ జీవులు' సినిమా ఫ్లాప్. భారీ నష్టం. అయినా సినీ రంగంలోనే వెతుక్కో వాలని ఆ తర్వాత తీసిన మరో రెండు సినిమాలు కూడా లాభాలను చేతికి అందివ్వలేదు. ఫైనాన్షియర్లకు వడ్డీలు కట్టటంతో సరిపోయింది. క్యారక్టర్ ఆర్టిస్ట్ గా కొత్త అవతారం ఎత్తాల్సి వచ్చింది. ఈ లోగా తెలుగు సినీ పరిశ్రమ హైదరాబాద్ కు తరలింది. పెరిగిన అప్పుల వల్ల చివరికి కట్టి కున్న ఇల్లును అమ్ముకుని, అప్పులు తీర్చి, ఒక చిన్న పెట్టెతో హైదరా బాద్ చేరారు. చిరుపాత్రలు, టి.వి. సీరియళ్ళు చేశారు. నటుడిగా కాక, వ్యక్తిగతం గా చాలా ఇబ్బందులు పడ్డారు. ఏవయినా సభలకు పిలిస్తే ఇచ్చే డబ్బులు, సన్మానాలు చేసి ఇచ్చే డబ్బుల కోసం ఆశగా ఎదురుచూసే పరిస్థితి. ప్రభుత్వ పరంగా గుర్తింపు లేదు. అతికష్టం మీద ఇచ్చిన రఘుపతి వెంకయ్య అవార్డు తప్పించి మరేమీ లేదు. అన్నీ నిరాశలే. చిట్టచివరి వరకు సొంత ఇంటికల కంటూనేవు న్నారు. అడపాదడపా సినీ పెద్దలు ఎవరయినా సహాయం అందించినా అది ఇంటికి సరిపోయేంత కాదు. ఇల్లు గడవటానికి సరిపోయేంత మాత్రమే. చివరికి క్యాన్సర్ బారిన పడ్డారు. అదీ ఆలస్యంగా గుర్తింపు. ఏ దురలవాట్లూ లేక, ఎవరికీ హాని చేయని మనిషి ఒక్క సంవత్సరంలో శరీరాన్ని తినేసిన క్యాన్సర్ దెబ్బకు మరణించారు. సినీరంగానికి వెలుపల స్నేహితులు ఉన్న వాడు కాదు కాంతారావు. తాను పుట్టి పెరిగిన సముద్రమే చేపను ఎత్తి అవతల వేస్తే అది ఎలా విలవిలా కొట్టుకుంటుందో, అలా సినీరంగమనే సముద్రపు ఆటు పోట్లకు బలైన రాకుమారుడు కాంతారావు. ప్రేక్షకుల మనసులో చెరగిపోని ముద్ర వేసిన కాంతా రావు, తన 85వ ఏట, 2009 మార్చి 22న క్యాన్సర్ వ్యాధి మూలంగా హైదరాబాద్‌లో మరణించారు.

# బుడగ జంగాలకు ఎస్సీ హోదా

**బద్వేల్ మార్చి 21 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణం లోని గౌరీ శంకర్ నగర్ లో బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి మరియు భారతీయ జనతా పార్టీ వారి ఆధ్వర్యంలో ముందుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేక%శీ% కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జరపాలని గత 30 సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు రాస్తారోకోలు చేసి అలసిపోయిన ఎస్సీ ఉద్యమకారులకు ఒక సంతోషకరమైన వార్త. నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇటీవల ఎస్సీ వర్గీకరణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ను నియమించారు. ఆ కమిషన్ నాలుగు నెలలు తర్వాత తన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఎస్సీ వర్గీకరణ ఆమోద బిల్లులో భాగంగా అత్యంత వెనుకబడిన బేడ బుడగ జంగాలను పరిగణలోకి తీసుకొని ముఖ్యంగా బుడగజంగాల వారికి ఎస్సీ హోదా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ విషయంపై బుడగ జంగాల కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. మా జీవితాల గురించి ఇంతవరకు ఆలోచించిన నాయకులే లేరు, మాకు ఒక గుర్తింపును ఇస్తూ మాకు ఎస్సి హోదా కల్పించిన ప్రధాని నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలభిషేకం చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. అలాగే త్వరగా కూటమి ప్రభుత్వం తిరిగి పాఠశాలలు ఓపెన్ అయ్యే లోపల మా పిల్లలందరికీ కూడా ఎస్సీ కేటగిరి సర్టిఫికెట్లు అందేలాగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ బేడ బుడగ జంగాల అధ్యక్షులు రేవల్ల నారాయణ, ఉపాధ్యక్షుడు విభూది జమ్మయ్య, బి శీను, బిజెపి సోషల్ మీడియా ఇంచార్జ్ సంజీవరెడ్డి, బద్వేల్ పట్టణ బిజెపి ఉపాధ్యక్షురాలు కటార్ కిరణ్ కుమారి, బిజెపి సీనియర్ నాయకులు కుప్పాల నర్సింహులు, రేవల్ల రాజా, పడిగా సుబ్బరాయుడు, రేవల్ల శివయ్య, బిజెపి నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు మనవడు ధ్రువాన్ష్ పుట్టినరోజు వేడుకలు



**కిర్లంపూడి(ప్రజాజ్యోతి రిపోర్టర్. రవి** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామపంచాయతీ సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు ముద్దుల మనవడు,గుడాల తేజ,సింధు దంపతుల గారాల కుమారుడు ధృవాన్ష్ మొదటి పుట్టినరోజు వేడుకలు ప్రత్తిపాడు సరయు ఫంక్షన్ హాల్లో గుడాల వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబుకి వివాదరహితులగా పేరు ప్రఖ్యాతులు ఉండడంతో చిన్నారి ధృవాన్ష్ ని పలువురు రాజకీయ ప్రముఖులు పార్టీలకతీతంగా విచ్చేసి ఆశీర్వదించారు.జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ చేతుల మీదుగా కేక్ కట్ చేయించి ధృవాన్ష్ కి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.చిన్నారి ధృవాన్ష్ ని మాజీ మంత్రి,వైసిపి నేత ముద్రగడ పద్మనాభం,జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్,ఎంపీపీ తోట రవి,జడ్పీటీసీ తోట గాంధీ, బస్వా వీరబాబు, నాయకులు తోట నవీన్,తోట బాబా,జీను మణిబాబు,ఎస్వీఎస్ అప్పలరాజు,మండల పార్టీ అధ్యక్షుడు చదరం చంటిబాబు,భూపాలపల్లం ప్రసాద్,తూము కుమార్,కుర్ల చినబాబు, కాళ్ళ వెంకటేష్,నీలం శ్రీను,కొల్లా సూరిబాబు,మాదిరెడ్డి సూరిబాబు,ఆళ్ల నానాజీ, ఆళ్ళ శ్రీమన్నారాయణ,ప్రత్తిపాడు సర్పంచ్ గుడాల విజయలక్ష్మి వెంకటరత్నం,మండల వివిధ శాఖల అధికారులు,గుడాల వారి కుటుంబ సభ్యులు చిన్నారి ధృవాన్ష్ ని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా విచ్చేసిన అతిధులకు సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు పసందైన విందు ఏర్పాటు చేశారు.

# స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజలకు అందించుటయే ఎన్డీఏ కూటమి లక్ష్యం

**ప్రతి ఒక్కరికి సురక్షితమైన త్రాగునీరు అందినప్పుడే అభివృద్ధి సాధ్యం.**

**లంకలకోడేరు గ్రామంలో మంచినీటి పథకాలకు రూ 2.50 కోట్లు అభివృద్ధి పనులకు శ్రీకారం.**

**రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు.**



**పాలకొల్లు ప్రజాజ్యోతి న్యూస్ :** గత ప్రభుత్వం త్రాగు వ్యవస్థలను భ్రష్టు పట్టించాయని,ఎన్డీఏ ప్రభుత్వం మంచినీటి పథకాలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని మంత్రి రామానాయుడు అన్నారు. శుక్రవారం పాలకొల్లు మండలం లంకలకోడేరు,చినపేటలో రూ 2.50 కోట్లతో మంచినీటి పథకాలకు భూమిపూజలు, శిలాఫలకాన్ని మంత్రి రామానాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ కు ప్రభుత్వం వాటా చెల్లించక లేకపోవుట వలన రాష్ట్రంలో మంచినీటి పథకాలకు నిధులు లేక రక్షిత మంచినీటిని ప్రజలకు అందించ లేకపోయారన్నారు.2013 నారా చంద్రబాబు నాయుడు పాదయాత్రలో రాత్రి 11 గంటలకు లంకలకోడేరు చెరువును ఫ్లాడ్ లైట్లతో చూపించడం జరిగింది అన్నారు.12 అడుగుల లోతున కిక్కిస పేరుకు పోయిందని, సుమారు 20 గ్రామాలకు మంచినీటి సరఫరా అవుతుందని తెలియ జేశామన్నారు.2014 లో 2.50 కోట్లతో మంచినీటి పథకాలకు అభివృద్ధి చేశామన్నారు. కొంతకాలం తర్వాత మెయింటెన్స్ లేక నిధులు లేక 20 గ్రామాలు సరఫరా అటు నుంచి కనీసం లంకలకోడేరు గ్రామానికి మంచినీటినికి ఇబ్బందులు వచ్చాయన్నారు. గత ప్రభుత్వంలో కుళాయి నీళు మొక్కలకు, కల్లాపుకు పనికి వచ్చేవని,అన్నం వద్దుకోవడానికి వాడితే బియ్యం రంగు మారేదని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జలజీవన్ మిషన్ కు పూర్వ వైభవం తీసుకువచ్చి రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన త్రాగునీటిని రెండు పుటలూ పుష్కలంగా అందిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు జి.గీతాబాయి,తహశీల్దారు వై.దుర్గాకిషోర్,యంపిడివో యన్.యన్.ఉమామహేశ్వర రావు,డిఇ పి.శ్రీనివాస రావు, ఈవోపిఆర్డి టి.మూర్తిబాబు, జడ్పిటిసి సభ్యులు నడపన గోవిందరాజుల నాయుడు, యంపిపి చిట్టూరి కనకలక్ష్మి, ఎంపీటీసీ ఆకుల ధనలక్ష్మి, గ్రామ సర్పంచి చొప్పల రజని, పంచాయతీ కార్యదర్శి కానూరి రాజేష్ కుమార్, నాయకులు కోడి విజయ భాస్కర్,ఉన్నమట్ల కబర్ధి, పాముల రజనీకుమార్, గొట్టుముక్కల సూర్య నారాయణ రాజు, పెనుమత్స రామబద్ధిరాజు,అందే కోటివీరభద్ర రావు,నల్లమోతు సత్య వరప్రసాదు,తాళ్ళూరి విజయలక్ష్మి,తాళ్ళూరి ప్రకాశరావు, పెనుమత్సవెంకట సూర్యనారాయణ రాజు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు




**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయితీ మసీదు నందు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులతో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పార్టీ శ్రేణులతో ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ముద్రగడ గిరిబాబు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు.ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. మహనీయుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమ నిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాసం ఉండి అల్లాహ్ కృపకు పాత్రులవు తారని మరియు క్రమశిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశం అని ఆయన అన్నారు.ముస్లింలు అతి పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారు ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని,ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాను ఆకాశం నుంచి పంపించారని ముస్లింల నమ్మకం అని ఆయన పేర్కొన్నారు.మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపు మాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత గురువు షేక్ దిల్బర్ హుస్సేన్,పట్టణ నాయకులు శిడగం వెంకటేశ్వరరావు,బదిరెడ్డి గోవింద్,జువ్విన వీర్రాజు,సుంకర రాంబాబు,సామంతుల సూర్య కుమార్, సఖిరెడ్డి బుజ్జి,దేగల చంద్రమౌళి,శిడగం రాజ రాజేశ్వరరావు,బదిరెడ్డి వెంకన్నబాబు,షేక్ అమీర్, ఖాన్ మాస్టర్, రబ్బానీ, కోకిల ఖాన్,షబ్బీర్,అలీషా తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసిన రితేష్ రెడ్డి

**బద్వేల్ మార్చి 21 (ప్రజా జ్యోతి న్యూస్)** తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి గారు గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కాశీనాయన ఆలయ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. ముఖ్యంగా, సాగునీటి వనరుల అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులపై చర్చించగా, తాగునీటి సమస్య పరిష్కారానికి మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రోత్సహించి ట్యాంకులు నిర్మించాలని కోరినట్లు తెలియజేశారు. బద్వేల్ నియోజకవర్గంలో చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని, అలాగే,



తెలుగు గంగా ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి అవసరమైన నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. %వీ.×%. ప్రాజెక్టులకు నీటిని సరఫరా చేయడానికి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ల ఆమోదం కోరినట్లు పేర్కొన్నారు. అలాగే, భాక్రాపేట–తాటిచెర్ల మోటు రోడ్డును జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేసి జాతీయ ప్రాజెక్టులలో చేర్చేందుకు కేంద్ర రవాణా మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ గారిని కలిసి వినతిపత్రం సమర్పించిన విషయాన్ని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతిపాదనలు పంపిన వెంటనే పనులు ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రితేష్ రెడ్డి గారి ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారు స్పష్టం చేశారు.

## ఎస్ కే పి కళాశాలలో ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవం



**గుంతకల్లు మార్చి 21 (ప్రజా జ్యోతి ):** స్థానిక ఎస్ కే పి కళాశాల లో ఎన్ఎస్ఎస్ జువాలజీ బాటని డిపార్ట్మెంట్ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ అటవీ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ లక్ష్మయ్య మాట్లాడుతూ అడవులు మానవాళికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అడవుల వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని ప్రకృతిలో మానవ కార్యక్రమాల వల్ల జరిగే అనేక నష్టాల నుండి ప్రకృతిలోని అడవులు మానవాళిని కాపాడుతున్నా యని అన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని అన్నారు.అడవులు ఉంటేనే వాతావరణంలో ఆక్సిజన్ శాతం పెరుగుతుందని ఆక్సిజన్ లేకపోతే మానవ మానవాళి అంతరిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల పరీక్షల విభాగం అధిపతి ఆర్. నాగరాజు మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జువాలజీ డిపార్ట్మెంట్ అధిపతి అయినా యన్. నారాయణ, మరియు బోటని లెక్చరర్ వనజ మరియు ఎస్ఎస్ఎస్ విద్యార్థులు మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏలూరులో పోలీస్ సిబ్బంది సంక్షేమ దివాస్..

**జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్..**

**సిబ్బంది సమస్యలు సానుకూలంగా విన్న ఎస్పి..**

**సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని సిబ్బందికి, ఎస్పీ హామీ..**



**ఏలూరు, మార్చ్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పోలీసు సిబ్బంది శాఖాపరమైన సమస్యలపై పోలీస్ సిబ్బంది సంక్షేమ దివాస్ ను ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. జిల్లాలో ఉన్న వివిధ పోలీస్ స్టేషన్ లు మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, ఏ.అర్ సిబ్బంది హోమ్ గార్డ్స్ వారి సమస్యలను ఎస్పీ వివరించారు. జిల్లా ఎస్పీ సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలిసికొని వాటిపై సత్వరమే తగిన పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా ఇచ్చారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులకు ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ ఐ పవన్ కుమార్, జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వర్గీకరణ అంతం-మాలల పంతం






**మాకొద్దు.. మాకొద్దు... వర్గీకరణ మాకొద్దు....**

**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్. రిపోర్టర్** మాలలను,మాదిగలను విభజించి పరిపాలించాలని కుట్ర పన్నుతూ రిజర్వేషన్ ఫలాలను దూరం చేయాలనే ఉద్దేశంతోనే ఎస్సీ వర్గీకరణకు నాంది పలికారని దళిత ప్రజా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ప్రత్తిపాడు నియోజకవర్గ బీఎస్పీ పార్టీ అధ్యక్షులు,స్థానిక జై భీమ్ యూత్ సభ్యులు గునపర్తి అపురూప్ మండిపడ్డారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,మండల కేంద్రమైన శంఖవరం స్థానిక జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో వర్గీకరణ అంతం..మాలల పంతం..మాకొద్దు.. మాకొద్దు..వర్గీకరణ మాకొద్దు.. నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా శంఖవరం మండల తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల తహసిల్దార్ కి వర్గీకరణ రద్దు చేయాలని వినతి పత్రాన్ని సమర్పించారు.అనంతరం గునపర్తి అపురూప్ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశంలో వర్గీకరణను ఆమోదిస్తూ బిల్లును ప్రవేశపెట్టిన నేపథ్యంలో మాలలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని ధ్వజమెత్తారు.మాల మాదిగలు ఒక తల్లి కడుపున పుట్టి అన్నదమ్ముల వలె ఉన్న వారి మధ్య చిచ్చులు పెట్టి విడగొట్టి బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని అన్నారు.వర్గీకరణ జరిగినంత మాత్రాన మాదిగలు రాజ్యాంగ ఫలాలు పొందలేరని, మాదిగలకు వాసన చూపించి అగ్రకులస్తులే దోచేస్తారని అన్నారు. వర్గీకరణ ఆమోదిస్తూ మాలలకు అన్యాయం చేసిన కూటమి ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో మనుగడ సాధించలేదని,రానున్న ఎన్నికల్లో మాలలు కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని తెలిపారు.అన్యాయానికి గురైన దళితులు న్యాయం కొరకు ఉద్యమాలు చేస్తుంటే ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం సరికాదని ఈ సందర్భంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ,ప్రత్తిపాడు నియోజకవర్గ బిఎస్పి ఉపాధ్యక్షులు జై భీమ్ యూత్ సభ్యులు కొంగు రమేష్,కాకినాడ జిల్లా వికలాంగుల పోరాట సమితి అధ్యక్షులు జై భీమ్ యూత్ సభ్యులు గునపర్తి కొండలరావు,దళిత ప్రజా సమితి కాకినాడ జిల్లా అధ్యక్షులు ప్రత్తిపాడు బీఎస్పీ ప్రధాన కార్యదర్శి బత్తిన తాతాజీ,దళిత ఉద్యమ నాయకులు శికోలు నాగు,పొలుమాటి శాంతి భరత్,బత్తిన శివరాం, గునపర్తి రాఘవ,కానేటి సాల్మన్ రాజు,రాయి అనిల్, బోడపాటి చక్రవర్తి,చెవల మధు,భారీ సంఖ్యలో స్థానిక జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను సాధించనప్పుడు సమావేశాలు ఎందుకు..?






**బ్యాంకర్లపై, కలెక్టర్ అసహనం..**
**మూడు నెలలకు ఒకసారి సమావేశాల వల్ల ప్రయోజనం..?**
**యూనిట్స్ ఏర్పాటులో బ్యాంకులు చొరవ చూపాలి..**
**ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమైన సిసిఆర్సి కౌలు రైతులకు రుణాలు మంజూరు..**
**బ్యాంకుల పనితీరుపై ఎస్ ఎల్ బి సి నివేదిక పంపండి..**
**బ్యాంకు అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం..**

**రాజమహేంద్రవరం, మార్చి 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** బ్యాంకులకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించనప్పుడు ప్రతి మూడు నెలలకు ఒకసారి డిసీసీ సమావేశాల నిర్వహణ వల్ల ప్రయోజనం ఏమిటని. ? జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి బ్యాంకుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.స్థానిక కలక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం బ్యాంకర్ల తో 2024-25 సంవత్సర నాల్గోవ త్రైమాసిక జిల్లా సంప్రదింపుల కమిటీ మరియు జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం కు కలెక్టర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వెనుక బడిన తరగతుల, ఇతర వెనుకబడిన తరగతుల కార్పొరేషన్ , కాపు కార్పొరేషన్, ఎస్సి కార్పొరేషన్ , మైనారిటీ కార్పొరేషన్ పరిధిలో ఈ ఏడాదికి ఇచ్చిన యూనిట్స్ గ్రౌండింగ్ దరఖాస్తుల స్వీకరణ మార్చి 22 నాటికి పూర్తి చేసి, ఏప్రియల్ 7 స్క్రూటినీ ఋణ మంజూరు పూర్తి, జ్యోతిరావు పూలే జయంతి 11 నాటికి గ్రౌండింగ్ పూర్తి చెయ్యాలని పేర్కొన్నారు. వెనుకబడిన తరగతుల కేటగిరి కింద , ఎస్సి , మైనార్టీ యూనిట్స్ గ్రౌండింగ్ కి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు బ్యాంకర్లకు లక్ష్యాలను ఇచ్చినట్లు చెప్పారు. బ్యాంకులకు వొచ్చిన దరఖాస్తులను , వెంటనే స్క్రూటినీ చేసి, యూనిట్స్ స్థాపన దిశగా బ్యాంకర్ల తరపున అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు రుణాలు విషయములో ఖచ్చితమైన తీరు కలిగి ఉందని, ఆయా వర్గాలకు ఋణాలు మంజూరులో బ్యాంకర్లు ఉచిత రీతిన స్పందించి ఋణాలు ఇవ్వాలని కోరారు. ఫలితాలు సాధించనప్పుడు ప్రతి మూడు నెలలకు ఒకసారి బ్యాంకర్ల సమావేశం నిర్వహించి ఏమిటి ప్రయోజనం అన్నారు. బ్యాంకుల పనితీరుపై రాష్ట్రా స్థాయి బ్యాంకర్ల కమిటి కి నివేదిక ఇస్తున్నట్లు చెప్పారు. బ్యాంకు ఆఫ్ ఇండియా తరపున హాజరైన సీనియర్ అధికారి లక్ష్మణ రావు వివరాలు తెలియదు అన్న వివరణ, ఇండియన్ బ్యాంకు ప్రతినిధి సంబంధం లేకుండా వివరణ ఇవ్వడం వారి పనితీరుకు నిదర్శనం అన్నారు. బ్యాంకర్ల పనితీరు, ఆర్బిఐ ప్రతినిధి గూగుల్ మీట్ ద్వారా హాజరు కావడం మినిట్స్ లో నమోదు చెయ్యాలని ఎల్ డి ఎమ్ ను ఆదేశించారు.బీసీ కార్పొరేషన్ ఎబిసిడి గ్రూపులకి 1229 యూనిట్స్ , జనరిక్ మెడికల్ షాప్స్ 24 యూనిట్స్, బాంబూ బాస్కెట్, పొట్టేరీ 121 యూనిట్స్, కాపు కార్పొరేషన్ ద్వారా 749 యూనిట్స్ , కాపు కార్పొరేషన్ ద్వారా ఎమ్ ఎస్ ఎమ్ ఈ కి చెందిన 8 యూనిట్స్, ఈ డబ్ల్యు సి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు 173 యూనిట్స్, జనరిక్ మెడిసిన్స్ 30 యూనిట్స్, షెడ్యూల్ కాస్ట్ సహకార సొసైటి ద్వారా 699 యూనిట్స్, మైనారిటీ కార్పొరేషన్ 12 యూనిట్స్ ఏర్పాటు చెయ్యాలని పేర్కొన్నారు. బ్యాంకులు చొరవ తీసుకుని, సరళీకృత విధానంలో యూనిట్స్ ఏర్పాటుకు సహకరించాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వలన రెండో విడత లో యూనిట్స్ ఏర్పాటుకు అనుమతులు ప్రక్రియ చేపట్టినట్లు, సమయాన్ని పరిగణన లోనికి తీసుకొని ఋణాలు మంజూరు చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకులు స్వయం సహాయక సంఘాల ఋణాలు వల్ల ఆర్థిక బలోపేతం అవుతున్నట్లు విధితమే అన్నారు. ఇదే పనితీరు పునరావృతం అయితే మెరుగైన పనితీరు చూపే బ్యాంకులకు, ప్రభుత్వ రంగం బ్యాంకులకు ఆయా ఋణలను, గృహ సంబంధ రుణాలను డైవర్ట్ చెయ్యడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిసెంబర్ 2024 నాటికి పూర్తి అయిన వార్షిక ప్రణాళిక ప్రకారం 3 వ క్వార్టర్ నాటికి కౌలు రైతుల సీసీఆర్సి 15469 కి ఋణాలు ఇచ్చినట్లు చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 320 కోట్ల రుణాలకు గాను, కేవలం 148 కోట్లు మాత్రమే ఇచ్చారని అన్నారు. పశు కిసాన్ యూనిట్స్ గ్రౌండింగ్ పై పశు సంవర్ధక ఫీల్డ్ స్టాఫ్ క్షేత్ర స్థాయిలో బ్యాంకులకు వెళ్ళి బ్యాంకు వారి నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. పశు కిసాన్ కార్డుల కోసం 12,871 దరఖాస్తు లకి గాను 6695 దరఖాస్తులు స్వికరించగా 1116 కు మాత్రమే బ్యాంకుల నుంచి మంజూరు ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. 5060 పెండింగ్ ఉండడం పై బ్యాంకుల వారి ప్రోగ్రెస్ పై వివరణ కోరారు. సమావేశంలో డిసిసి కన్వీనర్ డి జి ఎమ్ ఏ.విశ్వేశ్వర రావు, నాబార్డు ఏజీఎమ్ వై ఎస్ నాయుడు, జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి, ఎల్ డి ఎమ్ డివి ప్రసాద్ , ఇతర జిల్లా అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# మార్చి 22 నుంచి పామ్ పాంట్ పనులకు శ్రీకారం..

**జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి..**
**జిల్లాకి లక్ష్యం 1500 పామ్ పాంట్ లు లక్ష్యం..**
**జూన్ నెలాఖరుకి పూర్తి చేసేలా చర్యలు..**
**ఉపాధి హామీ పనులు నాణ్యత, నిబద్ధత కలిగి ఉండాలి..**
**అధికారులకు కలెక్టర్ దిశ నిర్దేశం..**
**పల్లె పండుగ పనుల పురోగతిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్..**




**రాజమహేంద్రవరం, మార్చ్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** "పామ్ పాంట్" (సాగునీటి చెరువులు) లని పంట సంజీవిగా తీర్చిదిద్దాలని, మార్చి 29 నుంచి గుంతలు లేని రహదారుల అభివృద్ధి పనులు పండుగా వాతావరణంలో వారోత్సవాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే. పవన్ కళ్యాణ్ సంకల్పం అనుసరించి జిల్లా స్థాయి లో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. శుక్రవారం అమరావతి నుంచి పల్లె పండుగ పనుల పురోగతిపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, డ్వామా పిడి ఎమ్. నాగమల్లేశ్వర రావు, ఎపిడి ఎస్. రామ్ ప్రసాద్, డి ఈ శ్రీరామకృష్ణ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, గుంతలు లేని రహదారుల అభివృద్ధి పనులు చేపట్టడం లో భాగంగా జిల్లాలో 662 పనులను ప్రతిపాదించి 118.72 కిలో మీటర్ల మేర సీసీ రహదారుల అభివృద్ధి నిర్మాణ పనులను ఉపాధిహామీ పథకం కింద చేపట్టినట్లు చెప్పారు. అందులో భాగంగా 120 కిలో మీటర్లు మేర రహదారులను లక్ష్యాలను మించి అభివృద్ధి పనులు పూర్తి చేసామన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రతిపాదించిన పనులని అనుసరించి, వొచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఉపాధిహామీ పథకంలో భాగంగా మరో 80 కిలో మీటర్ల మేర రహదారి అభివృద్ధి పనులను చేపట్టేందుకు తగిన ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు.మార్చి 22 వ తేదీన ఫామ్ పాంట్స్ పనులకు శ్రీకారం చుట్టడం పై ప్రత్యేక ప్రణాళిక అమలు చెయ్యాలని ఆదేశించారు. జిల్లాకు నిర్దేశించిన 1500 లక్ష్యాలను సాధించేందుకు యిప్పటి వరకూ 893 మేర (59 53 శాతం ) యూనిట్స్ చెందిన పరిపాలన ఆమోదం కోసం మంజూరు ఉత్తర్వులు జారీ చేసామన్నారు. మిగిలిన లక్ష్యాలను సాధించేందుకు క్షేత్ర స్థాయి అధికారులు తగిన ప్రతిపాదనలని అందచేయాలని పేర్కొన్నారు. జూన్ నెలాఖరు నాటికి జిల్లాకి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక అందచెయ్యాలన్నారు. ఫామ్ పాంట్స్ పంట సంజీవులుగా అభివృద్ధి చెయ్యాల్సి ఉంటుందన్నారు. ఉపాధిహామీ పథకం పనులను సమర్ధవంతంగా చేపట్టడం ద్వారా జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రత్యేక గుర్తింపు పొందడం సాధ్యం అయిందన్న ఉప ముఖ్యమంత్రి వాక్యాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టరు పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలు, నిబద్ధత కలిగిన పనితీరు తో కూడిన ఉపాధి హామీ పథకం పనులని క్షేత్ర స్థాయిలో ప్రతిపాదించేలా పనుల పురోగతి ఉండాలని కలెక్టర్ ప్రశాంతి స్పష్టం చేశారు.

## బద్వేల్ రూరల్ సీఐ నాగభూషణ్‌కు మహోన్నత సేవా పథకం



**బద్వేల్ మార్చి 21 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న %వీ%. నాగభూషణ్ గారికి, ఈ ఏడాది తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు ఈ రోజు ప్రకటించిన ఉగాది పురస్కారములలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ మహోన్నత సేవా పథకమును ప్రకటించినారు. ఈ మహోన్నత సేవా పథకమును ఈ ఏడాది నవంబరు 1 వ తేదీన అమరావతిలో జరిగే ఆంధ్ర రాష్ట్ర అవతరణ ఉత్సవములలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా శ్రీ %వీ%. నాగభూషణ్, ఇన్స్పెక్టర్ గారు అందుకోనున్నారు. శ్రీ %వీ%. నాగాభుషణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖలో నిస్వార్ధముగా చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేయటము జరిగినది. గతంలో చిత్తూరు జిల్లా చంద్రగిరి పోలీస్ స్టేషన్, నంద్యాల జిల్లా ఆత్మకూరు రూరల్, కడప జిల్లా పులివెందుల అర్బన్, మైదుకూరు రూరల్, కడప తాలూకా %ఖూా% ,ఇంటలిజెన్స్, %=ా% టాస్క్ ఫోర్సు లలో సమర్ధవంతంగా పనిచేసి అనేక రివార్డులు,అవార్డులు పొందారు. ప్రస్తుతం బద్వేల్ రూరల్ సర్కిల్ నందు డ్యూటీ చేయుచున్నారు. సీఐ నాగభూషణ్ గారికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీసు మహోన్నత సేవా పథకం రావడము పట్ల మైదుకూరు డి.ఎస్.పి. జి. రాజేంద్ర ప్రసాద్ గారు అభినందనలు తెలిపినారు.

## సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన టిడిపి దళిత నాయకులు



**గుంతకల్లు మార్చి 21 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాలు మేరకు గుంతకల్లు మండలం టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి సూచనలతో శుక్రవారం తెలుగు దేశం దళిత నాయకుల ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి అసెంబ్లీ లో ఎస్సీ వర్గీకరణ చట్టం చేసి కేంద్రానికి పంపించిన శుభ సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్య క్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు జింకల జగన్నాథ్, గుంతకల్లు నియోజక వర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు చికెన్ జగన్, టిడిపి నాయకులు నగర డోన రవి కుమార్,ఎల్లప్ప, ఓ. చంద్రయ్య,అశోక్ కుమార్, మాల రంగ,కరెంట్ విజయ్, వీరేష్, శ్రీరాములు, చింతకుంట శ్రీనివాసులు, మద్దిలేటి, నెలగొండ ఓన్నూరు, కుళ్లాయప్ప, సర్పంచ్ రామాంజినమ్మ, టిడిపి కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## బద్వేల్ పట్టణంలో ఘనంగా ముఖ్యమంత్రి మనవడు దేవాన్ష్ జన్మదిన వేడుకలు



**బద్వేల్ మార్చి 21 (ప్రజా జ్యోతి న్యూస్)** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా బద్వేల్ పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక కేక్ కట్ చేపించి వారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ మంత్రి లోకేష్ కుమారుడు నారా దేవాన్ష్ జన్మదినోత్సవం పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం సంతోషకరమన్నారు, వారు ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో భవిష్యత్తులో తండ్రికి తగ్గ తనయుడిగా రాజకీయంగా ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు. పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## నేడు జరగాల్సిన సమీక్ష సమావేశం వాయిదా ..

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు



**జంగారెడ్డిగూడెం, మార్చి 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** నేడు ఏలూరులో జరగాల్సిన ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం కొన్ని అనివార్య కారణాల వలన వాయిదా వేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు విస్సంపల్లి సిద్దు మాదిగ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు .జిల్లాలో ఉన్న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల కార్యకర్తలు నాయకులు ఈ విషయాన్ని గ్రహించాలని సిద్దూ మాదిగ ఆ ప్రకటనలో తెలిపారు .త్వరలో సమావేశం తేదీని ప్రకటిస్తామని విస్సంపల్లి సిద్దు మాదిగ తెలిపారు.

# పురపాలక సంఘ పరిధిలో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు..





తెల్లవారుజాము నుంచే కమిషనర్ పర్యటన..
పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కమిషనర్..
ప్రధాన రహదారుల్లో చెత్త నిల్వ లేకుండా చూడాలి..
పారిశుద్ధ్య కార్మికులకు,కమిషనర్ ఆదేశాలు..

**బాపట్ల, మార్చి 21 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని వార్డుల లో శుక్రవారం తెల్లవారుజాము నుండే మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి పర్యటించారు. కలెక్టరేట్ రోడ్డు లో పారిశుధ్య కార్మికుల హాజరు పట్టికను తనిఖీ చేశారు. చీలురోడ్డు వద్ద రహదారికి ఇరువైపులా పారిశుధ్యాన్ని పరిశీలించారు. ప్రధాన రహదారుల లో ఎక్కడ కూడా చెత్త నిలువలు లేకుండా చూడాలని అన్నారు. వార్డుల లో డోర్ టు డోర్ కలెక్షన్ తప్పనిసరిగా చేయాలన్నారు.పారిశుధ్యం విషయం పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. అనంతరం వార్డుల లో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న డ్రైనేజీల పూడిక తీత పనులను పిల్లలమర్రివారి వీధి లో పరిశీలించారు. ప్రత్యేక పూడిక తీత పనులను పట్టణం మొత్తం చేపట్టేలా పనులను వేగవంతం చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. అక్బర్ పేట లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను పరిశీలించారు. పాఠశాలనందు వద్ద పారిశుధ్యాన్ని మరియు వంటశాలలను పరిశీలించారు.సూర్యలంక రోడ్ లోని అన్న క్యాంటీన్ పరిశీలించిన ఆయన క్యాంటీన్ బయట పారిశుధ్య పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం చెంగల్ రాయుడు తోట స్మశాన వాటికను పరిశీలించారు. ఈస్టర్ పర్వదినం సమీపిస్తున్నందున స్మశాన పరిసరాలను బాగు చేయాలని ఐదు గ్రామాల పెద్దలు కమిషనర్ ని కోరారు. వెంటనే స్మశాన పరిసరాలను బాగు చేయాలని సంబంధిత సిబ్బందికి కమిషనర్ ఆదేశించారు.వారి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు సి.హెచ్.కరుణ, డి.శ్రీనివాసరావు పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

# కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై పునరాలోచించాలి..



**బాపట్ల, మార్చ్ 21 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** గత సంవత్సరం ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఎస్సీ ఎస్టీ వర్గీకరణ చేసుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వానికి అధికారాన్నిస్తూ ఒక తీర్పుని వెలువడించింది అని, అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయాలని ఏకసభ్య కమిషన్ రాజీవ్ మిస్రా ని ఏర్పాటు చేసినట్లు సీనియర్ దళిత నాయకుడు, అంటరానితన నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చారువాక పేర్కొన్నారు. అయితే ఆయన 13 జిల్లాల్లో పర్యటించి కేవలం ఎస్సీ కులంలో ఉన్న మాదిగల విన్నపాలే తీసుకుని మాలలకు అన్యాయం చేయాలని కుట్ర చేసినట్టుగా మాకు అర్థమవుతుంది అని అన్నారు. ఆయన బాపట్ల లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011 జనాభా లెక్క ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పటం మరి ఇప్పుడు వరకు దళితుల్లో బిడ్డలు పుట్టలేదా జనాభా అభివృద్ధి జరగలేదా అని ప్రశ్నించారు. ఈ సమావేశానికి దళిత బహుజన సంఘాల నాయకులు హాజరయ్యారు. డాక్టర్ చారువాక మాట్లాడుతూ 2011 తర్వాత ఆంధ్రప్రదేశ్ లో జనాభా లెక్కలు తీయలేదని జనాభా లెక్కలు తీయకుండా కులగణ జరక్కుండా ఎలా వర్గీకరిస్తారు అని ప్రశ్నించారు. ఒకసారి కూటమి ప్రభుత్వం పునరాలోచించి దళితవాడలోని ఇంటింటికి తిరిగి జనాభా లెక్క తీసి ఎస్సీలో పేదరికం అనిపిస్తున్న వారు ఎవరు ఆర్థికంగా బలపడ్డ వారెవరు అని సర్వే చేసి అప్పుడు వర్గీకరించాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం మాలా మాదిగల మధ్య వివాదాన్ని సృష్టించి వాళ్ళ రాజకీయాల్ని పబ్బం గడుపుకోవడమేనని చారువాక అన్నారు. జై భీమ్రావు పార్టీ బాపట్ల నియోజకవర్గ కన్వీనర్ కొచ్చెర వినయ్ రాజ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పనిగట్టుకుని మాల మాదిగలని అణచివేసే కుట్ర ఎస్సీ వర్గీకరణ అని ఆయన అన్నారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీలను అణచివేయాలని చూస్తే బి.ఎస్.పి అధినేత కుమారి మాయావతి ఎస్సీల్ని వర్గీకరించడం అంటే వారిని మరింత అణచి వేయడమే అని ఆమె అన్నారని, బీఎస్పీ పార్టీ తరపున ఎస్సీ వర్గీకరణ ను వ్యతిరేకిస్తున్నామని ప్రకటించారు. రాష్ట్ర మాలమహానాడు అధికార ప్రతినిధి శీలం రోజున బాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రావడానికి మాలలు ఎంతో దోహదపడ్డారని ఆరోజు మాల సంఘాలు అందరం కూడా కలిసి చంద్రబాబు నాయుడుకి మద్దతు ప్రకటించామని ఈరోజు ప్రభుత్వం ఇలా ఎస్సీలను వర్గీకరించటం సరైనది కాదని ఆయన అన్నారు. కార్యక్రమంలో గుద్దే రాజారావు, గొర్రెముచ్చు వందనం, డాక్టర్ కాగిత వరప్రసాద్, పర్రే కోటయ్య, కొరగంటి శ్యాము, జోగి ప్రసంగి, తురిమెళ్ళ అమ్మేశ్వరరావు, పేర్లి కాంతారావు, రేగులగడ్డ చంద్రశేఖర్, దాసి నాగేశ్వరరావు, దళిత నాయకులు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వహించాలి..





బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి..
సిబ్బంది సమస్యలు పరిష్కారానికి కృషి..
ఎస్కార్ట్ విధులు లో అప్రమత్తంగా ఉండాలి..
విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదు..

**బాపట్ల, మార్చ్ 21 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** పోలీస్ సిబ్బంది విధులు అంకిత భావంతో నిర్వహించాలని బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి హితవు పలికారు. సిబ్బంది ఎస్కార్ట్ విధులలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన అన్నారు. బాపట్ల జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జిల్లా పోలీస్ సిబ్బంది నిర్వహించిన కవాతును జిల్లా ఎస్పీ తుషార్ డూడి శుక్రవారం వీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించమన్నారు. సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని ఎస్పీ పేర్కొన్నారు. ఇబ్బంది శాఖా పరంగా సమస్యలు ఉంటే స్వయంగా చెప్పండి, వాటి పరిష్కరానికి కృషి చేస్తానని ఎస్పీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. పోలీస్ సిబ్బందికి వున్న శాఖాపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

పోలీస్ శాఖ నిర్వహించే విధులలో ప్రిజనర్ ఎస్కార్ట్ విధులు కీలకమైనవన్నారు. ఎస్కార్ట్ విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. విధులలో నిర్లక్ష్యం వ్యవహరించినా, ప్రలోభాలకు లోనైన ఉపేక్షించబోమని హెచ్చరించారు. పోలీస్ శాఖ ప్రతిష్ట భంగం వాటిల్లే విధంగా సిబ్బంది వ్యవహరిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. క్రమశిక్షణ అనేది పోలీస్ శాఖకు పునాది రాయి లాంటిదన్నారు. పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో మెలుగుతూ పై అధికారుల ఆదేశాలకు అనుగుణంగా విధులు నిర్వహించాలన్నారు. పోలీస్ ఉద్యోగ నిర్వహణ క్లిష్టతరమైనదని, అంతే భాద్యతాయుతమైనదని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో అహర్నిశలు కృషి చేసే పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. విధినిర్వహణలో శాఖ పరంగా ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న పలు సమస్యలను సిబ్బంది వివరించగా వెంటనే ప్రతి సమస్య గురించి కూలంకషంగా చర్చించి సంబంధిత అధికారులను సమస్యలను పరిష్కారం చేయాలని ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో ఏ.ఆర్.డి.ఎస్.పి విజయసారది, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లాలోకి ప్రవేశించిన సిఐఎస్ఎఫ్ సైకిల్ ర్యాలీ...

**ఘన స్వాగతం పలికిన జిల్లా పోలీస్ అధికారులు...**





**బాపట్ల జిల్లా మార్చి 21( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** సిఐఎస్ఎఫ్ రైసింగ్ డే ని పురస్కరించుకొని కలకత్తా నుండి కన్యాకుమారి వరకు విశాఖపట్నంలోని సిఐఎస్ఎఫ్ సిబ్బంది మార్చి 10 న సైకిల్ ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ శుక్రవారం పెనుమూడి వారధి వద్ద బాపట్ల జిల్లాలోకి ప్రవేశించింది. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు సిఐఎస్ఎఫ్ సిబ్బందికి ఘన స్వాగతం పలికి దారి పొడవున తగిన ఏర్పాట్లు చేసినారు. యువత మాదకద్రవ్యాలకి దూరంగా ఉండాలి అనే నినాదాలతో ప్రజలను చైతన్య పరుస్తూ ర్యాలీ నిర్వహిస్తున్నారు. కలకత్తా నుండి కన్యాకుమారి వరకు తీర ప్రాంత భద్రత, భేటీ బచావో బేటి పడావో, ఫిట్ ఇండియా, శుభ్రత పరిశుభ్రత, యువత మాదకద్రవ్యాలకి దూరంగా ఉండాలి అనే ఈ ఐదు నినాదాలతో వారు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రతిరోజు 150 కిలోమీటర్ల వరకు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ ర్యాలీలో మొత్తం 85 మంది సభ్యులలో ఉన్నారు. వీరిలో 8 మంది మహిళలు కూడా ఉన్నారు. బాపట్ల జిల్లాలో దారి పొడవునా ప్రజలు సాదరంగా ఆహ్వానం పలకడంతో పాటు కావాల్సిన ఏర్పాట్లు చేసి కార్యక్రమానికి ప్రోత్సాహం అందించిన జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ కి విశాఖపట్నంలోని హెచ్పీసీఎల్ విఆర్ వైజాగ్ కమాండెంట్ హర్షిత్ దైవానంద్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పి అభిషేక్ బాపట్ల రూరల్ సర్కిల్, రూరల్ స్టేషన్, పట్టణ స్టేషన్ సిఐలు ఇతర పోలీసు అధికారులు, డిఆర్ఓ గంగాధర్ గౌడ్ బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 16 నమోదు..

**రాజమండ్రి, మార్చ్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వాహదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాలతో రాజమహేంద్రవరం ట్రాఫిక్ ఇన్చార్జి డిఎస్పి కే రమేష్ బాబు సారథ్యంలో, రాజమహేంద్రవరం పట్టణంలో, రోడ్ యాక్సిడెంట్లను తగ్గించాలని ఉద్దేశంతో రాజమహేంద్రవరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి త్రాగి వాహనం నడుపుతున్న వారిపై 16 కేసులు నమోదు చేశారు. వాహన తనిఖీలలో భాగంగా, తాగి వాహనం నడిపిన వాహనదారులను న్యాయస్థానంలో హాజరు పరచగా వాహనదారులకు మూడవ ఏ జె ఎఫ్ సి మెజిస్ట్రేట్ శ్రీమతి సి. రమ్య మొత్తం 16 మంది కి శిక్ష లు విధించారు. 10 మందికి ఒక్కొక్కరికి 10,000 రూపాయలు చొప్పున లక్ష రూపాయలు జరిమాన విధించారు. అదేవిధంగా నలుగురికి మూడు రోజులు చొప్పున, ఇద్దరికి రెండు రోజులు జైలు శిక్ష విధించారు.

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు..

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్..**



**విజయనగరం, మార్చి 21 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ప్రత్యేకంగా శుక్రవారం "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది సమస్యల పట్ల ఎస్పీ సానుకూలంగా స్పందించారు. పోలీసు సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపడతానన్నారు. విజయనగరం జిల్లా పోలీసుశాఖలో వివిధ హెరీదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలో "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించుటలో భాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలోని తన చాంబరులోకి పిలిచి, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. సిబ్బంది విజ్ఞాపనలు పరిశీలించిన జిల్లా ఎస్పీ, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. పోలీసు సిబ్బంది తెలిపిన వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను జిల్లా ఎస్పీ స్వయంగా పుస్తకంలో నోట్ చేసుకొని, వాటి పూర్వాపరాలు పరిశీలించి, పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు చేపడతానని ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

## ప్రజారోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా..

మంత్రి గొట్టిపాటి రవికుమార్..
కోట్లాది రూపాయిల సీఎంఆర్ఎఫ్ నిధులతో పేదలకు అండ..
నియోజకవర్గ స్థాయిలో సాధికార సారథుల సేవలు భేష్..
క్షేత స్థాయి పర్యటనలతోనే టీడీపీ బలోపేతం..
80 మందికి సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత..



**బాపట్ల జిల్లా, మార్చి 21 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రజారోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా ఇచ్చిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గం సంతమాగులూరు లో మంత్రి గొట్టిపాటి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన ప్రజావేదిక నిర్వహించారు. ముందుగా 80 మంది లబ్ధిదారులకు 39 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. వీటితో పాటు 9 లక్షల విలువైన ఎల్వోసీలను ఇద్దరికి అందజేశారు. అనంతరం ప్రజా వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యలను తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ అనారోగ్య సమస్యల వల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితులు తల్లకిందులవుతాయని, ఆస్పత్రుల ఖర్చులతో కొన్ని కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతాయిని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత బడుగు, బలహీన, అల్పాదాయ వర్గాల ఆరోగ్య రక్షణకు చర్యలు చేపట్టామని వివరించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వందలాది మందికి ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోనే ఇప్పటి వరకు 439 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి చేకూరిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు.

**సాధికార సారథులతో పార్టీ బలోపేతం..**

తెలుగుదేశం పార్టీని బలోపేతం దిశగా సాధికార సారథులు మరింత కృషి చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలో సాధికార సారథులు పార్టీ గెలుపుకు ఎంతో కృషి చేశారని ప్రశంసించారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ అవసరమో వారికి తెలుసని చెప్పారు. పథకాలు అందని వారికి, సీఎంఆర్ఎఫ్ అవసరమైన వారిని సాధికార సారథులే గుర్తించి వారికి లబ్ధి చేకూర్చాలన్నారు. నియోజకవర్గంలో ఉన్న మొత్తం 4,500 మంది సాధికార సారథులను పార్టీ సభ్యులు కూడా సమన్వయం చేసుకుని గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. నెలలో ఒక రోజు అందరూ కలిసి సమావేశం అయ్యి అన్ని విషయాలూ చర్చించాలని చెప్పారు. అదే విధంగా సాధికార సారథులను ఎవరూ తక్కువ చేయకూడదని, గత ఎన్నికల్లో వారంతా క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించారని గుర్తు చేశారు. ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తే తెలుగు దేశం పార్టీకి ఎదురు ఉండదని తెలిపారు.

# డ్రగ్స్ నియంత్రణకు డివైఎఫ్ఐ కృషి అభినందనీయం: ఎక్సైంజ్ సి.ఐ సీతారామిరెడ్డి




**బద్వేల్ మార్చి 21 (ప్రజా జ్యోతి న్యూస్)** మార్చి 21వ తేది నాడు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) కడప జిల్లా కమిటీ ముద్రించిన మాదక ద్రవ్యాల నివారణ పోస్టర్స్ ను డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బద్వేల్ మార్కెట్ యార్డ్ ఆవరణంలో ఉన్న ఎక్సైంజ్ కార్యాలయం నందు ఎక్సైంజ్ సి.ఐ బి.సీతారామిరెడ్డి గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బద్వేల్ ఎక్సైజ్ సి.ఐ బి.సీతా రామిరెడ్డి గారు మాట్లాడుతూ.... యువత మత్తు,మాధక ద్రవ్యాల వంటి జోలికి వెళ్ళవద్దని వాటికి దూరంగా ఉండాలన్నారు. యువత ఇటువంటి వాటి మోజులో పడి చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని,ఇప్పటికే జిల్లాలో గంజాయి మత్తుపదార్థాల వంటి వాటిని అరికట్టడానికి పోలీస్ మరియు ఎక్సైంజ్ డిపార్ట్మెంట్లు ఉక్కు పాదం మోపాయాని, యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా మంచి మార్గంలో నడిచి మంచి భవిష్యత్ వైపు అడుగులు వేయాలని, డ్రగ్స్ రహిత జిల్లాగా నిర్మిద్దామని, యువత డ్రగ్స్ రహిత ఉద్యమంలో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. డ్రగ్స్ నివారణకై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ యువజన సంఘానికి నాయకత్వానికి అభినందనలు తెలియజేస్తూ ఇటువంటి మత్తు పదార్థాల వంటి వాటిని అమ్మినవారిపై కఠిన శిక్షలు అమలు చేయబడునని యువత తమ ఉజ్వాల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఆ మాయలో పడవద్దని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ నాయకత్వం ఇటువంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని భవిష్యత్తులో యువతకు అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించి యువతను చైతన్యవంతం చేయాలని కోరారు.డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ... యువతను డ్రగ్స్ మత్తు పదార్థాల వంటి చెడు వ్యసనాల వైపు నుండి మంచి మార్గం వైపు నడపడం కోసం డివైఎఫ్ఐ యువజన సంఘం అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి వంటి వాటికి యువత అలవాటు పడి నిండు జీవితాన్ని భావితరాల యువత నాశనం చేసుకుంటున్నారని, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తే ఇటువంటి వాటిపైకి ఆలోచన ఉండదన్నారు. నిరుద్యోగ సమస్యతో యువత వలసలు పోతున్నారని మరికొందరు మొబైల్స్ లో పబ్జి లాంటి ఆన్లైన్ గేమ్స్ కు బానిస అవడం మరికొందరు మత్తు పదార్థాలకు బానిసవుతున్నారని, ఇది ఎక్కువగా ఈ మధ్యకాలంలో చదువుకుంటున్న విద్యాసంస్థల కేంద్రాలుగా డ్రగ్స్, గంజాయి వంటివి నడుస్తున్నాయన్నారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మిస్తే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తద్వారా ఈ ప్రాంతం అభివృద్ధితోపాటు యువత చెడు వ్యసనాల వంటి వైపు వెళ్లకుండా ఉండే అవకాశం ఉంటుందన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరం పాటు పడదామని దీనికి యువత మొత్తం కలిసి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైంజ్ ఎస్.ఐ గౌస్ బాష, హెడ్ కానిస్టేబుళు నారాయణరెడ్డి, గురయ్య, డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష-కార్యదర్శులు యస్.కె.మస్తాన్ షరీఫ్, యస్.కె.ఆదిల్, రూరల్ అధ్యక్షులు ముడుమాల ఓబుల్ రెడ్డి ,పట్టణ ఉపాధ్యక్షులు యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం తో అధిక దిగుబడులు





**– మండల స్థాయి కెవిపి సమన్వయ సమావేశం**

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో మండల స్థాయిలో వ్యవసాయశాఖ, వెలుగు, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది తో శుక్రవారం నాడు కన్వర్జెన్సీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి బాబ్జి , వెలుగు ఏపీఎం జి. శ్యామల రావు , ఎన్.ఎఫ్. ఏ గోవింద రెడ్డి, సిబ్బంది అందరూ కలిసి 2025 గ్రామ స్థాయి రైతులు ప్రకృతి వ్యవసాయం ప్రణాళిక ఏ విధంగా చేయాలి,రైతులను ఏ విధంగా భాగస్వామ్యం చేయాలి అనే అంశాలపై తగు సలహాలు సూచనలు అందజేశారు. నేలతల్లి వీడియో వేసి అవగాహన కల్పించారు. సప్త సూత్రాలు, సార్వ త్రిక సూత్రాలు వివరించారు. ఈ సందర్భంగా ఏ. ఓ బాబ్జీ మాట్లాడుతూ రసాయన పురుగుల మందులు , ఎరువులు వాడటం ద్వారా ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు.రైతులు పంట సాగులో సేంద్రీయ ఎరువులు , ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో తయారు చేసిన కషాయలు వాడటం వల్ల భూసారం పెరిగి అధిక దిగుబడులు పొందవచ్చునని సూచించారు. ప్రకృతి వ్యవసాయం ఒక ఉద్యమంగా గ్రామస్థాయిలో వెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం వెలుగు ఏపిఎం శ్యామల రావు మాట్లాడుతూ మహిళా స్వయం శక్తి సంఘాల సభ్యురాల్లు ప్రతీ ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. పెరిట తోటల కోసం, నవధాన్యాలు సాగు కావలసిన ఆర్థిక సహాయ సహకారాలు చేస్తామని తెలియజేశారు. అలాగే వ్యవసాయ విస్తరణ రైతు సేవ కేంద్రం ద్వారా ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాన్ని ముందుకు తీసువెళ్లేలా అందరం కలిసి కృషి చేస్తామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం జిల్లా ట్రైనర్ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం సార్వత్రిక సూత్రాలు గురించి విపులంగా వివరించారు. నేచురల్ ఫార్మింగ్ మాస్టర్ ట్రైనర్ కంబపు కృష్ణ కార్యక్రమంలో ఆవశ్యకత, సప్త సూత్రాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వై భాస్కర రావు , హైమావతి, మల్లేష్, రవి, మండల సమాఖ్య అధ్యక్షులు పైడి అరుణ వి ఓ ఏ లు, వి. ఏ.ఏ లు, వి. ఓ .బి లు ప్రకృతి వ్యవసాయ గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక

**రాష్ట్ర అధ్యక్షులుగా బొల్లు రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి గా కె.శ్రీనివాస్..**





**పెదవేగి, మార్చి 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** విజయరాయిలో జరిగిన కోకో రైతుల రాష్ట్ర సదస్సులో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా బొల్లు రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి గా కె.శ్రీనివాస్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా ఎస్.గోపాలకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బోళ్ల సుబ్బారావు (పశ్చిమగోదావరి), పానుగంటి అచ్యుతరామయ్య (ఏలూరు), ఉప్పుగంటి భాస్కరరావు (కోనసీమ),గుదిబండి బండి వీరారెడ్డి (ఏలూరు), మార్ని శ్రీనివాసరావు (తూర్పుగోదావరి) సహాయ కార్యదర్శులుగా ఉప్పల కాశీ (తూర్పుగోదావరి), కొసరాజు రాధాకృష్ణ (ఏలూరు), కొప్పిశెట్టి ఆనంద వెంకటప్రసాద్ (కోనసీమ), కోశాధికారిగా జాస్తి కాశీ బాబు (ఏలూరు) మరో 35 మందితో రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు.

విజయరాయిలోని సీతారామ కళ్యాణ మండపంలో నూతన కమిటీ ఎన్నిక అనంతరం జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులు బొల్లు రామకృష్ణ, కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కోకో రైతుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం కృషి చేస్తుందని చెప్పారు. కోకో రైతులు అందరూ సంఘటితం కావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వివరించారు. ఇప్పటికే కోకో రైతుల సమస్యలను ప్రభుత్వం ముందు ఉంచామని, రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ కోకో రైతుల సంఘం ప్రతినిధులతో చర్చలు జరిపారని చెప్పారు. అయితే గింజలు కొనుగోలు సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. కంపెనీలు తక్కువ ధరకు గింజలు కొనుగోలు చేయడం వలన కోకో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర కోకో రైతుల సదస్సులో సమస్యలపై తీర్మానాలు ఆమోదించి కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. 24, 25 తేదీల్లో కోకో సాగు చేస్తున్న అన్ని జిల్లాల్లో జరుగుతున్న ధర్నాలు, రాస్తారోకో కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## సమాజంలో ఆర్థిక అసమానతలను తొలగించాలి

**ప్రతీ ఒక్కరూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలను పాటించాలి**

**జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్ర మోహన్**



**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్ :** సమాజంలో ఉన్న ఆర్థిక అసమానతలను తొలగించేందుకు ప్రతీ ఒక్క జనసైనికుడు కృషి చేయాలని జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్ర మోహన్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు శ్రీకాకుళం లో జనసేన ఉమ్మడి జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ బలోపేతం కోసం , ఆరు ముఖ్యమైన అంశాలను సభలో ప్రవేశ పెట్టి తీర్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చంద్రమోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశానుసా రం ప్రతీ ఒక్కరు పని చెయ్యాలని పేర్కొన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తొలిగించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న , నీతి, నిజాయితీ, నిబద్ధత, చిత్తశుద్ధి కలిగిన ఏకైక నాయకుడు పెట్టిన జనసేన పార్టీ జండా ఆవిష్కరణ లు ప్రతి గ్రామాల్లో అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు పాత్రుని పాపారావు, గర్భాన సత్తి బాబు, భూపతి అర్జున్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కూరాకుల యాదవ్, సంతోష్ పండా, యూపి రాజు, జిల్లా కార్యదర్శిలు కోరుకొండ మల్లేశ్వరరావు, అంపోలు హరీష్ కుమార్ శ్రీకాంత్, మజ్జి భాస్కర్, తాలాబత్తుల పైడిరాజు, కొంచాడ చిన్నంనాయుడు, వడ్డాది శ్రీనివాసరావు, సలాసన షణ్ముఖరావు, బొంతు విజయక్రిష్ణ, పల్లి కోటేశ్వరరావు, జిల్లా సంయుక్త కార్యదర్శిలు వారాది వరలక్ష్మి, కీర్తి సుశీల, దాసరి బలరాం, ఇసాయి వేంకటేష్, మహ్మద్ రఫీ, చిట్టి భాస్కర్, వజ్రగడ రవికుమార్జానీ, అనపాన జనార్దన్ రెడ్డి, కొంద్ర వరప్రసాద్, గొట్టా హరిప్రసాద్, సైలాడ జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ లకు కనీసవేతనంరూ. 26000 వేలు ఇవ్వాలి. సిఐటియు.





ఆశా వర్కర్లకు కనీసవేతనం రూ 26000 ఇవ్వాలని లీడర్ కంకిపాటి విజయలక్ష్మి అన్నారు.ఆశా వర్కర్స్ అండ్ ఫెసిలిటేటర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంఘం పిలుపుమేరకు సిద్ధాంతం పిహెచ్సి వద్ద శుక్రవారం ఆశా వర్కర్లు ఆందోళన నిర్వహించి మెడికల్ ఆఫీసర్ సుప్రియ కు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశా కార్యక్రమం దేశంలో ప్రారంభమై 20 ఏళ్లు పూర్తవుతుందని అన్నారు. కఠినమైన కరోనా రోజుల్లో అలుపెరుగని సేవలు అందించిన ఆశాల కష్టాన్ని ఐక్యరాజ్యసమితి కూడా గుర్తించిందన్నారు. దేశంలో పాలకవర్గాలు ఆశాల ఆరోగ్య సేవలు గుర్తించి క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ 26000 ఇవ్వాలని, పెన్షన్ మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆశా ల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు ఎస్ వెంకటేశ్వరరావు, ఆశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలను పెంపొందించేందుకు నీటి కుంటలు

**మండలంలో సుమారు 200 తగ్గకుండా నీటికుంటలు చేపట్టాలి**

**ఎంపిడిఓ మన్మథ రావు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** భూగర్భ జలాలను పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పంట సంజీవని ( నీటి కుంటలు ) త్రవ్వకాలకు శ్రీకారం చుట్టిందని ఎంపిడిఓ ఎం మన్మథ రావు అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏ .పి. ఓ పైల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో వ్యవసాయ , ఉద్యానవన శాఖ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మన్మథ రావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.ఈ సందర్భంగా పొందూరు మండలానికి సంధించి 200 నీటి కుంటలను నిర్మించేలా చర్యలు చేపట్టాలన్నారు. వీటికి సరైన స్థలాలను ,రైతులను వెతికే భాధ్యత వ్యవసాయ , ఉద్యానవన శాఖ అసిస్టెంట్లదనిపేర్కొన్నారు. ఒక్కొక యూనిట్ ఖర్చు సుమారు రూ. 50 వేలు ఉంటుందని,వీటి నిర్మాణాలకు ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ నిధులుకేటాయించడం జరుగుతుందన్నారు. . నీటి కుంటలు రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. నీటి కుంటలు వల్ల భూగర్భ జలాలు వృద్ధి చెందడంతో పాటు నీటి లభ్యత మెరుగ్గా ఉండటంతో రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఏపి. ఓ పైల శ్రీనివాస రావు మాట్లాడుతూ పంటపొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉంచేందుకు నీటి కుంటలు ఉపయోగపడతాయన్నారు. కుంటలు త్రవ్వకం పై ఆసక్తి ఉన్న రైతులు జాబ్ కార్డులను కాలిగి ఉండాలని లేని యెడల జాబ్ కార్డులకు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి బాబ్జీ , వ్యవసాయ , ఉద్యానవన శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## పోషకాహార లోపంపై అంగన్వాడీ లకు శిక్షణా కార్యక్రమం



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పోషణ భి పడాయి భి శిక్షణలో భాగంగా పొందూరు మండలం లోలుగు గ్రామంలో ఉపహార్ ఎన్.జి. ఓ వద్ద అంగన్వాడీ లకు రెండవ రోజు పోషకాహారం లోపం పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ.సి.డి.ఎస్ పి. ఓ అనురాధ మాట్లాడుతూ రెండవ రోజు శిక్షణ లో భాగంగా స్థూల , సూక్ష్మ పోషకాల లోపం ,వాటి ప్రాముఖ్యత ,బరువు తక్కువ గల పిల్లల పెరుగుదల వంటి అంశాలపై అవగాహన కలించడం జరిగిందన్నారు. మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పొందిన శిక్షణను కేంద్రాల్లో అంగన్వాడీ లు అమలు చేయాలన్నారు. చిన్నారులకు సరైన పోషకాలు కలిగిన ఆహారాన్ని అందించడం తో పాటు ప్రాథమిక విద్యను కూడా అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదం చేస్తుందని పేర్కొన్నారు.

## ఉచిత మెగా మెడికల్ క్యాంపు కు విశేష స్పందన




**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం పిల్లల వలస గ్రామంలో సర్పంచ్ బుడుమూరు పోలినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు కు విశేష స్పందన లభించింది.ఈ మెడికల్ క్యాంపు లో డి.ఎం.హెచ్. ఓ వారిచే కిడ్నీ సంబంధిత పరీక్షలు నిర్వహించారు. గ్రామ ప్రజలతో పాటు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చి ఉచితంగా పరీక్షలు చేయించుకున్నారు. 67 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 34 మందికి ల్యాబ్ టెస్ట్ లు చేశారు. ఈ కార్యక్రమంలో పి.ఎస్ కె.ఎల్ నాయుడు , ఎ.ఎన్.ఎం పి సుజాత , ఆశా వర్కర్ బి మాలతి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా.. అసెంబ్లీలోఏకగ్రీవ తీర్మానం చేయడం హర్షణీయం..






**ఎమ్మార్పీఎస్ జాతీయ, రాష్ట్ర నాయకులు కృతజ్ఞతలు..**
**ఎమ్మార్పీఎస్ అధినేత కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం..**

**కాకినాడ, మార్చ్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోకు సురేష్ మాదిగలు కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సీ వర్గీకరణ పై అధ్యయనానికి నియమించిన ఏక సభ్య కమిషన్ నివేదికను రాష్ట్ర క్యాబినెట్, రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేయడం హర్షనీయమని వారి పేర్కొన్నారు. బుధవారం కాకినాడ టౌన్ లోని సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు.క్యాబినెట్ తీర్మానం, మరియు రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మా నానికి అంగీకరించిన మాల, మాదిగ మంత్రులు, ఎమ్మెల్యేలు అందరికీ ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా ఎమ్మార్పీఎస్ కాకినాడ జిల్లా అధ్యక్షులు అనంతరపు రాజు మాదిగ వ్యవహరించారు.సమావేశానికి ముందుగా ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం జరిగినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కటింగ్, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 59 ఎస్సీ ఉపకులాలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం 15 శాతం రిజర్వేషన్ ను న్యాయబద్ధంగా కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.ఎస్సీ ఏ - రెల్లి ఉప కులాల ప్రజలకు 1శాతం, బి గ్రూప్ మాదిగ, ఉప కులాలకు 6.5 శాతం, సి గ్రూప్ మాల, ఉపకులాలకు 7.5 శాతం గా పంచడం జరిగిందన్నారు.ఈ విధానం అంబేద్కర్ స్ఫూర్తి కి నిదర్శనం అని తెలిపారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకొని విద్యా, ఉద్యోగ, సంక్షేమ రంగాల్లో అమలు చేయడం హర్షనీయమన్నారు.వర్గీకరణ అమలు అయ్యేంతవరకు అన్ని విభాగాల్లో ఉద్యోగ నియమకాలు నిలుపుదల చేయాలని సూచించారు.అలాగే వర్గీకరణ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్లు వెంటనే నిలువుదల చేయాలని కోరారు.ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు తీర్మానం చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోడీకి, అమిషా కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ తీర్మానాన్ని వెంటనే జాతీయ ఎస్సీ కమిషన్ అనుమతికి పంపాలని విజ్ఞప్తి చేశారు.జాతీయ ఎస్సీ కమిషన్ రిపోర్ట్ వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్ళ నుండి సుదీర్ఘ పోరాటం చేసి మాదిగ, ఉపకులాల ప్రజలను విజయ తీరాలకు చేర్చిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకి యావత్ మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఉత్తరకోస్తా జిల్లాల ఎం ఎస్ పి ఇంచార్జి ముమ్మిడివరపు చిన సుబ్బారావు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరేల్లి ఎలిషా మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కాకాడ నూకరాజు మాదిగ, జిల్లా అధ్యక్షులుఅనంతారపు రాజుమాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు వల్లూరి సత్తిబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ ముప్పిడి శ్యామ్ కుమార్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పలివెల నవీన్ మాదిగ, జిల్లా ప్రచార కార్యదర్శిదూలపల్లి వెంకటరమణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధిఅరసాడ హరిబాబు మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి. పోసపల్లి వెంకట్రావు మాదిగ, ఎమ్మార్పీఎస్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు గెడ్డం వినోద్ మాదిగ, కోనసీమ అధ్యక్షులు. సవరపు భైరవమూర్తి,విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులుమేడపాటి బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు రాష్ట్ర శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం పొందినందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మాదిగ దండోరా నాయకులు



**గుంతకల్లు మార్చి 21 (ప్రజా జ్యోతి):** స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్దనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు రాష్ట్ర శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం పొందినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కి మరియు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కి రాష్ట్ర మంత్రివర్గానికి సహకరించిన ఎమ్మెల్యేలు అందరికీ పేరుపేరునా మాదిగ దండోరా తరపున కృతజ్ఞతలు తెలుపుచున్నా ము ఎస్సీ వర్గీకరణ బిల్లు కేంద్రంలో గౌరవ సుప్రీంకోర్టు ద్వారా తీర్పు రావడానికి సహకరించిన భారత ప్రధానమంత్రి గౌరవ నరేంద్ర మోడీ కి మాదిగ జాతి తరపున ధన్యవాదములు తెలుపుతున్నాము అంతేకా కుండా మాదిగలకు ఎస్సీ ఉప వర్గీకరణ ఫలాలు అందించా లని గౌరవ మందకృష్ణ మాదిగ 1994 జులై 7న 20 మంది యువకులతో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని ఏర్పరిచి 30 ఏళ్లుగా సుదీర్ఘమైన పోరాటం చేసి ఎన్నో అడ్డంకులను అధిగ మించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లపై పోరాటం చేసిన మాదిగ అమరవీరులకు ఎస్సీ వర్గీకర ణ విజయం అంకితం, అదేవిధంగా మాదిగ కుల పెద్దలు గౌరవనీయులు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్జే ప్రకాష్ మాదిగ 2010 లోనే సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ కోసం రేవు పిటిషన్ వేసిన వ్యక్తి ఆంధ్రప్రదేశ్ నుంచి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని గౌరవ సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం వలన మాదిగ జాతి యావత్తు మాదిగ కులస్తులందరూ పోరాటం నడిపిన పెద్దలకు అమరులకు పేరుపేరునా కృతజ్ఞతలు అలాగే ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులకు ఈ విజయాన్ని అంకితం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చూపిన చొరవకు హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదము లు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సభా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవిల్ స్వామిదాస్ మాదిగ మాట్లాడుతూ, 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం లో మాదిగల పక్షాన న్యాయం గెలిచింది ధర్మం గెలిచింది. అంటూ ఈ విజయం మాదిగ అమరవీరులకు అంకితం అంటూ,మాదిగ బిడ్డలు రాస్తారోకోలు ధర్నాలు జైలు కెల్లడం ఎంతోమంది మాదిగ బిడ్డలు ప్రాణ త్యాగాలు కూడా చేయడం జరిగింది. వారి త్యాగం వృథా కాలేదంటూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ముగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టౌన్ కార్యదర్శి జన్నే మస్తానయ్య మాదిగ మండల ఉపాధ్యక్షులు జయరాం మాదిగ టౌన్ యువసేన నాయకులు రాజేష్ మాదిగ సుమంత్ మాదిగ మాతయ్య మాదిగ బాబు మాదిగ డేనియల్ మాదిగ చింతకుంట శ్రీనివాసులు మాదిగ వినోద్ మాదిగ చంద్రశేఖర్ మాదిగ వన్నూరప్ప మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ సురక్షితమైన త్రాగునీరు అందించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లక్ష్యం.

**రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు.**

**లంకలకోడేరులో రూ 2.50 కోట్లు రక్షిత మంచినీటి అభివృద్ధి పనులకు శ్రీకారం.**





**పాలకొల్లు. ప్రజా జ్యోతి. (కొట్టి రామం.) మార్చి 21.** గత ప్రభుత్వం త్రాగునీటి వ్యవస్థలను భ్రష్టు పట్టించిందని ,ఎన్డీఏ ప్రభుత్వం మంచినీటి పథకాలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మండలం లంకలకోడేరు చినపేటలో రూ 2.50 కోట్లతో రక్షిత మంచినీటి పనులకు భూమిపూజలు, శిలాఫలకాన్ని మంత్రి రామానాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ కు ప్రభుత్వం వాటా చెల్లించక లేకపోవుట వలన రాష్ట్రంలో మంచినీటి పథకాలకు నిధులు లేక రక్షిత మంచినీటిని ప్రజలకు అందించ లేకపోయార న్నారు.2013 లో నారా చంద్రబాబు నాయుడు పాదయాత్రలో రాత్రి 11 గంటలకు లంకలకోడేరు చెరువును ఫ్లడ్ లైట్లతో చూపించడం జరిగిందన్నారు.12 అడుగుల లోతున కిక్కిస పేరుకు పోయిందని, సుమారు 20 గ్రామాలకు మంచినీటి సరఫరా అవుతుందని తెలియ జేశామన్నారు.2014 లో 2.50 కోట్లతో మంచినీటి పథకాలకు అభివృద్ధి చేశామన్నారు. కొంతకాలం తరువాత మెయింటెన్స్ లేక నిధులు లేక 20 గ్రామాలకు సరఫరా అటుంచి కనీసం లంకలకోడేరు గ్రామానికి మంచినీటికి ఇబ్బందులు వచ్చాయన్నారు.. గత ప్రభుత్వంలో కుళాయి నీళ్లు మొక్కలకు, ఇతర వాడకాలకు పనికి వచ్చేవని,అన్నం వండు కోవడానికి వాడితే బియ్యం రంగు మారేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జలజీవన్ మిషన్ కు పూర్వ వైభవం తీసుకువచ్చి రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన త్రాగునీటిని రెండు పుటలూ పుష్కలంగా అందించటానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రానికి అప్పులు ఉన్నా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.ఒకేసారి పెంచిన పెన్షన్లు పంపిణీ,అన్నా క్యాంటీన్లు, దీపం-2 పథకం ద్వారా మహిళలకు మూడు గ్యాసు సిలిండర్లను పంపిణీ చేస్తున్నామన్నారు. మే నాటికి అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రూ 20 వేల రూపాయల ఆర్థిక సాయం, వచ్చే విద్యా సంవత్సరం లోపుగా తల్లికి వందనం ద్వారా ఒక్కొక్కరికి రూ 15 వేలు చొప్పున అమలు చేస్తామన్నారు. విద్యా సంవత్సరంలోపుగా 16500 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని, విద్యా,వైద్యానికి అత్యంత ప్రాధాన్యతను, రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని మంత్రి రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు జి.గీతాబాయి,తహశీల్దారు వై.దుర్గాకిషోర్,యంపిడివో యన్.యన్.ఉమామహేశ్వర రావు,డిఇ పి.శ్రీనివాస రావు, ఈవోపిఆర్డి టి.మూర్తిబాబు, జడ్పిటిసి సభ్యులు నడపన గోవిందరాజుల నాయుడు, యంపిపి చిట్టూరి కనకలక్ష్మి, గ్రామ సర్పంచి చొప్పల రజని, టీడీపీ బిజెపి జనసేన కూటమి నాయకులు కోడి విజయ భాస్కర్,ఉన్నమట్ల కబర్ధి, పాముల రజనీకుమార్, గొట్టుముక్కల సూర్య నారాయణ రాజు, పెనుమత్స రామబద్రిరాజు,అందే కోటివీరభద్ర రావు, నల్లమోతు సత్య వరప్రసాదు,తాళ్ళూరి విజయలక్ష్మి,తాళ్ళూరి ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి యువనేత జాస్తి వసంత్ పాదయాత్రలో ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి శ్రేణులు



**ప్రత్తిపాడు ప్రజాజ్యోతి రిపోర్టర్. వీరబాబు** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మురారి గ్రామ ఉప సర్పంచ్,టిడిపి యువ నాయకుడు జాస్తి వసంత్ మురారి గ్రామం నుండి అన్నవరం శ్రీ సత్యదేవుని సన్నిధికి పాదయాత్ర చేపట్టారు.ఎమ్మెల్యేగా జ్యోతుల నెహ్రు విజయం సాధిస్తే కొండకు వస్తానని మొక్కుకున్నామని,అలాగే మురారి గ్రామాభివృద్ధిని కాంక్షిస్తూ మొక్కులు చెల్లించడానికై ఆయన పాదయాత్ర చేపట్టారని ఆయన అనుచరులు తెలిపారు.జగ్గంపేట నియోజకవర్గం నుండి ప్రత్తిపాడు నియోజకవర్గంలో పాదయాత్ర చేరికోగానే ప్రత్తిపాడు మండలం ధర్మవరం వద్ద టిడిపి నాయకులు బస్వా వీరబాబు,వెన్నా శివ,భూపాలపట్నం ప్రసాద్,యాళ్ల జగదీశ్,యర్రాబత్తుల గోవింద్ నాయుడు,బొదిరెడ్ల సుబ్బారావు, అంబటి బుజ్జి,పంచాది వీరబాబు, బొల్లు మనోజ్ తదితరులు ఘన స్వాగతం పలికి పాదయాత్ర విజయవంతం అవ్వాలని ఆకాంక్షిస్తూ సంఘీభావం తెలిపారు.వన్నెపూడి జంక్షన్ వద్ద జనసేన నాయకుడు మొయిళ్ల నాగబాబు గెస్ట్ హౌస్ లో ప్రత్తిపాడు మండల టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన అల్పాహార విందు స్వీకరించారు.అనంతరం పాదయాత్ర పునః ప్రారంభించి సాయంత్రం అన్నవరం శ్రీ సత్యదేవుని దర్శించికొని మొక్కులు చెల్లించికుంటామన్నారు.

## హెూం మంత్రి అనితమ్మ కృషితో గిరిజన విద్యార్థులకు రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు-కొప్పిశెట్టి వెంకటేష్



**నక్కపల్లిమండలం ప్రజా జ్యోతి ప్రతి నీది** పాయకరావుపేట నియోజకవర్గంలో పాఠశాలలని అభివృద్ధి చేయడమే హెూం మంత్రి వంగలపూడి అనితమ్మ లక్ష్యమని నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు.అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండల టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల అభ్యున్నతి కోసం చీడిగ గ్రామంలో రెసిడెన్షియల్ స్కూల్ మరియు హాస్టల్ నిర్మాణపు పనులు కోసం 2 కోట్ల 30 లక్షల రూపాయలు నిధులు హెూం మంత్రి అనిత మంజూరు చేసినట్లు కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు.అలాగే గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చీడిగ గ్రామానికి రోడ్డు వేసిన ఘనత హెూం మంత్రి అనితమ్మదేనని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ఎప్పుడు అభివృద్ధికి నోచుకోని పాఠశాలలను ఆధునీకరించడానికి నిధులు మంజూరు చేశారన్నారు.నియోజకవర్గంలో ఉన్న పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణపు పనులు అనితమ్మ చేపడుతున్నారని,ముందస్తు చర్యలు చేపట్టి తాగునీటి ఎద్దడి లేకుండా చేసారన్నారు. నియోజకవర్గ ప్రజలు తరపున హెూం మంత్రి అనితమ్మకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గింజాల లక్ష్మణరావు,దార్ల కృష్ణ,చీడిపల్లి దొరబాబు,కర్రి అప్పారావు,దొరమరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి శాఖా మంత్రి దృష్టికి జగ్గంపేట రోడ్ల సమస్యలు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్. రిపోర్టర్**



రాష్ట్ర సచివాలయంలోని ఆర్ అండ్ బి శాఖా మంత్రి కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు,భవనాలు, పెట్టుబడులు,మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని గురువారం రాత్రి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,ఏపీ రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గంలో రోడ్ల సమస్యలను మంత్రి దృష్టికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తీసికొచ్చారు.తన దృష్టికి తీసుకువచ్చిన అంశాలపై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు కార్యాలయం తెలిపింది.

## బాపట్ల రేపల్లెకు సరికొత్త రైల్వే లైన్...



**బాపట్ల జిల్లా మార్చి 21 (ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** బాపట్లరైల్వేస్టేషన్లో గుంటూరు డివిజన్ రైల్వే ప్రయాణికుల కమిటి మెంబర్ పఠాన్ రాజేష్ విలేకరుల సమావేశం నిర్వహించారు పార్లమెంట్ సభ్యులు లోకసభ ప్యానల్ స్పీకర్, కృష్ణ ప్రసాద్ బాపట్ల లో రైల్వే గూడ్స్ రవాణా కోసం రైల్వే శాఖ అనుమతులు మంజూరు చేయించారని పటాన్ రాజేష్ తెలిపారు,నిజాంపట్నం చీరాల వాడరేవు పోర్ట్ అభివృద్ధి కోసం బాపట్ల రేపల్లె కు సరికొత్త రైల్వే లైన్ మంజూరు చేయించారని చెప్పారు అలాగే రైల్వేకు నష్టం లేకుండా ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా బెంగళూరు అమృత్సర్ ,పాట్న బెంగళూరు ,ఢిల్లీ బెంగళూరు ,చార్మినార్ జనసెతబ్ది ఎక్సప్రెస్ బాపట్లలో నిలుపుదల కోసం రైల్వే శాఖ అనుమతులు కోరారని తెలిపారు ,ఇంతటి సమర్థుడు అయిన నాయకుడికి కేంద్రమంత్రి గా అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కోరుతున్నాం అని పటాన్ రాజేష్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నక్క ప్రకాష్, గవిని ప్రసాద్, జ్యోతి ప్రసాద్, నర్రాకొండలు, బీమా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# యుద్ధ ప్రాతిపదికన పంట నీటి కుంటలు నిర్మించాలి..

జిల్లా కలెక్టర్ వెంకట మురళి..
జిల్లాలో 276 పంచాయతీల్లో 4 వేలు నీటి కుంటలు లక్ష్యం..
నీటి కుంటలు రైతులకు ఉపయుక్తం..
జిల్లా కలెక్టర్లతో అమరావతి నుంచి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వీక్షణ సమావేశం..
ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ అధికారులకు దిశ నిర్దేశం..



**బాపట్ల, మార్చి 21 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** జిల్లాలో పంట నీటి కుంటలు యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పేర్కొన్నారు. పల్లె పండుగ, పంట నీటి కుంటల నిర్మాణంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ అమరావతి నుంచి శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. భవిష్యత్తులో నీటి ఎద్దడిని తట్టుకోవడానికి పంట నీటి కుంటలు నిర్మించాలని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 1.55 లక్షల పంట నీటి కుంటలు జూన్ నెల చివరిలోగా నిర్మించాలని లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. కేవలం నిరుపేదలకు మాత్రమే ఉపాధి హామీ పథకం ద్వారా పారదర్శకంగా పనులు కల్పించాలన్నారు. పండ్ల తోటల సాగు విస్తీర్ణం ఏడాదిలో ఒక లక్ష ఎకరాలకు పెరగాలన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో నిర్దేశించిన మేరకు సిసి రోడ్లు, గోకులాలు నిర్మించాలని అధికారులకు సూచించారు. అనంతరం అనుబంధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలతో కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. బాపట్లలోని 276 గ్రామపంచాయతీలలో 4,000 పంట నీటి కుంటలు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందని కలెక్టర్ చెప్పారు. శనివారం అన్ని ప్రాంతాలలో నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో నీటి ఎద్దడి నుంచి రైతులను కాపాడటానికి పంట నీటి కుంటలు ఎంతో ఉపయుక్తం అవుతాయన్నారు. పంట నీటి కుంటల పక్కనే కూరగాయల సాగు చేస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ విషయాలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పంట నీటి కుంటల నిర్మాణం వేగంగా పూర్తి చేయడానికి అధికారులు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. ఇప్పటికే అధికారికంగా 1,524 పంట నీటి కుంటలు మంజూరు కాగా పనులు జరుగుతున్నాయన్నారు. తక్షణమే అనువైన ప్రాంతాలను ఎంపిక చేసి ఏప్రిల్ 8వ తేదీ నాటికి 92 శాతం పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 878 గోకులాల షెడ్ లు మంజూరు కాగా, ప్రస్తుతం 551 గోకులాల షెడ్ల నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు.

పల్లె పండుగ కార్యక్రమం కింద 881 సిసి రోడ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారుల ద్వారా 157.5 కిలోమీటర్ల మేర సిసి రోడ్లు నిర్మాణం జరుగుతుందన్నారు. 103.1 కోట్ల నిధులతో నిర్మిస్తున్న రహదారులు లక్ష్యం మేరకు ఏప్రిల్ 15వ తేదీ లాగా పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తిచేసిన సిసి రోడ్లన్నిటిని ఉగాది పండుగ రోజు ప్రారంభించాలన్నారు. పనులలో జాప్యం ఉండకూడదు అన్నారు. 241 అంగన్వాడి కేంద్రాల భవనాలకు చిన్న చిన్న మరమ్మతు పనులు చేపించాలని పిఆర్ ఇంజినీర్లను ఆదేశించారు. మరమ్మతులతో పాటు పెయింటింగ్ పనులు చేయించాలన్నారు.

ఉపాధి హామీ పథకం పనులలో దొంగ మస్టర్లు వేయడం వంటివి చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. ఉపాధి హామీ పనులపై పర్యవేక్షణ, నిఘా మరింత పెరగాలన్నారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ఉదయం 11 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉపాధి హామీ పథకం కూలీలతో పనులు చేయించకూడదన్నారు. వడ దెబ్బ తగలకుండా పని ప్రదేశాలలో షెడ్లు వేయించాలని, తాగనీటి సౌకర్యం కల్పించాలని, ప్రథమ చికిత్స కిట్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. తాగునీటి సరఫరాలో సమస్యలు రాకుండా తాగునీటి చెరువులు, యంత్రాల చిన్న చిన్న మరమ్మతు పనులు, బోర్ల మరమ్మతు పనులు పంచాయతీ నిధులతో చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 12,500 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. అర్హులైన లబ్ధిదారుల గృహాలన్నింటిలో వ్యక్తిగత మరుగుదొడ్లను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులతో నిర్మించాలన్నారు. రహదారుల వెంట చెత్త కనపడితే సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. చెత్త సంపద కేంద్రాలు సమర్థంగా నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటి నుంచే తడి, పొడి చెత్త వేరుపరచడంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించాల్సిన బాధ్యత గ్రీన్ అంబాసిడర్ లపై ఉందన్నారు.

# హాట్ సమ్మర్‌లో... అందాలపోటీలు





**హైదరాబాద్ :** మిస్ వరల్డ్-2025 పోటీలకు ఆతిథ్యం ఇవ్వనుంది తెలంగాణ ప్రభుత్వం. దీనికి సంబంధించి తెర వెనుక ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. మే 7 నుంచి 31 వరకు ఈ పోటీలు జరగనున్నాయి. 'తెలంగాణకు తప్పక రండి' అనే నినాదంతో రెడీ అవుతోంది. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల నుంచి అందగత్తెలు భాగ్యనగరానికి తరలి రానున్నారు. మే 10న గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభోత్సవం జరగనుంది. అదే నెల 31న ముగింపు వేడుకలు హైటెక్స్‌లో జరగనున్నాయి. మధ్యలో తెలంగాణ టూరిజాన్ని ప్రమోట్ చేసే విధంగా వివిధ ప్రాంతాల్లో రకరకాల ఈవెంట్లు నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో 72వ ఎడిషన్ మిస్ వరల్డ్ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అలాగే తెలంగాణ పర్యాటక శాఖ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. గతేడాది మిస్ వరల్డ్ క్రిస్టినా పిజ్కోవా ఈ కార్యక్రమానికి పోచంపల్లి చీర కట్టుతో దర్శనమిచ్చింది. మిస్ వరల్డ్ పోటీల నిర్వాహకులు-రాష్ట్ర పర్యాటక-సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు ఇందులో పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొనే వివిధ దేశాల యువతులు మే 6 నుంచి 7 వరకు హైదరాబాద్‌కు చేరుకుంటారు. 12న నాగార్జున సాగర్‌లోని బుద్ధవనం, 13న హైదరాబాద్ చార్మినార్, లాడ్‌బజార్‌లకు, 14న వరంగల్‌లోని కాళోజీ కళాక్షేత్రానికి, రామప్ప ఆలయానికి, 15న యాదగిరిగుట్ట, భూదాన్‌పోచంపల్లికి అందగత్తెలను నిర్వాహకులు తీసుకెళ్తారు. మే 16 నుంచి 26 వరకు హైదరాబాద్‌లో పలు కార్యక్రమాలు జరగనున్నాయి. మిస్ వరల్డ్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడారు. మిస్‌వరల్డ్ పోటీలను అట్టహాసంగా నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక, పర్యాటక ప్రదేశాలను ప్రపంచానికి పరిచయం చేసేందుకు ఇదొక మంచి అవకాశం వర్ణించారు. ఇది రాష్ట్రానికి గర్వకారణమన్నారు. ఈ పోటీలను హైదరాబాద్‌లో జరిగేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌తోపాటు రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధాన ఉద్దేశమని చెప్పుకొచ్చారు. ఈవెంట్‌కు అయ్యే ఖర్చును నిర్వాహకులు-ఆతిథ్య రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా చేస్తున్నారు. మొత్తం రూ. 54 కోట్ల కాగా, అందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.27 కోట్లు భరించాల్సి ఉంది. పర్యాటక శాఖ రూ.5 కోట్లు ఇవ్వనుంది. మిగతా రూ.22 కోట్లను టూరిజం కార్పొరేషన్ స్పాన్సర్ల ద్వారా సేకరిస్తుందని తెలియజేశారు.

ప్రపంచ సుందరి క్రిస్టినా మాటలు

భారతదేశానికి రాగానే తనకు చాలా గొప్పగా స్వాగతం పలికారని చెప్పారు ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా. నమస్తే ఇండియా అంటూ ఈ అందగత్తె తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తన ప్రయాణానికి ఇండియానే వేదికని గుర్తు చేశారు. గతేడాది ముంబైలో జరిగిన 71వ మిస్ వరల్డ్ పోటీల్లో విజేతగా నిలిచానని తెలిపింది. ఈ దేశ సంస్కృతి, కళలు ఎంతో గొప్పగా ఉన్నాయని మనసులోని మాట బయటపెట్టింది. తెలంగాణకు వచ్చాక యాదగిరిగుట్టకు వెళ్లానని, అక్కడ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించడం మంచి అనుభూతిని ఇచ్చిందని తెలిపింది. ఈ జర్నీ తనకు ఎప్పటికీ గుర్తు ఉండిపోతుందన్నది క్రిస్టినా మాట

## పదో తరగతి హిందీ ప్రశ్నాపత్రం లీక్ ?

# ఏకంగా 240 మంది చేతికి పేపర్లు




**అదిలాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఓ పరీక్షా కేంద్రంలో రేపు నిర్వహించాల్సి ఉన్న హిందీ ప్రశ్నాపత్రం ముందు గానే లీక్ అయ్యింది. అత్యంత పకడ్బందీగా నిర్వహించాల్సిన పరీక్షల్లో ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగా ఓ రోజు ముందుగానే పేపర్ లీక్ కావడం.. రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. విషయం గుర్తించేందుకు సైతం ఉపాధ్యాయులకు చాలా సమయం పట్టడం.. ఆ తర్వాత తాపీగా దిద్దుబాటు చర్యలకు దిగడంతో అన్ని వర్గాల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈరోజు 21 మార్చి 2025న రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు పరీక్ష మొదలయ్యింది. సెకండ్ ల్యాంగ్వేజ్ హిందీ పరీక్ష 22.03.2025)న నిర్వహించాల్సి ఉంది. కానీ.. మంచిర్యాల జిల్లాలో మాత్రం ప్రశ్నా పత్రాలు పంపిణీ చేసిన ఉపాధ్యాయులు అత్యంత నిర్లక్ష్యంతో వ్యవహరించారు. ఏ పరీక్ష నిర్వహిస్తున్నారో కూడా తెలుసుకోలేని స్థితిలో విద్యార్థులకు రేపు నిర్వహించాల్సిన హిందీ ప్రశ్నా పత్రాలను పంపిణీ చేశారు. దీంతో.. ఒక రోజు ముందుగానే ప్రశ్నా పత్రం పూర్తిగా లీక్ అయ్యింది. ఈ ఘటన మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలోని పరీక్షా కేంద్రంలో జరిగింది. పరీక్షల కోసం హడావిడిగా చదువుకుని వెళ్లిన విద్యార్థులకు ఉపాధ్యాయులు హిందీ ప్రశ్నాపత్రాన్ని అందజేశారు. ఈ రోజు తెలుగు పరీక్ష అని విద్యార్థులు చెప్పినా, ఉపాధ్యాయులు వినిపించుకోకుండా.. పరీక్షను నడిపించారు. తీరా.. 45 నిముషాల కానీ అసలు విషయం బోధపడలేదు. సరిదిద్దుకోలేని తప్పు జరిగిపోయిందని? తెలుగుకు బదులు హిందీ క్వశ్చన్ పేపర్ విద్యార్థుల చేతికి ఇచ్చినట్లుగా గుర్తించారు. దాదాపుగా 45 నిమిషాల తర్వాత తేరుకున్న అధికారులు హిందీ ప్రశ్న పత్రాలను వెనక్కి తీసుకుని.. విద్యార్థులకు తిరిగి తెలుగు ప్రశ్న పత్రాలను ఇవ్వడంతో పరీక్ష రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమయ్యింది. అయితే ప్రధానంగా రేపు జరగవలసిన హిందీ ప్రశ్న పత్రం దాదాపు 240 మంది విద్యార్థులు అటెండ్ అయిన కారణంగా రేపు ఏం జరుగుతుందనే ఉత్కంఠ నెలకొంది. ఈ విద్యార్థుల ద్వారా ప్రశ్నాపత్రం మరింత మందికి చేరుకుంటుందని, అలా.. పేపర్ పూర్తిగా లీక్ అయినట్లే అని చెబుతున్నారు. ఎక్కడ పొరబాటు జరిగిందో తెలుసుకునేందుకు అధికారులు, జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. కాగా.. రోజు ఉదయాన్నే పోలీసు స్టేషన్ నుంచి ప్రశ్నా పత్రాలను తీసుకు రావాల్సి ఉంటుంది. సాః బోర్డు నుంచి జిల్లా కేంద్రాలకు ప్రశ్నా పత్రాలు వెళుతుంటాయి. అక్కడి నుంచి రక్షణ కోసం సమీపంలోని పోలీసు స్టేషన్ కు ప్రశ్నా పత్రాలు చేరుకుంటాయి. అక్కడి నుంచి ప్రతిరోజూ ఉదయాన్నే పరీక్షా కేంద్రాలకు పేపర్లు చేరుకుంటుంటాయి. అలా తీసుకువచ్చే సమయంలోనే పొరబాటు జరిగినట్లుగా అధికారులు భావిస్తున్నారు. హిందీ పేపర్ లీకేజ్ వ్యవహారం జిల్లాలో సంచలనంగా మారడంతో.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. జరిగిన పొరబాటుపై అధికారులు వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్.. సమగ్ర విచారణకు ఆదేశించినట్లు సమాచారం. ఇందులో ఉపాధ్యాయులు, అధికారుల నిర్లక్ష్యం ఉంటే.. వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశాలున్నాయి.

## ప్రశాంత వాతావరణంలో పదో తరగతి పరీక్షలు

**జగిత్యాల :** జగిత్యాల జిల్లాలో జరుగుచున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 2025 లో భాగంగా 21 న శుక్రవారం మొదటి రోజు తెలుగు పేపర్ -1 (67) రెగ్యులర్ పరీక్ష కేంద్రాలలో మొత్తం 11838 విద్యార్థులకు గాను 11826 విద్యార్థులు హాజరైనారు.(12 మంది విద్యార్థులు గైర్హాజరైనారు). రెగ్యులర్ విద్యార్థుల హాజరు శాతం 99.90%,సప్లమెంటరీ విద్యార్థులకు సంబంధించిన (02) పరీక్ష కేంద్రాలలో 31 విద్యార్థులకు గాను 25 మంది విద్యార్థులు హాజరైనారు. వీరి హాజరు శాతం 80.65% అయినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాము తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ జగిత్యాల (03) పరీక్షా కేంద్రాలను, రాష్ట్ర పరిశీలకులు (06) పరీక్షా కేంద్రాలను, జిల్లా విద్యాధికారి రాము, (04) పరీక్షా కేంద్రాలను,ప్రభుత్వ పరీక్షల జిల్లా సహాయ పరిశీలనాధికారి (ఏసీజీఈ,డీఈవో జగిత్యాల) (4) పరీక్షా కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్ (18) పరీక్షా కేంద్రాలను సందర్శించారని శుక్రవారం జరిగిన పరీక్ష ప్రశాంతంగా జరిగిందని, ఎలాంటి అవాంచనీయ సంఘటన తావులేకుండా అధికారులు ఏర్పాట్లు చేసినట్లు డీఈవో రాము తెలిపారు.

**పది పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హై స్కూల్, పురాణి పేట ప్రభుత్వ హై స్కూల్, కోరుట్ల లోని ఎస్.ఎఫ్.ఎస్ ప్రైవేట్ హై స్కూల్లో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. జిల్లాలో మొత్తం 11,838 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని వీరి కోసం 67 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ అన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డిఓలు మధుసూదన్,జివాకర్, జిల్లా విద్యాశాఖాధికారి రాము, ఎమ్మార్వో రామ్మోహన్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకుంటేనే మంచి భవిష్యత్తు

**రామకృష్ణ డిగ్రీ,పీజీ కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ**

**కోరుట్ల :** విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకుంటేనే మంచి భవిష్యత్తుఉంటుందని రామకృష్ణ డిగ్రీ,పీజీ కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ అన్నారు. శుక్రవారంస్థానిక రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో బికాం చదువుతున్న విద్యార్థులకు మార్చి 10 నుండి 21 వ తేదీ వరకు 11 రోజులపాటు కమ్యూనికేషన్ స్కిల్స్, ఫైనాన్షియల్ అకౌంటింగ్ స్కిల్స్ గురించి ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ జెన్పాక్ట్ వారి ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. .ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో అన్ని రకాల నైపుణ్యాలు పెంచుకొని అధునాతన టెక్నాలజీ సహాయంతో ఉన్నత స్థాయి ఉద్యోగాలను సాధించ వచ్చని తెలియజేశారు .ఈ శిక్షణ కార్యక్రమంలో జన్పాక్ట్ కంపెనీ నుండి వచ్చిన మాస్టర్ ట్రైనర్లు తేజ్ బహదూర్ ,అన్నుమాన్, కళాశాల డైరెక్టర్ గాడి పెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపల్ బెజ్జరపు ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## కళాభారతిలో ఆర్గానిక్ వేస్టు మేనేజ్మెంట్ ప్రదర్శన

**కరీంనగర్ :** కళాభారతిలో ఆర్గానిక్ వేస్ట్ మేనేజ్మెంట్ టెక్నాలజీస్ ప్రదర్శనను శుక్రవారం ఏర్పాటు చేశారు. ప్రతి ఇంటి నుండి వెలువడే ఆహార వ్యర్థాలు తడి పొడి చెత్తను ఎరువుగా మార్చే యంత్రాలు, పరికరాలను ఇక్కడ ప్రదర్శించారు. వివిధ రాష్ట్రాల నుండి, హైదరాబాద్ నుండి వచ్చిన వివిధ కంపెనీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు చెత్తను ఎరువుగా మార్చే పరికరాల గురించి వివరించారు. జిల్లా కలెక్టర్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి పమేలా సత్పతి ఈ ప్రదర్శనకు హాజరయ్యారు. ఇక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. పి.పి.టి ప్రదర్శనను లైవ్ డెమోను తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి అపార్ట్మెంట్ల నుండి వెలువడే ఆహార వ్యర్థాల ద్వారా చిన్న పరికరాలతో ఎటువంటి ఖర్చు లేకుండా చెత్తను ఎరువుగా మార్చవచ్చని అన్నారు. వచ్చిన ఎరువును మొక్కల సంరక్షణకు వినియోగించుకోవచ్చని, తద్వారా ప్రకృతిని సంరక్షించిన వారమవుతామని అన్నారు. వివిధ ప్రాంతాల్లో చెత్తను ఎరువుగా మారుస్తున్న పలు స్వచ్ఛంద సంస్థలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్పేయి పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల విద్యార్థులకు క్షయ వ్యాధిపై క్విజ్ కాంపిటీషన్

**జగిత్యాల :** మార్చి 24 వ జరిగే ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక గవర్నమెంట్ మెడికల్ కళాశాల విద్యార్థులకు క్షయ వ్యాధి పై క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్ రావు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు, జిల్లా క్షయ వ్యాధి నివారణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అర్చన విద్యార్థులకు క్షయ వ్యాధి, లక్షణాలు అది వ్యాపించే విధానం, బ్యాక్టీరియాను పరీక్షించే విధానాల గురించి, చికిత్సల రకాలు డ్రగ్ సెన్సిటివ్ టిబి, డ్రగ్ రెసిస్టెన్స్ టీబి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ క్షయ వ్యాధిపై అవగాహన పెంచుకొని ప్రజలలో, కుటుంబ సభ్యులలో అవగాహన కల్పించాలని, ఎవరికైనా లక్షణాలు కనిపించినట్లయితే ఆసుపత్రికి పంపించి చికిత్స తీసుకునే విధంగా తోడ్పాటు నందించాలని సూచించారు. ఆనంతరం తర్వాత అసిస్టెంట్ ప్రొఫెసర్లైన డాక్టర్ నీతూ, డాక్టర్ సుమలత, డాక్టర్ పవన్, డాక్టర్ ప్రవీణ్ విద్యార్థులను 10 గ్రూపులుగా విభజించి క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఇందులో విజేతలైన వారికి మార్చి 24 నాడు జరిగే వరల్డ్ టీబీ డే కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, టీబి,లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్, జి జి హెచ్ ఇంచార్జ్ సూపర్నెంట్ డాక్టర్ సుమన్, వైద్య కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ సునీల్, ఎమ్మెస్ డబ్ల్యూ తుంగూరి వెంకటేషం,హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్ ,తరాల శంకర్ ,డిపిపిఎం హరీష్ ,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్వ వసు సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించిన హర్యాన గవర్నర్

**సికింద్రాబాద్ :** విశ్వ వసు నామ సంవత్సర తెలుగు పంచాంగాన్ని హర్యానా గవర్నర్ దత్తాత్రేయ ఆవిష్కరించారు. సికింద్రాబాద్ లోని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పంచాంగం ఆవిష్కరించడంతోపాటు తక్షణ సహాయం రక్షణ కవచం పేరుతో ఆపదలో ఉన్న వారిని ఆదుకునే లక్ష్యంతో ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ఉగాది నేపథ్యంలో తెలుగు సంవత్సరాది నూతన పంచాంగాన్ని ముందస్తుగా ఆవిష్కరించినట్లు తెలిపారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా సాగుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. మానవతా దృక్పథంతో పేద ప్రజలను ఆదుకోవాలని లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు ఆదర్శంగా ఉన్నాయని అన్నారు. ప్రధానంగా విద్య వైద్యం లాంటి ఖర్చుతో కూడుకున్న విషయాలపై స్పష్టమైన వైఖరితో సేవ చేస్తున్న తీరు గొప్పదని కొనియాడారు. తక్షణ సహాయం రక్షణ కవచం అనే నామకరణం తనకెంతో నచ్చిందని, ఇలాంటి కార్యక్రమాలు మునుముందు మరిన్ని చేపట్టి ప్రజాసేవలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. వికసితభారతల లక్ష్యంతో నరేంద్ర మోడీ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తీసుకొని దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. సేవ చేసే దృక్పథం మహిళల్లో ఎక్కువగా ఉంటుందని మహిళలకు గౌరవం దక్కితే సమాజం సరైన పద్ధతిలో ముందుకు సాగుతుందని అన్నారు.

## బిజినెస్

### మల్టీబ్యాగర్ స్టాక్..
### రూ. లక్ష పెడితే కోట్లొచ్చాయ్..



స్టాక్ మార్కెట్‌లో అనేక మల్టీబ్యాగర్ స్టాక్‌లు ఉంటాయి. కొత్త పెట్టుబడిదారులు కూడా మల్టీబ్యాగర్ స్టాక్‌ల కోసం వెతుకుతూ ఉంటారు. అయితే, మల్టీబ్యాగర్ స్టాక్‌ను కనుగొనడం అంత సులభం కాదు. ఓపిక, తెలివి చాలా ముఖ్యం. మంచి మల్టీబ్యాగర్ స్టాక్‌లో డబ్బు పెట్టుబడి పెడితే, అది మీకు అనేక రెట్లు రాబడిని ఇస్తుంది. అలాంటి ఒక మల్టీబ్యాగర్ స్టాక్ జ+ పవర్ �‌ ఇండస్ట్రీయల్ సొల్యూషన్స్. గత 5 సంవత్సరాలలో, జ+ పవర్ ఉ ఇండస్ట్రీయల్ సొల్యూషన్స్ స్టాక్ 10,923 శాతం లాభాన్ని నమోదు చేసింది. మీరు 5 సంవత్సరాల క్రితం ఈ షేర్‌లో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే, నేడు ఈ మొత్తం రూ.1.09 కోట్లకు చేరుకుంది. ఎందుకంటే 2020లో ఈ షేరు ధర కేవలం రూ. 5.85 మాత్రమే, కానీ నేడు ఈ షేరు బిఎస్‌ఇలో రూ. 654.70 వద్ద ట్రేడవుతోంది. ఈరోజు ఉదయం 11 గంటలకు, కంపెనీ స్టాక్ దీూజులో 1.41 శాతం క్షీణతతో రూ.653.85 వద్ద ట్రేడవుతోంది. ఈరోజు కంపెనీ షేరు రూ.670.80 వద్ద ప్రారంభమైంది, ఇది మునుపటి ముగింపు కంటే 662.50 శాతం ఎక్కువ. గత 25 సంవత్సరాలలో, ఈ స్టాక్ 13,987 శాతం వరకు భారీ రాబడిని ఇచ్చింది. గత ఒక్క సంవత్సరంలోనే ఈ స్టాక్ 35 శాతానికి పైగా రాబడిని ఇచ్చింది. అయితే, గత కొన్ని నెలలుగా ఈ స్టాక్ చాలా అస్థిరతను చూసింది. గత 6 నెలల్లో ఈ స్టాక్ 12.46 శాతం క్షీణించగా.. గత ఒక నెలలో ఈ స్టాక్ 11.37 శాతానికి పెరిగింది. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 30.29 శాతం లాభపడింది. 5 సంవత్సరాలలో ఈ స్టాక్ 11078.63 శాతం లాభపడింది. మార్చి 18, 2025న జరిగిన బోర్డు సమావేశంలో కంపెనీ ఒక్కో షేరుకు రూ.1.30 మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. దీని కోసం కంపెనీ మార్చి 22ని రికార్డ్ తేదీగా కూడా నిర్ణయించింది. డివిడెండ్ మీకు ఏప్రిల్ 16, 2025న లేదా ఆ తర్వాత చెల్లించబడుతుంది.

### ఒప్పో ఎఫ్29 సిరీస్ స్మార్ట్‌ఫోన్స్

స్మార్ట్‌ఫోన్స్ తయారీ సంస్థ ఒప్పో ఇండియా.. మార్కెట్లోకి సరికొత్త మిడ్-రేంజ్ ఫోన్లను తీసుకువచ్చింది. ఒప్పో ఎఫ్29 5జీ, ఒప్పో ఎఫ్29 ప్రో 5జీ పేరుతో ఈ స్మార్ట్‌ఫోన్స్‌ను విడుదల చేసింది. దేశంలోని అన్ని రకాలైన వాతావరణ పరిస్థితులను తట్టుకునే విధంగా ఈ ఫోన్ల ను ఐపీ66, ఐపీ68, ఐపీ69 ప్రమాణాలతో తీసుకువచ్చినట్లు ఒప్పో ఇండియా ప్రొడక్ట్ కమ్యూనికేషన్స్ హెడ్ సావియో డిసౌజా వెల్లడించారు. బెంగళూరులోని ఎస్‌జీఎస్ (సొసైటీ జనరల్ డి సర్వియలెన్స్)లో ఈ ఎఫ్29 సిరీస్ స్మార్ట్‌ఫోన్ల ఐపీ ప్రమాణాలను పరీక్షించినట్లు పేర్కొన్నారు. దుమ్ము ధూళి, అధిక ఉష్ణోగ్రతలను తట్టుకోవటంతో పాటు వర్షంలో తడిచినా, నీటిలో పడినా రక్షణ కల్పించేలా ఈ స్టాండర్డ్స్ ఉంటాయని ఆయన తెలిపారు. ఉత్తరప్రదేశ్, గ్రేటర్ నోయిడాలోని ప్లాంట్‌లో ఈ స్మార్ట్‌ఫోన్స్ ఉత్పత్తి చేస్తున్నట్లు డిసౌజా పేర్కొన్నారు. ఒప్పో ఎఫ్27 సిరీస్ తీసుకువచ్చిన సమయంలో అమ్మకాలు 30 శాతం మేర పెరిగాయని, ఎఫ్29 సిరీసకు అదే స్థాయిలో స్పందన వస్తుందని అంచనా వేస్తున్నట్లు డిసౌజా తెలిపారు. ఈ నెల 27 నుంచి ఎఫ్29 5జీ మోడల్, ప్రో మోడల్ ఏప్రిల్ 1 నుంచి మార్కెట్లో అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఫీచర్లు: ఈ రెండు స్మార్ట్‌ఫోన్స్‌ను 6.7 అంగుళాల ఫుల్ హెచ్‌డీ-అమోలిడ్ స్క్రీన్‌తో ఒప్పో తీసుకువచ్చింది. ఇందులో ఎఫ్29 ప్రో 5జీ.. మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ఎనర్జీ చిప్ ప్రాసెసర్‌తో తీసుకురాగా ఎఫ్29 5జీని క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 6 జెనరేషన్ 1 ప్రాసెసర్‌తో తీసుకువచ్చింది. 50ఎంపీ ప్రైమరీ కెమెరా, 16 ఎంపీ సెల్ఫీ కెమెరా ఈ ఫోన్ల ప్రత్యేకతలు. వేరియంట్స్: ఒప్పో ఎఫ్29 5జీ.. 8జీబీ రామ్ం128జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ.23,999గా ఉండగా 8జీబీం256 జీబీతో కూడిన ఫోన్ ధర రూ.25,999గా ఉంది. కాగా ఎఫ్29 ప్రో 5జీ రూ.27,999 (8జీబీం128జీబీ), రూ.29,999 (8జీబీం256జీబీ), రూ.31,999 (12 జీబీం256జీబీ)ధరతో అందుబాటులో ఉండనుంది.

# ప్రపంచ వృద్ధికి అమెరికా పోటు




**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తోన్న అనిశ్చితి ఆర్థిక విధానాలు, టారీఫ్‌ల పెంపు ప్రపంచ దేశాల వృద్ధి రేటును దెబ్బతీస్తున్నాయి. ఇదే విషయాన్ని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ వెల్లడించింది. అమెరికా వాణిజ్య యుద్ధంతో 2025లో ప్రపంచ వృద్ధి రేటు 2.3 శాతానికి పడిపోనుందని విశ్లేషించింది. ఇంతక్రితం ఏడాదితో పోల్చితే 0.3 శాతం తగ్గనుందని అంచనా వేసింది. అమెరికా వేగంగా పెంచుతోన్న సుంకాలు ప్రపంచ వృద్ధి రేటు పై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని ఫిచ్ తన 'గ్లోబల్ ఎకనామిక్ అవుట్‌లుక్'లో తెలిపింది. 2024లో గ్లోబల్ ఆర్థిక వ్యవస్థ 2.9 శాతం పెరిగనుందని తొలుత అంచనా వేసిన ఈ సంస్థ.. డిసెంబర్‌లో 2.6 శాతానికి కుదించింది. అమెరికా వాణిజ్య యుద్ధం ఎంత వరకు తీసుకెళ్లేది ఇప్పుడే చెప్పలేమని పేర్కొంది. యూరప్ సహా ఇతర దేశాలపై యుఎస్ వేస్తోన్న సుంకాలు దెబ్బకొస్తున్నాయని తెలిపింది. 2026లో గ్లోబల్ వృద్ధి మరింత తగ్గి 2.2 శాతానికి పరిమితం కావొచ్చని హెచ్చరించింది. ఈ ఏడాది అమెరికా జిడిపి రేటుకు 1.1 శాతం కోత పెట్టి.. 1.7 శాతానికి పరిమితం చేసింది. 2024లో 2.8 శాతం వృద్ధిని నమోదు చేసిన విషయాన్ని గుర్తు చేసింది. చైనా, యూరోపియన్ యూనియన్ దేశాల వృద్ధి తగ్గనుందని ఫిచ్ పేర్కొంది. అయితే జపాన్ మాత్రం 2024లో 0.1 శాతం వృద్ధిని నమోదు చేయగా.. 2025లో 1.1 శాతం వృద్ధి సాధించనుందని తెలిపింది. భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత 2024-25లో 6.3 శాతంగా ఉండొచ్చని పేర్కొంది. 2025-26లో 6.5 శాతానికి తగ్గొచ్చని విశ్లేషించింది. ఇది ఆర్‌బిఐ అంచనా 6.7 శాతం కంటే తక్కువ కావడం గమనార్హం. అమెరికా వాణిజ్య విధానాలు ప్రధాన సవాళ్లుగా నిలువనున్నాయని పేర్కొంది. వినియోగదారుల విశ్వాసం తగ్గిందని పేర్కొంది. దీంతో వాహన అమ్మకాల్లో తగ్గుదల చోటు చేసుకుంటున్న విషయాన్ని ఫిచ్ గుర్తు చేసింది. 2024-25లో భారత జిడిపి 6.4 శాతానికి పరిమితం కావొచ్చని ఇటీవల ఎన్‌ఎస్‌ఒ అంచనా వేసింది. ఇది నాలుగేళ్లలోనే అత్యంత కనిష్ట స్థాయి. ఇంతక్రితం 2023-24లో జిడిపి 8.2 శాతం పెరిగింది. 2024-25లో 6.6 శాతం వృద్ధి ఉండొచ్చని ఆర్‌బిఐ ఇటీవల అంచనా వేసింది. దీంతో పోల్చితే ఫిచ్ తాజా అంచనాలు మరింత ఆందోళన కలిగించే అంశం.

# ఆల్ టైం రికార్డుకు పుత్తడి పరుగులు



పెళ్లిళ్లు, శుభకార్యలు అనగానే ముందుగా గుర్తొచ్చేది బంగారం. కానీ గత వారం రోజులుగా బంగారం ధరల ఏ మాత్రం తగ్గేదేలే అన్నట్లుగా పరుగులు లంకించుకున్నాయి. రోజురోజుకు రికార్డు స్థాయిలో ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి. పసిడి ధరలు దడపుట్టిస్తున్నాయి. రోజురోజుకు రికార్డు స్థాయిలో ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి. దేశీయ మార్కెట్‌లో గురువారం 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములు ఆల్‌టైమ్ రికార్డు నెలకొల్పుతూ రూ.91 వేలను సమీపించింది. గత వారం రోజులుగా బంగారం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఇక ఈ రోజు (మార్చి 21) కూడా మరికాస్త ఎగబాకిన పుత్తడి 24 క్యారెట్లు తులం రూ.90,670కి చేరింది (గ్రాము ధర రూ.9,067). 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములు రూ.83,110 (గ్రాము ధర రూ. 8,311) వద్ద కొనసాగుతుంది. ఇక 18 క్యారెట్ల బంగారం 10 గ్రాములుకు రూ.68,001 (గ్రాము ధర రూ.6,800) ధర పలుకుతుంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం తులం రూ.90,670, 22 క్యారెట్ల బంగారం తులం రూ.83,110, 18 క్యారెట్ల బంగారం తులం రూ.68,001 చొప్పున ధరలు పలుకుతున్నాయి. గుంటూరులో లో 24 క్యారెట్ల బంగారం తులం రూ.90,670, 22 క్యారెట్ల బంగారం తులం రూ.83,110, 18 క్యారెట్ల బంగారం తులం రూ.68,001 చొప్పున ధరలు పలుకుతున్నాయి. విజయవాడ, ఖమ్మం వంటి ఇతర ప్రధాన నగరాల్లోనూ దాదాపు ఇవే ధరలు కొనసాతున్నాయి.దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే.. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం తులం రూ.90,820, 22 క్యారెట్ల బంగారం తులం రూ.83,260, 18 క్యారెట్ల బంగారం తులం రూ.68,120 చొప్పున ధరలు పలుకుతున్నాయి.కలకత్తాలో 24 క్యారెట్ల బంగారం తులం రూ.90,670, 22 క్యారెట్ల బంగారం తులం రూ.83,110, 18 క్యారెట్ల బంగారం తులం రూ.68,000 చొప్పున ధరలు పలుకుతున్నాయి. బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం తులం రూ.90,670, 22 క్యారెట్ల బంగారం తులం రూ.83,110, 18 క్యారెట్ల బంగారం తులం రూ.68,000 చొప్పున ధరలు పలుకుతున్నాయి. కేరళలో 24 క్యారెట్ల బంగారం తులం రూ.90,670, 22 క్యారెట్ల బంగారం తులం రూ.83,110, 18 క్యారెట్ల బంగారం తులం రూ.68,000 చొప్పున ధరలు పలుకుతున్నాయి. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం తులం రూ.90,670, 22 క్యారెట్ల బంగారం తులం రూ.83,110, 18 క్యారెట్ల బంగారం తులం రూ.68,560 చొప్పున ధరలు పలుకుతున్నాయి.

# ఐపీఎల్ 2025 కోసం
# అంపైర్లను ప్రకటించిన బీసీసీఐ!



ఐపీఎల్ కొత్త సీజన్ కోసం అంపైర్ ప్యానెల్‌ను ప్రకటించారు. ఈసారి ఏడుగురు కొత్త భారతీయ అంపైర్లకు అవకాశం ఇచ్చారు. ఈ అంపైర్లలో స్వరూపానంద్ కన్నూర్, అభిజిత్ భట్టాచార్య, పరాశర్ జోషి, అనిష్ సహస్రబుద్దే, కేయూర్ కేల్కర్, కౌశిక్ గాంధీ, అభిజిత్ బెంగ్రీ ఉన్నారు. వీరితో పాటు అనుభవజ్ఞులైన అంపైర్లు ఎస్. రవి, జఖ నందన్ ఖూా 2025లో అంపైర్ల మెంటార్‌లుగా నియమించబడ్డారు. ఖూా 2025 మార్చి 22 నుండి ప్రారంభమవుతుంది. మొదటి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో ఖఖ= వర్సెస్ =జదీ మధ్య జరుగుతుంది. ఐపీఎల్ వంటి హై ప్రొఫైల్, ఒత్తిడితో కూడిన మ్యాచ్‌లలో కొత్త అంపైర్లకు ఇవ్వడం వల్ల వారికి విలువైన అనుభవం లభిస్తుందని బీసీసీఐ విశ్వసిస్తుంది. టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రకారం.. తమిళనాడు మాజీ క్రికెటర్ కౌశిక్ గాంధీ ఈ ప్యానెల్‌లో చేర్చబడ్డారు. అతను 34 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. ఇది అంపైర్‌గా అతని రెండవ సీజన్ అవుతుంది. అయితే అతను ఇప్పటికే మహిళల అంతర్జాతీయ మ్యాచ్‌లు, మహిళల ప్రీమియర్ లీగ్‌లలో అంపైరింగ్ చేస్తున్నారు. అతని ప్రదర్శన ఆకట్టుకుంటుంది. ఈసారి అంతర్జాతీయ అంపైర్లలో శ్రీలంకకు చెందిన కుమార్ ధర్మసేన ఐపీఎల్ మ్యాచ్‌లలో అంపైరింగ్ చేయడం కనిపించదు. దీనితో పాటు ఐపీఎల్ 2024లో అంపైరింగ్ చేయనున్న అనిల్ చౌదరి కూడా ఈసారి కనిపించడు. అనిల్ చౌదరి టీవీ వ్యాఖ్యానం వైపు మొగ్గు చూపారు. ఇప్పుడు ఆయన కామెంటరీ బాక్స్‌లో కనిపిస్తారు. ఈసారి తన్మయ్ శ్రీవాస్తవ ఐపీఎల్‌లో అంపైరింగ్ చేయనున్నాడు. ఇటీవల యుపీసీఏ (ఉత్తరప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్) ఐపీఎల్ 2025లో తన్మయ్‌కు అంపైరింగ్ బాధ్యతను అప్పగించినట్లు ప్రకటించింది.

### టి20 ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్ల హవా




అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) ప్రకటించిన తాజా టి20 ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్లు సత్తా చాటారు. యువ సంచలన బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ బ్యాట్స్‌మెన్ ర్యాకింగ్స్‌లో రెండోస్థానాన్ని నిలబెట్టుకోగా.. తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ టాప్-5లో చోటు దక్కించుకున్నాడు. ఐసిసి బుధవారం విడుదల చేసిన తాజా బ్యాటర్ల జాబితాలో తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ నాలుగు, ఐదో స్థానాల్లో ఉన్నారు. 856 రేటింగ్ పాయింట్లతో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ ట్రావిస్ హెడ్ అగ్రస్థానంలో ఉన్నాడు. ఫిల్ సాల్ట్ (ఇంగ్లాండ్) 815 పాయింట్లతో మూడోస్థానంలో ఉన్నాడు. అభిషేక్ శర్మ 829, తిలక్ వర్మ 804, సూర్యకుమార్ ఖాతాల్లో 739 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. బౌలర్ల ర్యాకింగ్స్‌లో వెస్టిండీస్‌కు చెందిన అకిల్ హుస్సేన్ 707 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. వరుణ్ చక్రవర్తి 706 పాయింట్లతో రెండోస్థానానికి ఎగబాకాడు. ఇంగ్లాండ్ లెగ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ 705 పాయింట్లతో మూడోస్థానంలో ఉన్నాడు. వానిందు హసరంగా (శ్రీలంక) 700 పాయింట్లతో నాలుగు, ఆడమ్ జంపా (ఆస్ట్రేలియా) 694 పాయింట్లతో ఐదోస్థానంలో కొనసాగుతున్నాడు. టీమిండియా ప్లేయర్ రవి బిష్ణోరు 674 పాయింట్లతో ఆరోస్థానంలో ఉన్నాడు. జనవరి నుంచి ఫిబ్రవరి వరకు ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్ తర్వాత ఈ ఫార్మాట్‌లో మ్యాచులేమీ ఆడకపోవడంతో స్థానాలు మారలేదు.

## స్పోర్ట్స్

### ఐపిఎల్‌లో రెండు కొత్త రూల్స్
### బంతిపై లాలాజలం పూయవచ్చు



ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్-18 శనివారం నుంచి ప్రారంభం కానుంది. టోర్నమెంట్ ప్రారంభానికి ముందు గురువారం 10జట్ల కెప్టెన్లలో బిసిసిఐ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో బిసిసిఐ బౌలర్లకు శుభవార్త తెలిపింది. లాలాజలం వాడకంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. అలాగే పలు కీలక నిర్ణయాలను కెప్టెన్లకు వివరించింది. కరోనా మహమ్మారి నేపథ్యంలో బంతిని మెరిసేందుకు లాలాజలం వాడడాన్ని ఐసిసి నిషేధించింది. బిసిసిఐ సైతం ఐపిఎల్‌లోనూ ఈ నిషేధాన్ని అమలు చేసింది. ప్రస్తుతం కరోనా ముప్పు ఏమీ లేదని.. నిషేధం ఎత్తివేసినా ఇబ్బంది లేదని బిసిసిఐ అధికారి ఒకరు తెలిపారు. అలాగే, కొత్తగా ఐపిఎల్ మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్ 11వ ఓవర్ తర్వాత రెండోబాల్‌ను ఇవ్వనుంది. రాత్రిపూట జరిగే ఈ మ్యాచ్‌పై పడే మంచు ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఈ రూల్‌ని తీసుకువచ్చింది. అయితే, బంతి మార్పుపై అంపైర్ల నిర్ణయానికే వదిలివేసింది. బంతిని మారుస్తారా? లేదా? అన్నది అంపైర్లు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. మంచు ప్రభావం ఆధారంగా నిర్ణయం తీసుకోనున్నారు. ఈ రూల్ రాత్రి మ్యాచులకు మాత్రమే వర్తించనుంది. ఐపిఎల్ సీజన్-18 ఈ నెల 22న డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరిగే తొలిమ్యాచ్‌తో ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరగనుంది. టోర్నీలో మొత్తం పది జట్లు పాల్గొంటాయి. 65 రోజులపాటు 13 వేదికల్లో 74 మ్యాచులు జరుగనున్నాయి. ఇందులో 70 లీగ్ మ్యాచులు, నాలుగు ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఉంటాయి. క్వాలిఫయర్-1, ఎలిమినేటర్ మ్యాచులకు హైదరా బాద్ ఆతిథ్యం ఇవ్వనుండగా.. క్వాలిఫయర్-2, ఫైనల్‌కు కోల్‌కతాలో జరగనున్నాయి. మే 25న ఐపిఎల్ సీజన్-18 టైటిల్ సంగ్రామం ఈడెన్ గార్డెన్‌లోనే జరగనుంది.



## ‘శారీ’ చూశాక అమ్మాయిలు జాగ్రత్త పడతారు

ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కొత్త సినిమా ’శారీ’. ఈ చిత్రంలో సత్య యాదు, ఆరాధ్య దేవి ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని సైకలాజికల్ థ్రిల్లర్ కథతో దర్శకుడు గిరి కృష్ణ కమల్ రూపొందించారు. ఆర్జీవీ, ఆర్వీ ప్రొడక్షన్స్ ఎల్ఎల్ పీ బ్యానర్‌పై ప్రముఖ వ్యాపారవేత్త రవిశంకర్ వర్మ నిర్మించారు. శారీ సినిమా ఏప్రిల్ 4న తెలుగు, హిందీ, తమిళం, మలయాళ భాషలలో పాన్-ఇండియా స్థాయిలో విడుదల కానుంది. హైదరాబాద్‌లో శారీ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ “-మనం ఎవరితోనైనా డైరెక్ట్ గా మాట్లాడినప్పుడు పెద్దగా వారితో కనెక్ట్ కాము. కానీ వాట్సాప్ లాంటి సోషల్ మీడియా యాప్స్ ద్వారా మాట్లాడుకున్నప్పుడు మనం వారిని నేరుగా చూడటం లేదు గనుక త్వరగా వారితో కలిసిపోతాం. మన వ్యక్తిగతమైన విషయాలు కూడా చెప్పేస్తుంటాం. శారీ సినిమా నేపథ్యమిదే. ప్రాథమికంగా చూస్తే ఇది చాలా సీరియస్ సబ్జెక్ట్. నేను ఈ చిత్రానికి మూల కథ రాశాను. గిరి కృష్ణకమల్ దర్శకత్వం వహించాడు. ఆరాధ్య చీరకట్టులో చేసిన ఒక రీల్ చూసి ఆమెను కాస్ట్ చేశాం. ఆమె చేసిన పర్ ఫార్మెన్స్ సూపర్బ్ గా అనిపించింది. సత్య ట్రైన్డ్ యాక్టర్. తను బాగా నటించాడు. శారీ సినిమాలో మెసేజ్ ఉంటుందని చెప్పను గానీ ఈ సినిమా చూశాక అమ్మాయిలు జాగ్రత్తపడతారు”అని అన్నారు. డైరెక్టర్ గిరి కృష్ణకమల్ మాట్లాడుతూ “ఈ సినిమాకు నాకు ఇద్దరు గొప్ప యాక్టర్స్ సత్య యాదు, ఆరాధ్య రూపంలో దొరికారు. ఆరాధ్య దేవి ఎలా నటిస్తుందో నాకు తెలియదు. ఆమె రీల్స్ మాత్రమే చూశాను. కానీ అద్భుతంగా నటించింది. సత్య యాదు కొన్ని సీన్స్‌లో ఎదుట ఏ యాక్టర్ లేకుండా తనకు తాను పర్‌ఫార్మ్ చేయాల్సివచ్చేది.

# అందరు సెలబ్రిటీలు చేస్తున్నారు.. తప్పేంటనుకున్నా..! క్షమించండి..



బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినవారిలో యూట్యూబర్ల నుంచి సినిమా స్టార్ల వరకు చాలామంది ఉన్నారు. అయితే వీరిలో కొంతమందికి ఈ యాప్స్ గురించి కనీస అవగాహన లేదు. నిమిషానికి లక్షలు ఇస్తున్నారనగానే ముందూవెనకా ఆలోచించకుండా ప్రమోషన్స్ చేశారు. ఇప్పుడేమో కేసు లో ఇరుక్కుని బాధపడుతున్నారు. ఆ జాబితాలో హీరోయిన్ అనన్య నాగళ్ల కూడా ఉంది. అవగాహన లేకపోవడం వల్లే సదరు యాప్స్‌ను ప్రమోట్ చేశామని అంగీకరించింది. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులకు క్షమాపణలు తెలియజేసింది. నేను తెలిసి ప్రమోషన్స్ చేయలేదు. అందరు సెలబ్రిటీలు చేస్తున్నారు.. కాబట్టి అందులో తప్పేం లేదనుకున్నాను. కానీ ఇకమీదట జాగ్రత్తగా ఉంటాను. బాధ్యతగా మసులుకుంటాను అని పోస్ట్ పెట్టింది.
అదే సమయంలో మెట్రో రైళ్లలో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేయడాన్ని తప్పు పట్టింది. ప్రభుత్వ ఆస్తులపై బెట్టింగ్ యాప్స్‌ను ఇలా యథేచ్ఛగా ప్రమోట్ చేస్తున్నారు. అలాంటప్పుడు అది చట్టరీత్యా నేరమని మాకెలా తెలుస్తుంది? అని ప్రశ్నించింది. ఇది చూసిన కొందరు నెటిజన్లు.. ఆమె తెలియక చేశానని చెప్పాక నిందించడం సరి కాదని భావిస్తున్నారు. మరికొందరేమో.. లక్షల మంది అభిమానులున్నప్పుడు ఏ చిన్న పోస్ట్ పెట్టాలన్నా దాని దుష్ప్రభావాలను ముందుగానే బేరీజు వేసుకోవాలి అని సూచిస్తున్నారు. మల్లేశం సినిమాతో తెలుగు చలనచిత్ర పరిశ్రమకు కథానాయికగా పరిచయమైంది అనన్య నాగళ్ల. ప్లే బ్యాక్, వకీల్ సాబ్, మాస్ట్రో, మళ్లీ పెళ్లి వంటి పలు సినిమాలు చేసింది. గతేడాది.. తంత్ర, డార్లింగ్, పొట్టేల్, శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ సినిమాలతో మెప్పించింది.





# చిన్న సినిమాల హడావిడి

గత వారం కోర్ట్ రూపంలో ఒక చిన్న సినిమాకు పెద్ద విజయం దక్కడం చూసి బాక్సాఫీస్ హ్యాపీగా ఉంది. ఎంత నిర్మాత నాని అయినప్పటికీ కంటెంట్ లేకపోతే ప్రేక్షకులు నిర్మొహమాటంగా తిరస్కరించే ట్రెండ్‌లో ఎక్కువ శాతం కొత్తవాళ్లు నటించిన సీరియస్ డ్రామాకు వారం తిరక్కుండానే ముప్పై కోట్ల వసూళ్లు దాటడం చిన్న విషయం కాదు. ఈ నేపథ్యంలో రేపు మార్చి 21 ఏకంగా ఏడుకి పైగా చిన్న చిత్రాలు తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నాయి. కమెడియన్ సప్తగిరి ‘పెళ్లి కాని ప్రసాద్’కి ప్రమోషన్లు బాగానే జరిగాయి. కంటెంట్ మీద నమ్మకంతో ఇవాళ హైదరాబాద్ లో మూడు ప్రీమియర్లు వేస్తున్నారు. ఈ మధ్య కనిపించడం తగ్గించిన ఆది సాయికుమార్ ‘షణ్ముఖ’గా వస్తున్నాడు. ఫాంటసీ థ్రిల్లర్ గా రూపొందిన ఈ మూవీకి పెద్దగా పబ్లిసిటీ చేస్తున్న దాఖలాలు లేవు. దర్శక నిర్మాతలు మాత్రం హిట్టు పట్ల ధీమాగా ఉన్నారు. కోర్ట్ తో పేరు తెచ్చుకున్న హర్ష్ రోషన్ ఒక ప్రధాన పాత్ర పోషించిన ‘టుక్ టుక్’ ఏదో వెరైటీ కాన్సెప్ట్ తో రూపొందింది. టాక్ బాగుంటే జనాన్ని ఆశించవచ్చు. విదేశాల్లో షూటింగ్ జరుపుకున్న ‘అనగనగా ఆస్ట్రేలియా’ రేపే వస్తోంది. క్రైమ్ బ్యాక్ డ్రాప్ లో రూపొందిన మరో రెండు చిత్రాలు ఆర్టిస్ట్, ది సస్పెక్ట్ బరిలో ఉన్నాయి. వెరైటీ టైటిల్ పెట్టుకున్న బాలీవుడ్ డబ్బింగ్ ‘కిస్ కిస్ కిసిక్’కి హడావిడి చేస్తున్నారు. ఇవి కాకుండా రెండు రీ రిలీజులు వస్తున్నాయి. పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ‘ఎవడే సుబ్రమణ్యం’కు మరోసారి ఆదరణ దక్కుతుందనే నమ్మకం వైజయంతి మూవీస్ టీమ్ లో ఉంది. రెండేళ్లు తిరక్కుండానే తీసుకొస్తున్నా ‘సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్’ బుకింగ్స్ ఆశ్చర్యకరంగా ఉన్నాయి. అడ్వాన్స్‌లోనే కోటి రూపాయలు గ్రాస్ దాటడం రికార్డే. వీటితో పాటు కోర్ట్ రెండో వారంలోనూ స్ట్రాంగ్ గా కొనసాగనుంది. చాలా సెంటర్లలో సెకండ్ వీకెండ్ కి స్క్రీన్లు పెంచుతున్నారు. వచ్చే వారం పెద్ద సినిమాలు క్యూ కట్టిన నేపథ్యంలో ఇప్పుడొచ్చేవన్నీ ఎక్స్ ట్రాడినరి టాక్ తో మెప్పించగలిగితేనే నిలబడతాయి

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com